ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 13.09.2025 | సంపుటి : 12 సంచిక : 55 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీల కర్కి ప్రమాణం

**ప్రమాణ స్వీకారం చేయించిన అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్**

**రాజకీయ పార్టీలు, జన్‌జడ్ ఉద్యమకారులు, ఆర్మీ, దేశాధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ మధ్య కుదిరిన ఏకాభిప్రాయం**

**కాఠ్‌మాండూ(జనంసాక్షి):** కాఠ్‌మండూ: నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ రాజీనామాతో ఏర్పడిన రాజకీయ అనిశ్చితికి తెరపడింది. తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి ప్రమాణం చేశారు. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ఆమెతో ప్రమాణం చేయించారు. నేపాల్ మాజీ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించి రికార్డు సృష్టించిన కర్కి.. ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగానూ అరుదైన ఘనత సాధించారు. నేపాల్ రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం రాత్రి 9.30 గంటలకు ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. కొద్దిమంది మంత్రులతో

మిగతా 2లో..

# కుంభమేళా స్థాయిలో గోదావరి పుష్కరాలు

## 22 నెలల్లో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తాం



- 74 చోట్ల పుష్కరఘాట్ల వద్ద ఏర్పాట్లపై సమీక్షించాలి
- బాసర నుంచి భద్రాచలం వరకు సందర్శించండి
- స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించండి
- గోదావరి పుష్కరాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్‌బ్యూరో(జనంసాక్షి):**దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు నిర్వహించాలని, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ఆలయాల్లో 74 చోట్ల పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. అదే క్రమంలో పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు.

**22 నెలల్లో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు**

2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయని, ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందునా శాశ్వత ప్రాతిపదికన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముందని, దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**బాసర నుంచి భద్రాచలం వరకు..**

బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధిని మొదటి

మిగతా 2లో..

## బొగ్గు బ్లాక్‌లు దక్కకపోవడంతో సింగరేణికి ఇబ్బందులు

**సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఇతర ఖనిజాల వైపు కూడా మళ్లుతోంది**



- ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సింగరేణి మారుతోంది
- కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సంస్థకు అవకాశం కల్పించాలి
- గ్రీన్ ఎనర్జీలో కూడా సింగరేణి ప్రవేశించింది.: డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్‌ప్రతినిధి(జనంసాక్షి):**సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఇతర ఖనిజాల వైపు కూడా మళ్లుతోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సింగరేణి మారుతోందని ఆయన వివరించారు. ఆ సంస్థ సీఎండీ ఎన్. బలరాంతో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్?మీట్?లో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాకులు దక్కడం లేదని ఆవేదన చెందారు. సంస్థ కేవలం ఉపాధికే పరిమితం కాకుండా స్థానికులకు ఒక నమ్మకం కలిగిస్తోందని డిప్యూటీ సీఎం వివరించారు. కొత్త బ్లాకులను కేటాయించకపోవడం వల్ల సింగరేణి సంస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కర్ణాటకలో రాగి, బంగారం గనుల తవ్వకాల వేలంలో, రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్‌లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో సింగరేణి పాల్గొన్నదని ఆయన వెల్లడించారు. రాగి, బంగారం మైనింగ్‌ను ఏ సంస్థ చేసినా సింగరేణికి

మిగతా 2లో..

### ఆదాయ లక్ష్యాలు అందుకోవాలి

**ఈ దిశగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెరగాలి**

**కమర్షియల్ టాక్స్ అధికారుల సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

12లో..



## గ్రూప్-2 పోస్టులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీలు ప్రకటన

**హైదరాబాద్(జనంసాక్షి):** గ్రూప్-2 పోస్టులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ మూడో విడత తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. సెప్టెంబరు 13న ఉదయం 10.30 గంటల నుంచి నాంపల్లి పబ్లిక్‌గార్డెన్‌లోని సురవరం ప్రతాప్‌రెడ్డి యూనివర్సిటీలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరుగుతుందని కమిషన్ తెలిపింది. ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు హాజరయ్యాక సమర్పించాల్సిన పత్రాలు ఇంకా ఏమైనా పెండింగ్‌లో ఉంటే వాటిని సెప్టెంబరు 15న సమర్పించవచ్చని పేర్కొంది. మొత్తం 783 పోస్టులకు గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే.

### 15 నుంచి వృత్తి విద్యా కళాశాలల నిరవధిక బంద్

**ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు నేపథ్యంలో తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య**

2లో..

# మూసీకి వరదపోటు

## భారీవర్షాలతో జంటజలాశయాలు నిండటంతో నదిలో పెరిగిన ప్రవాహం

- పరివాహక ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు
- ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో అల్పపీడనం
- తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం



**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు మరోమారు భారీగా వరద నీరు చేరుకుంది. అలాగే మూసీకి కూడా భారీగా వరద నీరు చేరుకోవడంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు జీహెచ్ఎంసీ అధికారులు. జంట జలాశయాల గేట్లు- ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసీ. జియాగూడ, పురానాపూల్, చాద ర్ ఘాట్, మూసారాంబాగ్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది మూ సీ. ఈ క్రమంలో జియాగూడ, పురానాపుల్ వద్ద ఆలయాలు, ధోబీ ఘాట్లు- నీట మునిగాయి. భారీగా వరద నీరు చేరడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డు మార్గం మూసివేశారు. అలాగే, హిమాయత్ సాగర్,

మిగతా 2లో..

### కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

**భారీ వర్షాల నేపథ్యంలో టీపీసీసీ నిర్ణయం**

2లో..

## సుప్రీం కోర్టు ప్రాంగణంలో ఫొటోలు, రీల్స్‌పై నిషేధం

**సర్క్యులర్ జారీ చేసిన సర్వోన్నత న్యాయస్థానం**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో మాత్రమే నిర్వహించాలని సుప్రీం

మిగతా 2లో..



## కర్నాటకలో మళ్లీ కులగణన

**సామాజిక అసమానతలు గుర్తించేందుకు సర్వే**

**ముఖ్యమంత్రి సిద్ధరామయ్య**

**బెంగళూరు(జనంసాక్షి):**రాష్ట్రంలో మళ్లీ కొత్తగా కులగణన చేపట్టనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. గతంలో ఇచ్చిన నివేదికను అంగీకరించబోమని.. సెప్టెంబరు 22 నుంచి అక్టోబర్ 7 మధ్య మళ్లీ కులగణన చేపడతామని వెల్లడించారు. గతంలో చేపట్టిన కులగణన సమాచారం దాదాపు పదేళ్ల కిందటిది గనక ప్రస్తుతం సమాజంలోని వాస్తవాలను తెలుసుకోవడానికి కొత్తగా

మిగతా 2లో..

# ఉక్రెయిన్‌తో శాంతి చర్చలు ఆగిపోయినట్లే

## ఈ ప్రక్రియను ఐరోపా దేశాలు అడ్డుకుంటున్నాయి: రష్యా



**మాస్కో(జనంసాక్షి):**రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా సహా పలు దేశాలు ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రష్యా కీలక వ్యాఖ్యలు చేసింది. ఉక్రెయిన్‌తో శాంతి చర్చలు నిలిచిపోయాయని తెలిపింది. ఈ ప్రక్రియను ఐరోపా దేశాలు అడ్డుకుంటున్నాయని ఆరోపించిన క్రెమ్లిన్.. తాము చర్చలు జరిపేందుకు సిద్ధంగానే ఉన్నామని పేర్కొంది .క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మీడియాతో మాట్లాడుతూ.. "కమ్యూనికేషన్ ఛానళ్లు పనిచేస్తున్నాయి. వీటి ద్వారా మా రాయబారులు చర్చలు జరిపే అవకాశం ఉంది. ప్రస్తుతానికైతే ఇవి తాత్కాలికంగా నిలిచిపోయాయనే చెప్పగలం. అయినప్పటికీ శాంతి చర్చలు కొనసాగించేందుకు తాము సుముఖతతోనే ఉన్నాం. ఐరోపా దేశాలే వీటిని అడ్డుకుంటున్నాయనేది వాస్తవం" అని అన్నారు. చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో మాట్లాడిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. చర్చల ద్వారా ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగింపు పలికే అవకాశం ఉందని పేర్కొన్న విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌ను నాటో కూటమిలోకి లాక్కోవాలనే పశ్చిమదేశాల ప్రయత్నమే అసలు సంక్షోభానికి కారణమన్నారు. కచ్చితంగా యుద్ధం మూలాల్లోకి వెళ్లే పరిష్కారాలను కనుగొనాలని ఆయన అభిప్రాయపడ్డారు.



## ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్

**క్వాడ్ దేశాధినేతల సమావేశాల్లో పాల్గొనే అవకాశం**

**వాషింగ్టన్(జనంసాక్షి):**రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్-అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సుంకాల వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు- చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉంది.

మిగతా 2లో..

## త్వరలో అందుబాటులోకి బతుకమ్మకుంట



- సీఎం ఆధ్వర్యంలో ప్రారంభిస్తాం : హైడ్రా కమిషనర్ రంగనాథ్
- ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తామని వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్12(జనంసాక్షి):**బతుకమ్మ కుంట పనులు పూర్తి కావొస్తున్నాయని, త్వరలో సీఎం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట ప్రారంభిస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నార . ఈసారి బతుకమ్మ పండుగ అక్కడే నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నాం అని కమిషనర్ తెలిపారు. సున్నం చెరువులో పనులు ఆపమని

మిగతా 2లో..

### ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం



**రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు-, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ,

మిగతా 2లో..

### తల నరికి.. కాలితో తన్ని.. చెత్త కుప్పలో పడేసి!

**అమెరికాలో భారతీయుడి దారుణ హత్య**

**వాషింగ్ మెషీన్ విషయంలో జరిగిన గొడవలో ఘాతుకానికి పాల్పడ్డ క్యూబా జాతీయుడు**



**వాషింగ్టన్(జనంసాక్షి):** వాషింగ్ మెషీన్ విషయంలో జరిగిన గొడవ.. అమెరికాలో దారుణానికి దారి తీసింది. కుటుంబ సభ్యులు చూస్తుండగానే ఓ భారతీయుడ్ని అతని కింద పనిచేసే వ్యక్తి కత్తితో తల నరికి చంపాడు. టెక్సాస్ సిటీ డల్లాస్ నగరంలో జరిగిన ఈ భయానక ఘటన వివరాల్లోకి వెళ్తే.. ప్రత్యక్ష సాక్షి అయిన ఓ మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా

మిగతా 9లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
13.09.2025

## ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్

ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు- భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడించారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వివరించారు. 2017లో భారత్, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు క్వాడ్ కూటమిని ఏర్పాటు- చేశాయి. నాలుగు అగ్రదేశాలతో ఏర్పడిన కూటమి అధినేతలు 2021 సెప్టెంబరు 24న వాషింగ్టన్‌లో తొలిసారి భేటీ- అయ్యారు. ఇక గతేడాది సదస్సుకు అమెరికా ఆతిథ్యం ఇచ్చింది. ఈ సారి క్వాడ్ దేశాధినేతల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. నవంబరులో న్యూఢిల్లీలో జరగబోయే సదస్సుకు ఆయా దేశాధినేతలు హాజరు కానున్నారు.

## కర్నాటకలో మళ్లీ కులగణన

సర్వే అవసరమని ఆయన అన్నారు. సమాజంలో అనేక కులమతాలతో పాటు- సామాజిక అసమానతలు కూడా ఉన్నాయి. దేశంలోని ప్రజలంతా సమానమేనని.. ప్రజలందరికీ సమాన సామాజిక న్యాయం జరగాలని రాజ్యాంగం చెబుతోంది. దాని ప్రకారమే.. ప్రజల మధ్య అసమానతలను తొలగించి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు సృష్టించే దిశగా ముందడుగు వేయడానికి మేము నిర్వహించే నూతన సర్వే ఉపయోగపడుతుందని సిద్ధరామయ్య తెలిపారు. 2015లో కర్ణాటక వెనకబడినవర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలోనే ఆమోదించింది.

## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీల కర్కి ప్రమాణం

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆమె.. ఆ వెంటనే కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు నిర్వహించాలనిప్రతి పాదించి నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. సంక్షోభం ఎదుర్కొంటున్న నేపాల్ తాత్కాలిక సారథి ఎవరన్న దానిపై ఉత్కంఠ వీడింది. మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి తాత్కాలిక ప్రధానిగా ఖరారయ్యారు. ఇందుకు సంబంధించి ప్రధాన రాజకీయ పార్టీలు, జన్ జడ్ ఉద్యమకారులు, ఆర్మీ, దేశాధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. తాత్కాలిక ప్రధానిగా సుశీల ప్రమాణస్వీకారం చేయనున్నారని అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. దీంతో నేపాల్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్న తొలి మహిళగా నిలువనున్నారు.శుక్రవారం రాత్రి 9 గంటలకు ఆమె ప్రమాణస్వీకారం చేయనున్నారు. కొద్దిమంది మంత్రులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఆ వెంటనే కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారని సమాచారం.సుశీలా కర్కి (72).. జూన్ 7, 1952లో విరాట్‌నగర్‌లో జన్మించారు. తొలుత ఉపాధ్యాయురాలిగా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత న్యాయవ్యవస్థలో అడుగుపెట్టారు. నిర్భయంగా, సమర్థంగా విధులు నిర్వర్తిస్తూ అవినీతి మచ్చలేని వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారు. 2009లో సుప్రీంకోర్టులో అడుగుపెట్టి.. శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.2016లో నేపాల్ సుప్రీంకోర్టులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత రాజ్యాంగ మండలి సిఫార్సు మేరకు చీఫ్ జస్టిస్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టి.. నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టించారు. తాజా ఉద్యమంలోనూ ఆమె కీలక పాత్ర పోషించారు.



## కుంభమేళా స్థాయిలో గోదావరి పుష్కరాలు

ప్రాధాన్యంగా ఎంచుకోవాలని సూచిం చారు. ఆలయ అభివృద్ధితో పాటు అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

**బాసర నుంచి భద్రాచలం వరకు సందర్శించండి**

రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలన్నింటినీ క్షేత్రస్థాయిలో సందర్శించి, అక్కడ అవసరమైన అభివృద్ధి పనుల జాబితాను తయారు చేయాలని చెప్పారు. ఆలయ కమిటీలు, అధికారులతో చర్చించి అక్కడ అవసరమైన ఏర్పాట్ల ప్రణాళిక రూపొందించాలన్నారు. మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించండి**

బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి తీరం వెంట ఉన్న ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్ ను విస్తరించడంతో పాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్. జల్ జీవన్ మిషన్‌తోపాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు అధికారులను ఆదేశించారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అనుభవమున్న ఏజెన్సీలు, కన్సల్టెన్సీల సేవలను వినియోగించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి బతుకమ్మకుంట

కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ రాలేదన్నారు. ఇకపోతే యాకుత్‌పురాలో ఐదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తూ ప్రమాదవశాత్తూ మ్యాన్ హోల్‌లో పడిపోయిన ఘటనపై హైడ్రా స్పందించింది. అయితే ఘటనపై వెంటనే గమనించిన బాలిక నాయనమ్మ, స్థానికులు సురక్షితంగా కాపాడారు. హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. యాకుత్‌పురా ఘటనపై రాజకీయపరంగా చేసే విమర్శలపై స్పందించను. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం అన్నారు. హైడ్రా వల్లే తప్పు జరిగిందని గుర్తించామని, ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ఉన్న మ్యాన్‌హోల్స్‌పై ఆడిట్ చేస్తున్నాం. మూతలు సరిగాలేనివి గుర్తించి.. సంబంధిత ఏజెన్సీకి సెక్రటరీ ద్వారా రిఫర్ చేస్తాం. జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, హైడ్రా మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేదు. బ్లేమ్ గేమ్ కాకుండా సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి ఈ ఘటనకు బాధ్యుడు.. అతనిపై చర్యలు తీసుకుంటాం. ఆ చుట్టుపక్కల నాలుగైదు మ్యాన్ హోల్స్ ఉన్నాయి.. అందులో ఒకటి వాటర్ బోర్డు వాళ్లు క్లీన్ చేశారు. ఘటన జరిగిన మ్యాన్ హోల్ మాత్రం హైడ్రా సిబ్బంది క్లీన్ చేశారు. మంచి చేస్తేనే మా ఖాతాలో వేసుకోవడం కాదు.. తప్పు జరిగినప్పుడు కూడా అంగీకరిస్తున్నాం. ఇతర శాఖలతో చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్ద ఇబ్బందులు లేవు. జీహెచ్ఎంసీ పెద్ద ఆర్గనైజేషన్.. మేము ఎవరిపై పెత్తనం చెలాయించట్లేదు. మా అందరికీ బాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నారు. మా శాంక్షన్ అయిన బడ్జెట్‌లో 3 నెలలది మాత్రమే రిలీజ్ అయింది. హైడ్రా పోలీస్ స్టేషన్‌లో త్వరలో కేసులు నమోదు చేస్తాం.

## 15 నుంచి వృత్తి విద్యా కళాశాలల నిరవధిక బంద్

**ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు నేపథ్యంలో తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య**

హైదరాబాద్(జనంసాక్షి): ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు తక్షణం విడుదల చేయకపోతే ఈనెల 15 నుంచి కళాశాలలను నిరవధికంగా బంద్ చేయనున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది.ఈ మేరకు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డిని కలిసిన సమాఖ్య సభ్యులు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేసే వరకు బంద్ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి రోజును ఇంజినీర్స్ డేగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ రోజును బ్లాక్ డేగా ప్రకటిస్తూ ఇంజినీరింగ్, ఫార్మా, నర్సింగ్, ఎంబీఏ, ఎంసీఏ సహా వృత్తి విద్యా కళాశాలలు బంద్ నిర్వహిస్తాయని తెలిపారు. డిగ్రీ, పీజీ కాలేజీలు 16వ తేదీ బంద్ చేపటట్టనున్నట్టు ప్రకటించాయి. రూ.10వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకాయిలు ఉన్నాయని, వాటిలో ఇప్పటికే టోకెన్లు విడుదల చేసిన రూ.1200కోట్లు అయినా ఈనెల 30వ తేదీ నాటికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలు బంద్ కొనసాగిస్తే దాదాపు పది లక్షల మంది విద్యార్థులపై ప్రభావం పడే అవకాశం ఉంది. దీంతో ఉన్నత విద్యా మండలి, ప్రభుత్వం తక్షణం బకాయిలను విడుదల చేయాలని కళాశాలల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

**భారీ వర్షాల నేపథ్యంలో టీపీసీసీ నిర్ణయం**

**హైదరాబాద్(జనంసాక్షి):**కామారెడ్డిలో 15న జరగనున్న సభను టీపీసీసీ వాయిదా వేసింది. భారీ వర్షాల సూచనతో సభను వాయిదా వేసినట్లు తెలిపింది. సభ తిరిగి ఎపుడు నిర్వహిస్తామనేది త్వరలో చెబుతామని ప్రకటించింది. బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి గడ్డ మీద నుంచే రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న బీజేపీ సర్కారు మీద సమర శంఖం పూరించేందుకు కాంగ్రెస్ సిద్ధమైన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 15న కామారెడ్డిలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తోంది. భారీ సభ నిర్వహించడం బీజేపీ మీద ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. కామారెడ్డి సభకు కనీసం 2 లక్షల మందిని సమీకరించాలని పార్టీ నాయకులు టార్గెట్ గా పెట్టుకున్నారు. కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లా జిల్లాల నుంచి ప్రధానంగా జనాన్ని తరలించాలని భావిస్తు న్నారు. ఈ జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పీసీసీ లీడర్లు జనాలను తరలించే విషయంలో చర్చిస్తున్నారు. కామారెడ్డికి దగ్గరగా ఉండే మండలాలపై ఫోకస్ పెట్టాలని సూచిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రానుండడంతో గ్రామ, మండలస్థాయి లీడర్లు కూడా ఉత్సాహం పనిచేసే అవకాశం ఉందని ఆశిస్తున్నారు.

## సుప్రీం కోర్టు ప్రాంగణంలో ఫొటోలు, రీల్స్‌పై నిషేధం!

కోర్టు పేర్కొంది.కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది."ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ.. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం" అని సర్క్యులర్‌లో పేర్కొంది.హై సెక్యూరిటీ జోన్‌లో సిబ్బంది, న్యాయవాదులు లేదా ఇతరులు ఫొటోలు లేదా వీడియోలు తీయకుండా నిరోధించే హక్కు భద్రతా సిబ్బందికి ఉంటుందని జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొంది.


**తెలంగాణ ప్రభుత్వము**
**రెవిన్యూ శాఖ**
**ఫారం-VI**
**(ప్రాథమిక నోటిఫికేషన్)**
**భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) రూల్ (19) సబ్ సెక్షన్ (1) అనుసరించి)**
**నెం.బి2/2716/2017** **తేది: 11-09-2025**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని, తంగళ్ళపల్లి మండలం, సారంపల్లి గ్రామం పరిధిలో చేనేత వస్త్రాలు మరియు దుస్తుల ఎగుమతులు (జౌళి పరిశ్రమ) శాఖ వారి టెక్స్‌టైల్ పార్క్, సిరిసిల్ల వారి ఆధీనంలో గల విస్తీర్ణం ఎ.1.17 గుం.లు భూమినకు భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం, 2013 (చట్టం 30/2013)లోని నిబంధన (ఇ) సెక్షన్ 10(ఎ) ననుసరించి వాణిజ్య & పరిశ్రమలు (జౌళి పరిశ్రమ) శాఖ వారు ప్రభుత్వ మెమో నెం. 4556/Tex.2/2024, తేది 09.09.2025 ద్వారా మినహాయింపు ఉత్తర్వులు జారీ చేసినారు.

కావున రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం, సారంపల్లి గ్రామం పరిధిలోని విస్తీర్ణం ఎ. 1.17 గుం.లు పట్టా భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వానిని భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తము ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము పేరు: సారంపల్లి మండలము: తంగళ్ళపల్లి

| క్రమ సంఖ్య | సర్వే నెం | భూమి స్వభావము | సేకరించే విస్తీర్ణం | పట్టాదారు/అనుభవదారు పేరు మరియు తండ్రి/ తల్లి/ భర్త పేరు | ఇండ్లు/బావులు/ చెట్లు/ఇతరముల వివరములు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | 534/ఎ | పట్టా | 0.23 | గుగ్గిళ్ళ చంద్రయ్య తండ్రి నర్సింగం | - |
| 2 | 534/బి/2/1 | పట్టా | 0.04 | గుగ్గిళ్ళ మల్లేశం తండ్రి నారాయణ | - |
| 3 | 534/బి/2/2 | పట్టా | 0.04 | గుగ్గిళ్ళ శ్రీనివాస్ తండ్రి నారాయణ | - |
| 4 | 534/బి/2/3 | పట్టా | 0.04 | గుగ్గిళ్ళ సంతోష్ తండ్రి నారాయణ | - |
| 5 | 534/సి | పట్టా | 0.22 | గుగ్గిళ్ళ ఎల్లయ్య తండ్రి నర్సింగం | - |
| మొత్తము విస్తీర్ణం | | | ఎ.1.17గుం | | |

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్నీ తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్, రాజన్న సిరిసిల్ల గారు, రెవెన్యూ డివిజనల్ అధికారి, సిరిసిల్ల మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు, రాజన్న సిరిసిల్ల గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

సదరు చట్టములోని సెక్షన్ (15) ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న ఎడల సంబంధిత వ్యక్తులు కలెక్టర్, రాజన్న సిరిసిల్ల / భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, సిరిసిల్ల గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు (60) రోజులలోపు చేసుకోవచ్చును.

| సం/- | సం/- | సం/- |
|---|---|---|
| భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, సిరిసిల్ల | అడిషనల్ కలెక్టర్, రాజన్న సిరిసిల్ల | కలెక్టర్ రాజన్న సిరిసిల్ల |

DIPR RO.No.605/LA/PP/Advt/Pub/2025-26


## ఇది ఎమ్మెల్యేల చోరీ కాదా..?

**రాహుల్‌ను ఉద్దేశించి కేటీఆర్ పోస్టు**

**హైదరాబాద్(జనంసాక్షి):** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.ఆ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినప్పటి ఫొటోలను షేర్ చేశారు. " ఫొటోల్లో కాంగ్రెస్ కండువా కప్పుకున్న వాళ్లను రాహుల్ గాంధీ గుర్తు పడతారా? దిల్లీలో వారు రాహుల్‌ను కూడా కలిశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు తాము పార్టీ మారలేదని అంటున్నారు.అది కాంగ్రెస్ కండువా కాదా? రాహుల్ గాంధీ అంగీకరిస్తారా? ఇది ఎమ్మెల్యేల చోరీ కాదా? ఓట్ చోరీ కంటే ఇది చిన్న అంశమా?" అని నిలదీశారు.ఈ సభకు కాంగ్రెస్ జాతీయ స్థాయి నాయకులు హాజరు కావచ్చునని తెలుస్తోంది. ఈ క్రమంలోనే సభ నిర్వహణ, జన సమీకరణ తదితర అంశాలను పరిశీలించేందుకు ఆదివారం కామారెడ్డిలో సన్నాహక సమావేశం జరిగింది. సభ సక్సెస్ చేసేందుకు ఎలా పని చేయాలో పార్టీ శ్రేణులకు పీసీసీ చీఫ్ మంత్రులు దిశానిర్దేశర చేశారు. అయితే తెలంగాణకు భారీ వర్షాల హెచ్చరికతో సభను వాయిదా వేస్తున్నట్లు- టీపీసీసీ ప్రకటించింది.

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యానాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

## బొగ్గు బ్లాక్‌లు దక్కకపోవడంతో సింగరేణికి ఇబ్బందులు

37.75 శాతం వాటా దక్కుతుందని చెప్పారు. గ్రీన్ ఎనర్జీలో కూడా సింగరేణి సంస్థ ప్రవేశించిందన్నారు. కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలని కోరారు. కీలక ఖనిజాల తవ్వకాల కోసం సింగరేణి గ్లోబల్ అనే పేరుతో వెళ్తుందని స్పష్టం చేశారు. దేశంలో జరుగుతున్న బొగ్గు గనుల వేలంలో కొన్నాళ్లుగా సింగరేణి పాల్గొనటం లేదని భట్టి విక్రమార్క తెలిపారు. ఎందుకు పాల్గొనటం లేదో తాము పరిశీలించామని, వేలం ద్వారా పొందే రాయల్టీ ఆ రాష్ట్రాలకే చెందుతుందన్నారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయన్నారు. కొత్త బ్లాక్‌లు రాకుంటే సింగరేణి మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. సింగరేణికి కొత్త బ్లాక్‌లు రాకపోవడంతో ఆ సంస్థతో పాటు రాష్ట్రానికి నష్టమని వివరించారు.దేశంలో కొత్తగా 109 బొగ్గు గనులను ప్రభుత్వరంగ సంస్థలు దక్కించుకున్నాయన్న ఆయన, ఇతర రాష్ట్రాల్లోని సంస్థలు కొత్త గనులు దక్కించుకుంటే రాష్ట్రంలో ఉన్నవే మూతపడే పరిస్థితి వచ్చిందన్నారు. సింగరేణి సంస్థ కొత్త గనుల వేలంలో పాల్గొనకుండా ఎందుకు చేశారో తెలియదన్నారు. ఇకపై గనులకు ఎక్కడ వేలం జరిగినా సింగరేణి సంస్థ పాల్గొంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.

**సింగరేణిని బతికించుకోవాలి : భట్టి**

సింగరేణిని బతికించుకోకపోతే భవిష్యత్తు తరాలకు ఏమి ఇవ్వలేం.. సింగరేణిని పది కాలాలపాటు కాపాడుకునేందుకు ఏం చేయాలో కార్మిక సంఘాలు ఆలోచించి మార్గం కనిపెట్టండి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగరేణి కార్మిక సంఘాలతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. సింగరేణి సంస్థలో పనిచేసే వారు సంస్థ గురించి విధానపరమైన నిర్ణయాలు తీసుకోకపోతే నష్టం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మారిన ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో ఎక్కడ తక్కువ ధరకు బొగ్గు లభిస్తే అక్కడ కొనుక్కునే అవకాశం ఏర్పడింది. ఈ నేపథ్యంలో సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గు అమ్మకం కాకపోతే మిగిలిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. అన్ని సంఘాలు సమావేశమై సింగరేణి భవిష్యత్తు గురించి నిర్ణయాలు తీసుకోవాలి, వాటిని అమలు చేసేందుకు సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి సంస్థను బతికించుకునేందుకు ఉన్న అన్ని మార్గాలు అన్వేషించాలని కార్మిక సంఘాలకు సూచించారు. కార్మిక సంఘాలు అవగాహన లేకుండా హిస్టారికను మాట్లాడితే సంస్థకు నష్టం జరుగుతుంది. మారిన ఆర్థిక పరిస్థితులు, ఓపెన్ మార్కెట్లో బొగ్గు కొనుగోలు చేసే పరిస్థితి పోటీలో నిలబడాలంటే ఏం చేయాలి అనే విషయాలను సింగరేణి అధికారులు కార్మికులకు భోజనం పెట్టి వివరించాలని, ఆఫ్ డే లీవ్ ఇచ్చి మరి విషయాలను వివరించాలని సింగరేణి అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక ప్రసాద్, కార్మిక సంఘం నాయకులు ధర్మపురి, సమ్మయ్య పాల్గొన్నారు.

## మూసీకి వరదపోటు



ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. భారీగా వరద ప్రవాహంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎనిమిది గేట్లు- ఎత్తివేశారు. జంట జలాశయాల నుంచి 8,000 క్యూసెక్కుల వరద నీరు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 5, 215 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు. అలాగే ఉస్మాన్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 2800 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు. హిమాయత్ సాగర్ ఇన్ ఫ్లో 5500 క్యూసెక్కులకు చేరింది. ఉస్మాన్ సాగర్ ఇన్ ఫ్లో 2300 క్యూసెక్కులకు చేరింది.ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఆదివారం వరకు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని తెలిపింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో మానేరు వాగుకు ఇంతకింతకూ పెరుగుతూ భయంకరంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్లు మానేరు వరదలో చిక్కుకున్నాయి. ఎనిమిది ట్రాక్టర్లు వరదల్లో చిక్కుకోవడంతో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిల్లపల్లి- ఒడేడ్ గ్రామాల మధ్య గల మానేరు వాగులోకి ఇసుకకోసం వెళ్లిన 8 ట్రాక్టర్లు వరదలో చిక్కుకున్నాయి. మొదట అంతగా వరద లేకపోవడంతో ఇసుకను తవ్వుతూ ఉన్నారు. ఉన్నట్లుండి ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగటంతో ట్రాక్టర్లను అక్కడే వదిలేసి డ్రైవర్లు, కూలీలు వెంటనే బయటకు పరుగెత్తారు. ప్రవాహం పెరుగుతుండటంతో పరిస్థితి భయంకరంగా తయారైంది. వరద ఉధృతికి ట్రాక్టర్లు ఒరిగి పోయిన దృశ్యాలు ఆంతోళన కలిగిస్తున్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు పోలీసులు. వెంటనే అక్కడికి చేరుకుని సిబ్బందితో కలిసి సహాయక చర్యలు స్థానిక పోలీసులు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద పోటెత్తడంతో ఉస్మాన్ సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట జలాశయం ఆరు గేట్లను నాలుగు అడుగుల మేర పైకి ఎత్తి 2652 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న మూసీలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలోకి 2000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు. మరోవైపు గేట్లు- ఎత్తడంతో మూసీలో వరద ఉధృతి మరింత పెరిగింది. నార్సింగి, మంచిరేవుల మధ్య ఉన్న కల్వర్టు పైనుంచి ఈ వరద నీరు ప్రవహించడంతో అధికారులు ఇరువైపులా రాకపోకలను నిలిపివేశారు. మూసీలో వరద ప్రవాహం అధికంగా ఉండటంతో మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు లోతట్టు- ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ పరిధిలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. న్యాళ చెరువు, ఆకునూరు ఊర చెరువు సహా పలు కుంటలు వరదనీటితో నిండిపోయాయి. దీంతో పలు గ్రామాల్లో పంటపొలాలు నీటమునిగాయి. సోమారంలో ఆదర్శ పాఠశాల పరిసరాలు జలమయమయ్యాయి. అక్కడి వసతి గృహం చుట్టూ మోకాలి లోతు నీరు చేరింది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని బొమ్మకల్ వద్ద కల్వర్టుపై వరద ఉధృతి అధికంగా ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెనుకేపల్లి తుమ్మల చెరువు మత్తడి పడుతుండడంతో అటు-వైపు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొం టు-న్నారు. మరో మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాపూర్ తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై తిరుపతి కోరారు.

# వాన లేకున్నా.. వరద పారింది!

## కళికోటపల్లి మానేరువాగులో చిక్కుకున్న కూలీలు..

- వరదనీటిలో మునిగిన ఇసుక ట్రాక్టర్లు..
- యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు..
- ఊపిరి పీల్చుకున్న వరద బాధితులు..
- కాపాడిన పోలీసులకు అభినందనల వెల్లువ..





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/టేకుమట్ల (జనంసాక్షి):** భారీ వర్షాలు కురవలేదు.. వరదలు పారలేదు.. కానీ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మానేరు వాగులో శుక్రవారం ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగింది.. దీంతో ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్లు వరద ప్రవాహంలో చిక్కుకున్నాయి.. 5 ట్రాక్టర్లు నీటి ప్రవాహం ధాటికి బోల్తాపడ్డాయి.. ట్రాక్టర్లలో ఇసుక నింపేందుకు వెళ్లిన ఏడుగురు కూలీలు, ఐదుగురు డ్రైవర్లు కూడా వరద నీటిలో చిక్కుకున్నారు.. ఆకస్మికంగా వరద ప్రవాహం పెరిగి, దిక్కుతోచని పరిస్థితిలో వరదనీటిలో చిక్కుకున్న కూలీలు, డ్రైవర్లు కాపాడాలని ఆర్తనాదాలు చేశారు.. ఈ విషయం పోలీసులకు తెలియడంతో తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.. పోలీసుల సాయంతో వరదలో చిక్కుకున్న కూలీలు, డ్రైవర్లు ప్రాణాపాయం నుండి బయటపడి ఊపిరి పీల్చుకున్నారు.. వివరాల్లోకి వెళితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గరిమిల్లపల్లి శివారు కలికోటపల్లి, ఒడేడు గ్రామాల మధ్యలో మానేరు వాగు ఉంది. అయితే శుక్రవారం ఉదయం పరకాల, రేగొండ, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల మండలాలకు చెందిన మొత్తం 9 ఇసుక ట్రాక్టర్లు, గరిమిల్లపల్లికి చెందిన కూలీలను తీసుకుని ఇసుక లోడు చేసుకునేందుకు కలికోటపల్లి శివారు మానేరు వాగులోకి వెళ్లారు. ఈ క్రమంలో నాలుగైదు ట్రాక్టర్లలో ఇసుక లోడు చేశారు. అప్పటికే వాగులో వరద ప్రవాహం పెరుగుతూ వస్తుంది. ప్రమాదాన్ని గ్రహించి లోడు చేసిన ఇసుక ట్రాక్టర్లు బయల్దేరగా వాగులో వరద ప్రవాహం పెరిగి మూడు ట్రాక్టర్లు బోల్తా పడ్డాయి. ఈ ప్రాంతంలో భారీ వర్షాలు ఏమి లేకున్నా, ఎగువన కురిసిన వర్షాలకో, లేదా ఏదైనా ప్రాజెక్టులో గేట్లు ఎత్తి నీళ్లు వదిలారో తెలియదు గాని, సమయం గడిచిన కొలది మానేరు వాగులో వరద ప్రవాహం అంతకంతకు పెరిగిపోవడంతో ఏడుగురు కూలీలు, ఐదుగురు డ్రైవర్లు వరద ప్రవాహంలో చిక్కుకుని తమని కాపాడాలని వేడుకున్నారు. ఈ విషయం టేకుమట్ల పోలీసులకు తెలియడంతో వెంటనే స్పందించి, మానేరువాగుకు చేరుకున్నారు. జేసీబీని తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోవడంతో తాళ్ల సహాయంతో వరదలో చిక్కుకున్న కూలీలను, డ్రైవర్లను కాపాడారు. దీంతో వరద బాధితులు ప్రాణాపాయం నుండి బయట పడ్డామని ఊపిరి పీల్చుకున్నారు.

అయితే పోలీసులు గ్రామస్తుల సహకారంతో వరదలో చిక్కుకున్న వ్యక్తులను బయటికి తీసుకురావడం, వరద ఉధృతి పెరుగుతున్న కూడా ప్రాణాలను లెక్కచేయకుండా రోప్ సహాయంతో కూలీలు చిక్కుకున్న స్థలంలోకి వెళ్లి వారిని కాపాడడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు. వారిని కాపాడిన కానిస్టేబుల్ మహేందర్, సతీష్ లను భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.అశోక్ కుమార్, ఆర్డీవో రవి, చిట్యాల సీఐ డి.మల్లేశ్ లు శాలువతో సత్కరించి అభినందించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో ఈ రెస్క్యూ ఆపరేషన్ సమయానుకూలంగా చేపట్టిన డిఎస్పి సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేశ్, ఎస్సైలు సుధాకర్, శ్రావణ్ లు, సిబ్బంది రమేష్, సందీప్ లకు వరద బాధిత కూలీలు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. చివరగా మానేరువాగులోకి ఎవరు వెళ్లకుండా పోలీసులు కంచెవేశారు.

# చట్ట ప్రకారం స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు

## మంత్రి జూపల్లి కృష్ణారావు

- ఎమ్మెల్యేలకు సిగ్గుందా అని కేటీఆర్ అనడంపై ఆగ్రహం




**హైదరాబాద్ (జనంసాక్షి) :** పార్టీ ఫిరాయింపుల అంశం కోర్టు పరిధిలో ఉందని, చట్ట ప్రకారం స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గాంధీ భవన్‌లో విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలకు సిగ్గుందా అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ రేపో కూలిపోతుందని కేటీఆర్ గతంలో వ్యాఖ్యలు చేశారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ఆలోచన అది కదా అన్నారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాడు కేసీఆర్ చేసిన పనేంది? మీరు అనాడు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించ లేదా? మీరు పక్క పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు సిగ్గు లేదా' అని కౌంటర్ ఇచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు వేల కోట్లు దోచుకుని ఇప్పుడు సిగ్గు లేదా? అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో వేల కోట్ల అవినీతి జరిగిందని కవిత చేసిన వ్యాఖ్యలకు సమాధానం ఇవ్వకుండా ఎందుకు దాటవేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటి వరకు కేటీఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్క తాను ముక్కలే అని స్పష్టం చేశారు. వాస్తవాలకు, బూతులకు కేటీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు. వాస్తవాలు మాట్లాడితే బూతులు మాట్లాడారని ప్రచారం చేస్తారా? అని నిలదీశారు. చింత చచ్చినా పులుపు చావాలేదు అన్నట్లు కేటీఆర్ వ్యాఖ్యలు ఉన్నాయని, ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి సున్నా వచ్చిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు.

### నా మాటలను వక్రీకరించారు

ఆదిలాబాద్ బోథ్ నియోజకవర్గంలో తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని జూపల్లి కృష్ణారావు అన్నారు. పోటీ చేసిన సందర్భంలో ఎవరు గెలుస్తరో తెలియదు. గెలిచిన పార్టీ అధికారంలోకి వస్తుందో రాదో తెలియదు. అధికారంలోకి వచ్చిన హామీలను నెరవేరుస్తామో లేదో తెలియదు. కాబట్టి నేను ఎటువంటి హామీలు ఇవ్వను. కానీ నిజాయితీగా కష్టపడి పని చేస్తానని మాత్రమే ప్రజలకు హామీనిస్తానని, ఎన్నికల ప్రచారంలో ఏనాడు హామీలు ఇవ్వలేదని, హామీలు ఇవ్వకున్నా అన్ని పనులు చేశానని, అందుకే నేను ఏడు సార్లు పోటీ చేస్తే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, నేను చేసిన పనులను చూసి ప్రజలు నన్ను గెలిపించారని మాత్రమే చెప్పానని క్లారిటీ ఇచ్చారు. నేను చెప్పిన సందర్భాన్ని వదిలేసి బీఆర్ఎస్ సోషల్ మీడియాలో అసత్యప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని చేసినా రాష్ట్రంలో కాంగ్రెస్ పదేళ్లు అధికారంలో ఉండటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మెఘారెడ్డి పాల్గొన్నారు.

# పెట్టుబడిదారి వ్యవస్థ సమాజంలో శాంతిని సృష్టించదు

- ఏచూరి ఆయన ఆశయస్ఫూర్తితో ముందుకెళ్దాం
- సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** పెట్టుబడి దారీ వ్యవస్థ సమాజంలో శాంతిని సృష్టించదని, దేశంలోని నిరుద్యోగ సమస్యను తగ్గించదని, ఉపాధి చూపదని, ఆర్థిక అసమానతలను తగ్గించదని, అంతిమంగా భవిష్యత్తు సోషలిజానిదేనని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు నొక్కి చెప్పారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎం) పూర్వ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి బీవీ.రాఘవులు పూలమాల వేసి నివాళి అర్పించారు. సీతారాం ఏచూరి, కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్, సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి మరణానికి సంతాప సూచకంగా సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది. ఆ తర్వాత రాఘవులు మాట్లాడుతూ... బీజేపీ ఫాసిస్టు, మతోన్మాద ధోరణి నుంచి ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఏచూరి మార్క్సిస్టు భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లారనీ, ఆయన స్ఫూర్తితో యువతరం ముందుకు కదలాలి అని పిలుపునిచ్చారు. ఏచూరి మరణాన్ని ఇప్పటికీ నమ్మలేకపోతున్నామని చెప్పారు. దేశంలో ప్రతిపక్ష పార్టీల నేతలను పోటీచేయకుండా, ఉన్నవారిని పదవీచితులను చేసే ప్రయత్నాన్ని బీజేపీ చేస్తోందని విమర్శించారు. సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ అజీజ్ పాషా మాట్లాడుతూ.. విద్యార్థి ఉద్యమం నుంచి ఏచూరితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. పార్లమెంట్లో ఒకేసారి రాజ్యసభ సభ్యులుగా కొనసాగామనీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను అందరికీ అర్థమయ్యేలా పార్లమెంట్ సాక్షిగా ఎండగట్టేవారని గుర్తుచేశారు. ఆర్ట్, సాహిత్యం, సంగీతం, రాజకీయం ఇలా అన్ని అంశాలపై పట్టున్న నాలెడ్జ్, విజన్ పర్సన్ ఏచూరి అని కొనియాడారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎంఎల్) – ప్రజాపంథా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ(ఎంల్) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చలపతిరావు, ఎంసీపీఐ పొలిట్ బ్యూరో సభ్యులు ఉపేందర్‌రెడ్డి, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకిరాములు, ఎస్యూసీఐ రాష్ట్ర నాయకులు మురహరి తదితరులు ప్రసంగించారు.

# బీజేపీ భారత దేశానికి రక్షణ కవచం

- పాకిస్తాన్‌ను ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టింది
- ఆదిలాబాద్ ఎంపీ నగేష్



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** బీజేపీ ప్రభుత్వం భారతదేశానికి రక్షణ కవచం లాగా ఉందని, మన శత్రు దేశం అయిన పాకిస్తాన్ ను ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టిందని ఆదిలాబాద్ ఎంపి గేడం నగేష్ పేర్కొన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రఘునాథ్ నియామకం తరువాత మంచిర్యాల జిల్లాకు మొదటిసారి విచ్చేసిన సందర్భంగా బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన రఘునాథ్ కు జైపూర్ మండలం ఇందారం గోదావరి వంతెన వద్ద బీజేపీ శ్రేణులతో ఘన స్వాగతం పలికారు. మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో రఘునాథ్ వెరబెల్లికి ఏర్పాటు చేసిన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ నగేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా రఘునాథ్‌ను నియమించడం చాలా అభినందనీయం పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో మంచిర్యాల నియోజక వర్గంలో బీజేపీ జెండా ధీమా వ్యక్తం చేశారు. ప్రజల కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ తగ్గించి ముందుకు ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. దేశంలో అలజడులు సృష్టించేందుకు కొన్ని శక్తులు పని చేస్తున్నాయి. దానిని అరికట్టేందుకు బిజెపి తీవ్రంగా కృషి చేస్తుందని, పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. అనంతరం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తల కృషి వల్లనే రాష్ట్రంలో ఎనిమిది ఎమ్మెల్యేలు, ఎనిమిది ఎంపీ స్థానాల్లో బీజేపీ పార్టీ విజయ కేతనం ఎగురవేసిందని పేర్కొన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిజెపి పార్టీకి కంచుకోటగా మారిందని, త్వరలో జరిగే స్థానిక స్థంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ను కషాయమయం చేసేందుకు కృషి చేస్తా, కార్యకర్తల పై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క ప్రభుత్వ ఇంజనీరింగ్ లేదు, దానిని సాధించేందుకు పోరాటం చేస్తామని తెలిపారు. 250 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసేందుకు ఐటీ పార్క్ పేరుతో కొత్త స్కీమ్ తీసుకువచ్చారని విమర్శించారు. మంచిర్యాల ప్రాంతం అవినీతికి అడ్డగా మారిందని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తల కృషి వల్లనే నాకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో మూడు స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ పోరాట ఫలితమే మంచిర్యాలలో వందే భారత రైలుకు హాల్టింగ్.. నేనే రైలు హాల్టింగ్ చేయించానని స్థానిక ఎంపీ చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత , గోమాసే శ్రీనివాస్, గోనె శ్యామ్ సుందర్ రావు, కొయ్యల ఎమాజీ, ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ధోనీ శ్రీశైలం, పెద్దపల్లి పురుషోత్తం, మున్నా రాజా సిసోడియా, గాజుల ముఖేష్ గౌడ్, జోగుల శ్రీదేవి, ముత్తె సత్తయ్య, కమలాకర్ రావు, కోడి రమేష్, పట్టి వెంకట కృష్ణ, అక్కల రమేష్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, దుర్గం అశోక్, ఎనగందుల కృష్ణ మూర్తి, ఆకుల అశోక్ వర్ధన్, అందుగుల శ్రీనివాస్, పులగం తిరుపతి, వైద్య శ్రీధర్, రాచర్ల సంతోష్, ఉదయ శ్రీ, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కేటీఆర్‌ను కలిసిన కాకులమర్రి బృందం



- జిల్లా రాజకీయ పరిస్థితులపై చర్చ
- టిఆర్ఎస్ పార్టీ పటిష్టానికి కృషి చేస్తున్నారని ప్రశంస

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 12(జనంసాక్షి) :** టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను, టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ బృందం గురువారం హైదరాబాదు లోని తెలంగాణ భవన్ లో కలిసింది. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కాకులమరి లక్ష్మణ్ బాబు ములుగు నియోజకవర్గం లో నెలకొన్న సమస్యలను పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను చేపడుతున్న కార్యక్రమాలను కేటీఆర్ కు వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విషయాలపై ప్రజల పక్షాన టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపడుతున్నామని ఆయన ఈ సందర్భంగా కేటీఆర్ కు వివరించారు. కాగా ఈ సందర్భంగా కల్వకుంట్ల తారక రామారావు ములుగు జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

## ఇండియా ఇంటర్నేషనల్ ఫోటో వీడియో ట్రేడ్ ఫెయిర్‌లో

# తెలంగాణ ఫోటోగ్రాఫర్‌కు జాతీయ అవార్డు

- తెలంగాణ ఫోటోగ్రాఫర్ల గర్వకారణం తడండ్ల శ్రావణ్
- మహాకుంభ్ 2025 కేటగిరీలో ఫస్ట్ ప్రైజ్






**ములుగు,సెప్టెంబర్12(జనం సాక్షి):** ఫోటోగ్రఫీ రంగంలో తెలంగాణ గర్వకారణంగా నిలుస్తూ ములుగు జిల్లా రామప్పకు చెందిన ప్రతిభావంతుడు తడండ్ల శ్రావణ్ మరోమారు ఘనవిజయం సాధించారు. దేశవ్యాప్తంగా ఫోటోగ్రఫీ కళను ప్రోత్సహించ డానికి, యువ ప్రతిభను వెలికితీసేందుకు సిజిపిటిఐఎ గత రెండు దశాబ్దాలుగా ప్రతీ ఏటా విజయవంతంగా నిర్వహిస్తున్న ఇండియా ఇంటర్నేషనల్ ఫోటో వీడియో ట్రేడ్ ఫెయిర్ వారు ఈ సంవత్సరం గాంధీనగర్ (గుజరాత్) లో మహాత్మా మందిర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి ఫోటో పోటీల్లో శ్రావణ్ తన ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీల్లో ప్రత్యేకంగా నిర్వహించిన మహాకుంభ్ 2025 కేటగిరీలో దేశవ్యాప్తంగా వందలాది మంది ఫోటోగ్రాఫర్లు తీసిన అపూర్వ క్షణాల ఛాయాచిత్రాలు ఎంపిక య్యాయి. అయితే వాటిలో శ్రావణ్ తీసిన చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి జ్యూరీని విశేషంగా ఆకట్టుకున్నాయి.ఫలితంగా ఆయన జాతీయ స్థాయి ప్రథమ బహుమతిని సొంతం చేసుకున్నారు. ఈ అవార్డును శుక్రవారం రోజున గాంధీనగర్ గుజరాత్ వేదికపై ఘనంగా ప్రదానం చేయగా,ఆ వేడుకలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఫోటోగ్రాఫర్లు, నిపుణులు, జాతీయ మీడియా శ్రావణ్ విజయాన్ని అభినందించారు. ఫోటోగ్రఫీని కేవలం హాబీగా కాకుండా కళాత్మక భావనల ప్రతిబింబంగా మలచడంలో శ్రావణ్ చూపిన కృషి, దృక్పథం విశేషమని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ, జాతీయస్థాయి లోనూ ఇప్పటివరకు 50కి పైగా అవార్డులు అందుకున్న శ్రావణ్ విజయాన్ని సహచర ఫోటోగ్రాఫర్లు, తెలంగాణ ఫోటోగ్రాఫర్ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.నా కృషికి, ప్రతిభకు జాతీయస్థాయిలో గుర్తింపు రావడం సంతోషకరం.ఈ అవార్డు తెలంగాణకు మాత్రమే కాకుండా దేశంలోని అన్ని ఫోటోగ్రఫీ అభిమానులకు అంకితం చేస్తున్నాను అని శ్రావణ్ ఆనందం వ్యక్తం చేశారు. ఫోటోగ్రఫీ రంగంలో మరిన్ని ప్రతిభావంతులు ముందుకు రావడానికి శ్రావణ్ విజయం ప్రేరణగా నిలుస్తుందని, ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించ డానికి పోటీలు, నైపుణ్యాభివృద్ధి శిబిరాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు.




## శాలిగౌరారం వల్లాలలో అమరవీరుల

# స్మారక స్తూపం ఆవిష్కరణ

**శాలిగౌరారం (జనంసాక్షి) :** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన 10 మంది అమరవీరుల జ్ఞాపకార్థం నిర్మించిన స్తూపాన్ని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. 1948లో స్వాతంత్ర సమరంలో వీరమరణం పొందిన 10 మంది అమరవీరులను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జి విశ్వనాథ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల స్యాముల్, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి, సీనియర్ నాయకులు జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ దళాల్లో అసంతృప్తులు


- అన్ని చోట్ల నిరసన గళాలు



**హైదరాబాద్, సెప్టెంబర్12 (జనంసాక్షి) :** పలు జిల్లాల్లో గులాబీదళం టిఆర్ఎస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. పార్టీ అగ్రనేతల అవినీతి కారణంగా దాని పతనం స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం, ఫార్ములా రేస్, గొర్రెల కుంభకోణం, చెరువులు, మిషన్ భగీరథ ఇలా అన్ని కేసులకు సంబంధించి చర్చ గ్రామస్థాయిలో జోరుగా సాగుతోంది. నిప్పులేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికితోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈ అవినీతి పార్టీలో ఉంటూ సమాధానం చెప్పుకోలేక కిందిస్థాయిలో నేతలు అపసోపాలు పడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే బిఆర్ఎస్ పై అవినీతి బురద స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలో రెండోశ్రేణి నాయకత్వం కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. బిఆర్ఎస్‌లో మంత్రులు, మాజీమంత్రులు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేసీఆర్ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జోగు రామన్న.. మంత్రిపదవి కోల్పోయాక పెద్దగా చురుకుగా ఉండడం లేదు. తొలిదశలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డికి మాత్రమే చాన్స్ దక్కింది. ఇప్పటికే ఇంద్రకరణ్, వేణుగోపాలాచారిలో బిఆర్ఎస్‌ను వీడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బిజెపి వర్గాలు కన్నేసినట్లు సమాచారం. పదవులు లేకుండా,ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బిజెపి నేతలు దృష్టి సారించారని సమాచారం. పలు జిల్లాల్లో బిసిలకు టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా పదవులు దక్కక పోవడంపై పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నట్టుగా వార్తలు వెలువడ్డాయి. గులాబీ కోటలో ముళ్లు గుచ్చుకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవడానికి లేదని అంటున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది.

## పెగడపల్లి మండల తహసీల్దార్‌పై

# లైంగిక వేధింపుల కేసు



**జగిత్యాల బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల తహసిల్దార్ రవీందర్ నాయక్ పై జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో లైంగిక వేధింపుల కేసు నమోదు చేసి, తహసిల్దారును అరెస్టు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు శుక్రవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే కొన్ని రోజుల క్రితం నూకపల్లి డబుల్ బెడ్ రూం ఇండ్ల సర్వేలో భాగంగా పెగడపల్లి మండల తహశీల్దార్ రవీందర్ నాయక్ తో కలిసి జగిత్యాల కు చెందిన ఓ మహిళా అధికారిణి పాల్గొనగా, తహశీల్దార్ వేధించినట్లు మహిళా అధికారిని జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు, పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# ఫ్రెంచ్ విప్లవం నిరంకుశ ప్రభుత్వాల వ్యతిరేక ప్రజా- ఉద్యమాలకు పునాది

1789లో వచ్చిన ఫ్రెంచ్ ప్రజా మహా ఉద్యమం స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం పేరుతో నిరంకుశ రాజరికపు వ్యవస్థను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ప్రజలు ఉద్యమించిన విషయాన్ని ఒక్కసారి మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం ప్రపంచ దేశాలలో ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలలో వచ్చిన మార్పులు కారణంగా ప్రజాస్వామ్యక వ్యవస్థలో ప్రజలు ప్రభుత్వాలకు తిరుగుబాటు జెండా ఎగరవేసే విధానాన్ని మనం గమనించాలి. నిరంకుశ రాజరికపు వ్యవస్థను వ్యతిరేకించి ప్రజాస్వామిక పరిపాలన వ్యవస్థను కావాలనుకుని కోరుకున్న ప్రజలు ప్రజాస్వామ్యం పేరుతో నిరంకుశంగా పరిపాలిస్తున్న ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన చేపట్టకపోవడం వల్లనే ఈ ఉద్యమాలు వస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రజలకు అనుగుణంగా పనిచేయాల్సింది. కానీ నేటి రాజకీయ వ్యవస్థలో రాజకీయాలంటే కేవలం తమ కుటుంబం రాజకీయ పాలకులుగా నియమించుకోవడం, అంతేకాకుండా ప్రజాస్వామ్యం ముసుగులో ప్రజల సొమ్మును విపరీతంగా దోచుకోవడం ఇటీవల ఎక్కువగా కనబడుతుంది. ఇప్పటివరకు ప్రజా ఉద్యమాలను ఒక్కసారి పరిశీలిస్తే ఈజిప్ట్ కెన్యా, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ తదితర దేశాలలో వచ్చిన ప్రజా ఉద్యమాలు ప్రభుత్వం నిర్బంధ పాలనను కొనసాగించడం వల్ల, దేశంలో నిరుద్యోగం, సామాజిక అసమానతలు, వ్యవసాయ సంక్షోభం బట్టి కారణాలు ప్రధానంగా మనం గమనించవచ్చు. ప్రధానమైన కారణాలు ఏమి అయినప్పటికీ నేపాల్ లో వచ్చిన ప్రజా ఉద్యమం ముఖ్యంగా అక్కడి ప్రభుత్వం సోషల్ మీడియా నియంత్రణ కోసం చేసిన చట్టాలు ప్రజా ఆగ్రహానికి కారణము అయ్యిందా. అన్న ప్రశ్న మన ముందు ఉంది. కానీ కేవలం సోషల్ మీడియా నియంత్రించడం వల్లనే ప్రజా ఉద్యమం వచ్చిందని చెప్పడానికి దీని వెనుక బలమైన రాజకీయ ఆర్థిక సామాజిక కారణాలు బలంగా ఉన్నాయి. దేశ పరిపాలకులుగా చలామణి అవుతున్న రాజకీయ నాయకులు తమ స్వార్థ పూరిత రాజకీయ వ్యవస్థను నిర్మించుకొని కోట్లకు పడగలెత్తడం, లక్షలాది ఎకరాల భూములను కొల్లగొట్టడం పొట్టి సంఘటనలకు పాల్పడి ప్రజా ఆగ్రహానికి గురవుతున్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుంటే పట్టించుకోని పరిపాలన, నిర్బంధ పోలీస్ వ్యవస్థను పెంపొందించడం ప్రజలు ఇందుకు సుముఖంగా లేకుండా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వం పోలీసులసే నిర్బంధ వ్యవస్థను అమలు చేయడం ప్రజా ఉద్యమానికి ప్రధానమైన కారణాలని చెప్పవచ్చు. ముఖ్యంగా ఇప్పటివరకు జరిగిన ఉద్యమాలన్నీ తీవ్రస్థాయిలో ఆ దేశ అధ్యక్షులను, ప్రధాన మంత్రులను పదవి నుండి తొలగించే దిశగా ఉద్యమం కొనసాగిందంటే అది ఏ మేరకు ప్రజా



ఆగ్రహం ఉందో ఒకసారి మనం చరిత్ర అధ్యయనం ద్వారా తెలుసుకోవచ్చు. 1789లో వచ్చిన ఫ్రెంచ్ విప్లవం ఆనాటి నిరంకుశ రాజరికపు వ్యవస్థకు వ్యతిరేకంగా స్వేచ్ఛ సమానత్వం కోసం హక్కుల సాధన కోసం చేసిన గొప్ప ప్రజా ఉద్యమం అనే చెప్పాలి. నేడు జరుగుతున్న ఉద్యమాలు కూడా నాటి ఫ్రెంచి విప్లవ విధానంలోనే ముందుకు పోతున్నాయి. ప్రభుత్వాలు ప్రజలుచే ఎన్నుకోబడినప్పటికీ గద్దె మీద కూర్చున్న తర్వాత ప్రజా సంక్షేమాన్ని విడనాడి కుటుంబ సంక్షేమంగా మారిపోవడం, పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రజలను హింసించడం, ప్రశ్నిస్తే జైల్లో పెట్టడం నిర్బంధ ప్రజాస్వామ్య పరిపాలనగా ప్రజలు భావించి ఆ వెనువెంటనే ఉద్యమానికి నడుము కడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రధాన పాత్ర ఇవ్వాల్సి ఉంటుంది. లేకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలు రావడానికి అవకాశం లేకపోలేదు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు నేల విడిచి సాముజేయడం అంత మంచిది కాదు. అధికారం స్వార్థం కాదని ప్రజలు తలుచుకుంటే తాను నివసిస్తున్న నివాసాన్ని సైతం అగ్నికి ఆహుతి చేసే దిశగా ప్రజలు తిరగబడతారు అన్న విధానాన్ని గమనించాలి.
2.పర్యవసానాల విషయానికి వస్తే, ఒకవైపు సానుకూలంగా పాలసీ మార్పులు, కొత్త నాయకత్వం వస్తున్నాయి. కానీ మరోవైపు, హింస, ఆర్థిక నష్టాలు, సమాజంలో విభేదాలు పెరుగుతున్నాయి. బంగ్లాదేశ్‌లో స్వల్పమతపరమైన దాడులు, కెన్యాలో పోలీసు దమనం వంటివి మానవ హక్కుల సమస్యలను పెంచాయి. దీర్ఘకాలంలో, ఈ ఉద్యమాలు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించవచ్చు. కానీ, అస్థిరత ఆర్థిక పునరుద్ధరణను అడ్డుకుంటుంది. చరిత్రలో ట్యూనీషియా(2011), సుడాన్ (2019) వంటి ఉదాహరణలు ఇలాంటి ఉద్యమాలు విజయవంతమవుతాయని చూపిస్తాయి. కానీ స్థిరత్వం సాధించడం కీలకం. ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఒక ఆసక్తికరమైన, అదే సమయంలో కాసింత ఆందోళనకరమైన ధోరణి సర్వత్రా కనిపిస్తోంది. సామాన్య ప్రజలు, ముఖ్యంగా యువత తమ దేశాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు, కొన్ని సందర్భాల్లో హింసాత్మక చర్యలకు దిగుతున్నారు. ఇవి కేవలం స్థానిక సమస్యలపై ప్రతిస్పందనలు మాత్రమే కాకుండా, దీర్ఘకాలిక అసంతృప్తి, ఆర్థిక అసమానతలు, రాజకీయ దమనం వంటి లోతైన కారణాల నుండి పుట్టుకొస్తున్నాయి.
శ్రీలంక, కెన్యా, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాల్లో ఈ ఉద్యమాలు ప్రభుత్వాలను గద్దె దించడం వరకు వెళ్లాయి. అలాగే, తమ మాటే శాసనమని రాచరికవ్యవస్థలా ప్రవర్తించే ప్రభుత్వాలున్న ప్రజాస్వామ్య దేశాలకు కూడా ఈ ఉద్యమాలు క్రమంగా వ్యాపిస్తున్నాయి. ఈ సంఘటనలు ప్రజాస్వామ్యానికి ఒక సవాలుగా మారుతున్నాయా? లేదా అవసరమైన మార్పులకు ఇదో మార్గమా? బంగ్లాదేశ్‌లో 2024లో జరిగిన విద్యార్థి ఉద్యమం ఒక క్లాసిక్ ఉదాహరణ. ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం కోటాను పునరుద్ధరించడం వంటి నిర్ణయాలపై మొదట నిరసనలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, రాజకీయ అణచివేత, పోలీసులు, సైన్యం కాల్పులు వంటి విస్తృత ప్రభుత్వ దమనకాండతో యువత తమ నిరసనను ఉద్ధృతం చేశారు.పోలీసులు, సైన్యాన్ని ఉపయోగించుకొని నిరసనలను అణచివేయడానికి షేక్ హసీనా నాయకత్వంలోని ప్రభుత్వం ప్రయత్నించింది. ఫలితంగా వందల మంది మరణించారు. కానీ యువత, సామాన్యులు సోషల్ మీడియాను ఉపయోగించి ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేశారు. చివరికి హసీనా రాజీనామా చేసి దేశం విడిచి ప్రాణ భయంతో, సైనిక సహకారంతో ఇండియాకు పారిపోవాల్సి వచ్చింది.
దీనికి కారణాలు స్పష్టం. దీర్ఘకాలిక అవినీతి, యువతలో నిరాశ, ప్రభుత్వం ప్రజల అవసరాలను పట్టించుకోకపోవడం. దీని పర్యవసానంగా, కొత్త అత్యవసర తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. కానీ, హింసాత్మక సంఘటనలు, మతపరమైన ఉద్రిక్తతలు పెరిగాయి. ఆర్థిక స్థిరత్వం గణనీయంగా దెబ్బ తింది. కెన్యాలో కూడా 2024లో జెన్ జీ యువత నేతృత్వంలోని నిరసనలు ఫైనాన్స్ బిల్‌పై ప్రారంభమై, ప్రెసిడెంట్ విలియం రుటో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారాయి. పన్నుల పెంపు, అవినీతి, నిరుద్యోగం వంటి సమస్యలు యువతను రోడ్లపైకి తీసుకొచ్చాయి. పోలీసుల దమనం ఉన్నప్పటికీ, సోషల్ మీడియా మొబిలైజేషన్ ఉద్యమాన్ని బలోపేతం చేసింది. చివరికి బిల్ ఉపసంహరించబడింది. ఇక్కడ విమర్శనాత్మకంగా పరిశీలించి చూస్తే, ఈ ఉద్యమాలు ప్రజాస్వామ్యాన్ని బలపరచినప్పటికీ, హింసాత్మక చర్యలు మానవ హక్కుల ఉల్లంఘనలకు దారితీశాయి. రాజీనామా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్థిరత్వం కోల్పోయింది. పర్యవసానంగా మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ఒకవైపు పాలసీ మార్పులు, మరోవైపు ఆర్థిక నష్టాలు, మరణాలు సంభవించాయి.

**ఆర్థిక సంక్షోభం కారణంగా శ్రీలంకలో ఉద్యమం.**
2022లో జరిగిన ఆర్థిక సంక్షోభం కారణంగా ప్రజలు ప్రభుత్వ భవనాలపై దాడి చేసి, ప్రెసిడెంట్ "గోటబాయ రాజపక్సను" దేశం నుండి పారిపోయేలా చేశారు. ఇక్కడ కారణాలను చూస్తే ఆర్థిక మిస్‌మేనేజ్‌మెంట్, ఇంధన-ఆహార కొరతలు, అవినీతి ప్రధాన ఆరోపణలు. ఇక ఓపిక నశించిన యువత నేతృత్వంలో ఈ ఉద్యమం సోషల్ మీడియా ద్వారా విస్తరించింది. కానీ, పర్యవసానంగా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత దెబ్బతింది. కొత్త ప్రభుత్వం ఏర్పడినా స్థిరత్వం సాధించడం కష్టమైంది. విమర్శనాత్మకంగా పరిశీలించి చూస్తే, ఇలాంటి హింసాత్మక చర్యలు తాత్కాలిక విజయాలు తెచ్చినప్పటికీ, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నాయి.
నేపాలు ప్రజా తిరుగుబాటు:నేపాల్‌లో కూడా ఇటీవలి నిరసనలు అవినీతి, నిరుద్యోగం, ఆర్థిక అసమానతల సమస్యలపై దృష్టి సారించాయి. యువత సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్‌లపై ప్రభుత్వ నియంత్రణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా విజృంభించారు. ఫలితంగా మరణాలు, అనేక మంది ఉద్యమకారులకు గాయాలు అయ్యాయి. ఏది ఏమైనా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసమే పని చేయాల్సి ఉంటుంది. కేవలం తమ సంక్షేమం కోసమే రాజకీయ అధికారం ఉపయోగించుకుని ప్రజలను గాలికి వదిలేస్తే స్వేచ్ఛ ప్రజా ఉద్యమాలు రావడానికి అవకాశం ఉంది. ప్రభుత్వాలు ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా చట్టాలు, పాలన వ్యవహారాలను తీసుకువస్తే ప్రజలు తిరగబడతారు. రాజకీయ ఆర్థిక సామాజిక స్వేచ్ఛ సమానత్వం క్రోడీకరించి పరిపాలన కొనసాగిస్తే తప్ప ప్రజలకు వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకున్న ప్రజలు భరించే స్థాయిలో లేరని ఇటీవల పలు దేశాలలో జరిగిన తీవ్రమైన ప్రజా ఉద్యమం దృష్టిలో పెట్టుకొని ప్రజా సంక్షేమానికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించి ప్రజా సంక్షేమ పరిపాలన వ్యవస్థను నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

## సరిదిద్దండి!





తెలిసో తెలియకో
ప్రజల్ని అజ్ఞానంలో
ఉంచారు ఆనాడు!
బానిసలుగానూ!
నిరక్షరులుగానూ!
మూర్ఖులుగానూ!
ఆది నాటి చరిత్ర
ఆనాటి సంస్కృతి
అప్పటి దుస్థితి!
ఆ'పాపం'ఇప్పటికీ
భారతీయ సమాజాన్ని
పట్టి కుదిపేస్తోంది!
'అస్పృశ్యత' అంటూ
చేయించిన పనులు
నేడురోబోలుచేస్తున్నయ్‌జి
అందుకేఅంటున్నాను
ఇంక అస్పృశ్యులెవరు?

అందరూ గ్రహించాలి!
వేదాల్లో పురాణాల్లో
కులతత్వం లేదు!
ఇప్పుడెలా వచ్చింది?
కులం తక్కువ పేరుతో
దళితుల పేరుతో

హింస మహానేరం!
ఓ నాయకులారా!
మీరే పూనుకోవాలి!
తప్పును సరిదిద్దాలి!
కులాన్ని మీ స్వార్థానికి
వాడుకుంటే భారత్
మరో'నేపాల్'కాకతప్పదు
గ్రహించండినాయకులూ
ఆ పరిస్థితి రాకుండా
మిమ్మల్నిమీరేకాపాడు
కోండి!
పదవులు ఉద్యోగాలు
మీరుదోచుకోవటానికా?
హద్దులు మీరకండి!
తప్పులు 'సరిదిద్దండి'
భారతీయ సమాజాన్ని
'సమభావం'చెయ్యండి!

తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

## ఆమె కాలిపోయింది!

### డా. రాషీద్ జహాన్ కథలు

**సామాజిక వాస్తవికతను ప్రతిబింబించే పుస్తకం**

కర్నూలులో జరిగిన విరసం సభలకు హాజరై తిరిగి వస్తుండగా, అనేక తెలుగు పుస్తకాలను తెచ్చుకున్నాను. అందులో గీతాంజలి అనువదించిన డా. రాషీద్ జహాన్ రచనలు, "ఆమె కాలిపోయింది! మరికొన్ని కథలు" అనే పుస్తకం నన్ను ఆకర్షించింది. కవర్ పేజీపై డా. రాషీద్ జహాన్ కల్మషం లేని నవ్వు, వెలుగులు నిండిన కళ్లు మరింత ఆకట్టుకున్నాయి. ఎవరీమె అని ఆశ్చర్యపడుతూ, 'ఎన్నెల పిట్ట' ప్రచురణల ఈ పుస్తకాన్ని తెరిచాను. మిత్రులతో కలిసి కథలు, కవితలు, వ్యాసాలు, పుస్తకాలు చదువుతూ సాయంత్ర సమయాన్ని సమిష్టి అధ్యయనంగా వినియోగించుకుంటున్న సందర్భంలో ఈ పుస్తకాన్ని చదివాము. కథలకు ముందు రచయిత గురించి తెలుసుకోవడం అవసరం. డా. రాషీద్ జహాన్, ఉర్దూ సాహిత్యంలో 'క్వీన్ ఆఫ్ లిటరేచర్'గా, ప్రగతిశీల రచయిత్రిగా, మేధావిగా, కమ్యూనిస్ట్ నాయకురాలిగా, సాంస్కృతిక కార్యకర్తగా, ప్రజా వైద్యురాలిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందారు. ప్రజలతో మమేకమై పనిచేసిన తొలి తరం కమ్యూనిస్టు, ముస్లిం మహిళ, గైనకాలజిస్టు. ఇది 19వ శతాబ్దపు అద్భుత కథ. ఆగస్టు 1905లో ఆలీఘర్‌లో షేక్ అబ్దుల్లా, బేగం జహాన్‌లకు జన్మించిన రాషీద్ జహాన్, 1929లో ఢిల్లీ లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజీ నుండి గైనకాలజీలో పట్టభద్రురాలైనారు. 1934లో మహమూద్ జఫర్‌ను వివాహం చేసుకుని, ఉద్యోగాన్ని వదిలి కమ్యూనిస్ట్ పార్టీలో చేరారు. ట్రేడ్ యూనియన్ ర్యాలీలు, ధర్నాలలో పాల్గొంటూ, ప్రజలకు వైద్యం అందించారు. సంపాదనను పార్టీ ఫండ్‌కు ఇచ్చేవారు. 1949లో రైల్వే స్ట్రైక్‌లో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించారు. అప్పుడే అండాశయ క్యాన్సర్‌తో బాధపడ్డారు. స్వాతంత్ర్యానంతరం కమ్యూనిస్ట్ పార్టీపై నిషేధంతో జైల్లో నిర్బంధం చేయబడ్డారు. జైల్లో 16 రోజుల నిరాహార దీక్ష చేశారు. 29 జులై 1952లో, 47వ ఏట క్యాన్సర్‌తో మరణించారు.

ఈ పుస్తకంలో 11 కథలు, రెండు నాటకాలు ఉన్నాయి. 'వో' కథ, 'పరదా వెనుక' నాటకం ప్రసిద్ధి చెందాయి. 'వో' కథలో సుఖరోగాలతో కురూపిగా మారిన వేశ్యను సమాజం చిన్నచూపు చూస్తుంది. కానీ ఒక టీచర్ ఆమెను మానవీయతతో, ప్రేమతో చూస్తుంది. ఆమె తన గతం బయటపడితే టీచర్ ప్రేమ కోల్పోతానని భయపడుతుంది. ఈ కథ 1995లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ 'విమెన్ రైటింగ్ ఇన్ ఇండియా'లో ప్రచురితమైంది.
'ఢిల్లీకి షికారు' కథలో, పరదాతో, భారీ లగేజ్‌తో రైలు దిగిన ఓ మహిళను భర్త ప్లాట్‌ఫారమ్‌పై వదిలేసి వెళ్తాడు. ఆమె ఆకలితో, నిస్సహాయంగా ఎదురుచూస్తుంది. భర్త తిని, స్నేహితుడితో గడిపి, ఆమెకు ఏమీ తీసుకురాకుండా, అపరాధ భావన లేకుండా వస్తాడు. ఆమె తిరస్కారంతో తిరుగు ప్రయాణం చేస్తుంది. ఈ కథ మన జ్ఞాపకాలను కదిలిస్తుంది. 'ఇఫ్తార్' కథలో, ప్రగతిశీల భావాలను అవసరార్థం వాడే భర్త, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనలేనని కుటుంబంపై నింద వేస్తాడు. నసీమా, ఈ అబద్ధాలతో విసిగి, తన కొడుకులో సమసమాజ ఆలోచనలను రేకెత్తిస్తుంది. 'దొంగ' కథలో, దొంగను వైద్యం చేసి వదిలిన రాషీద్, సమాజంలోని పెద్ద దొంగలతో పోల్చి, పేదరికం, అసమానతలను విమర్శిస్తారు.
'ఆసిఫ్ జహాన్ కోడలు', 'పరదా వెనుక', 'స్త్రీ-పురుషుడు' నాటకాలు ముస్లిం మహిళల అణచివేత, బహుభార్యత్వం, గర్భస్రావాలు, అనారోగ్యాలు, తలాఖ్ అభద్రతను చిత్రిస్తాయి. 'నోరులేని సిద్దిఖా బేగం' కథలో, ఛాందస తల్లిదండ్రుల మూరత్వం వల్ల 30 ఏళ్లకు పెళ్లి కాని మహిళ ఒంటరితనంతో కుమిలిపోతుంది. 'ఆమె కాలిపోయింది' కథలో, సంపన్న మహిళల కృత్రిమ స్వేచ్ఛ, పురుషాధిక్య బంధనాలను వివరిస్తూ, విమలాదేవి తనను తాను దహించుకుంటుంది. 'షీలా' కథ, 'స్త్రీ-పురుషుడు' నాటకం స్త్రీ స్వేచ్ఛను అడ్డుకునే పితృస్వామిక సంకెళ్లను, స్త్రీవాద దృక్పథంతో చిత్రీకరిస్తాయి.
రాషీద్ జహాన్ రచనలు సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను, ముస్లిం మహిళల జీవన విషాదాలను, పురుషాధిక్య అణచివేతను విమర్శిస్తాయి. 100 ఏళ్ల క్రితం రాసిన ఈ కథలు ఇప్పటికీ సమాజంలో కొనసాగుతున్న అదే పరిస్థితులను ప్రతిబింబిస్తాయి. మత ఛాందస శక్తుల బెదిరింపులను ఎదిరించి, నిర్భయంగా రాశారు. ఆమె వైద్య సేవలు, నాటక సంస్థ స్థాపన, మహిళా సంఘాలు, రాత్రి పాఠశాలలు నడిపారు. ఈ అద్భుత కథలను తెలుగులో అనువదించిన గీతాంజలికి అభినందనలు. రాషీద్ జహాన్ జీవితం, రచనల గురించి గీతాంజలి రాసిన ముందుమాటలో మరిన్ని వివరాలు తెలుస్తాయి. ఈ పుస్తకం ఎన్నెల పిట్ట ప్రచురణలుగా రూ. 150కి Pusthakam.in, అన్ని పుస్తక దుకాణాల్లో లభిస్తుంది.

(మహిళామార్గం, జూన్-ఆగస్టు 2025)

# నేపాల్ దేశంలో అనూహ్య సంక్షోభం



*నేపాల్ చరిత్రలో 239 ఏళ్లపాటు కొనసాగిన రాచరిక పాలన దేశ రాజకీయా లను ఒకే వంశాధిపత్యం కింద కట్టిపడేసింది. ఆ కాలంలో రాజ్యాంగ హక్కులు, ప్రజాస్వామ్య అవకాశాలు లేకపోవడంతో ప్రజల వాణి నిశ్శబ్దంలో నలిగిపోయింది. 2008లో రాజ్యాన్ని అధికారికంగా రద్దు చేసి ప్రజాస్వామ్య గణతంత్రాన్ని ప్రకటించడంతో కొత్త దశ ఆరంభమైనప్పటికీ, గత 27 ఏళ్ల ప్రజాస్వామ్య ప్రయాణం మాత్రం స్థిరత్వాన్ని అందించలేక పోయింది. ప్రధానులు వరుసగా మారిపోవడం, కూటమి ప్రభుత్వాలు కూలిపోవడం, అంతర్గత విభేదాలు పెరగడం ప్రజల్లో తీవ్ర నిరాశను కలిగించాయి. కేవలం రెండు దశాబ్దాల్లోనే 13 కంటే ఎక్కువ ప్రధానులు పదవిలోకి వచ్చి వెళ్లడం రాజకీయ అస్థిరతకు బలమైన సాక్ష్యం.*

మావోయిస్టు తిరుగుబాట్లు, వర్గపోరాటాలు, సైన్యపు పాత్రపై అనుమానాలు ఈ సంక్షోభాన్ని మరింత పెంచాయి. ప్రజా ఉద్యమాల సమయంలో సైన్యం కీలక పాత్ర పోషించినప్పటికీ, తాజాగా జరిగిన సంఘటనల్లో ప్రభుత్వ భవనాలు, పార్లమెంట్, జైళ్లపై దాడులు జరుగుతున్నా సైన్యం ప్రేక్షకపాత్రలో మిగిలిపోవడం విశ్లేషకుల సందేహాలకు కారణమైంది. కేవలం 34 గంటల వ్యవధిలో ప్రభుత్వం కూలిపోవడం వెనుక బాహ్య శక్తుల పరోక్ష ప్రమేయం ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి. గత 27 ఏళ్లలో ప్రభుత్వం 28 సార్లు మారడం ఒక భయానక రాజకీయ అస్థిరతకు ప్రతీక. ప్రజాస్వామ్యం పేరుతో ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోలేకపోవడం వల్ల రాజకీయ వ్యవస్థపై నమ్మకం క్షీణిస్తోంది.
ఆర్థిక రంగంలోనూ ఈ అస్థిరత తీవ్ర ప్రతికూలతను మిగిల్చింది. స్థూల ఉత్పత్తి పెరుగుదల నిలకడగా కొనసాగక పోవడం, నిరుద్యోగం పెరగడం, లక్షలాదిమంది యువకులు విదేశాలకు వలస వెళ్ళడం సమస్యలను మరింత తీవ్రతరం చేశాయి. పెట్టుబడులు నిలిచిపోవడం, అభివృద్ధి ప్రాజెక్టులు అర్థాంతరంగా ఆగిపోవడం ప్రజలకు మరో భారం అయ్యింది. అంతే కాకుండా నేపాల్ భూభౌగోళిక పరిస్థితి, భారతదేశం - చైనా వ్యూహాత్మక పోటీలు కూడా ఈ సంక్షోభంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇరు దేశాలు తమకు అనుకూలమైన శక్తులను మద్దతు ఇస్తూ నేపాల్ అంతర్గత రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం సోషల్ మీడియా వేదికలను నియంత్రించే ప్రయత్నం మరింత భగ్గుమన్నది. సెప్టెంబర్ తొలి వారంలో ప్రభుత్వం 26 సోషల్ మీడియా యాప్‌లను నిషేధించగా, ఇప్పటికే అసంతృప్తితో ఉన్న యువత పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టింది. కాఠ్మాండు సహా అనేక ప్రాంతాల్లో ఘర్షణలు చెలరేగాయి. పోలీసులు లాఠీచార్జీలు, టియర్ గ్యాస్, రబ్బరు బుల్లెట్లు వాడగా నిరసనలు మరింత హింసాత్మక మయ్యాయి. ప్రభుత్వ భవనాలు, జైళ్లపై దాడులు జరిగి, ఖైదీలు తప్పించు కోవడం పరిస్థితిని మరింత కల్లోలంలోకి నెట్టింది. ఈ ఘర్షణల్లో 20 నుండి 30 మంది వరకు ప్రాణాలు కోల్పోగా, 600 నుండి 1000 మందికి పైగా గాయపడ్డారు. వందలాది మంది అరెస్టయి వ్యాపారం, రవాణా, ప్రజా జీవనం పూర్తిగా స్థంభించి పోయింది. ఈ పరిణామాల మధ్య ప్రధానమంత్రి కె.పి. శర్మ ఓలి రాజీనామా చేయ వలసి వచ్చింది. అలాగే చాలామంది ప్రజా ప్రతినిధులు రాజీనామాలు చేయడం, కొందరు నేపాల్ నుంచి క్షణాల్లో తప్పించుకు వెళ్లడం యాదృచ్ఛి కంగా కాక, అనివార్యంగా జరిగాయి. మాజీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీని మధ్యంతర ప్రధానిగా నియమించాలని ప్రజలు డిమాండ్ చేశారు. పరిస్థితులు అదుపు తప్పడంతో నేపాల్ ఆర్మీ కీలక భవనాల భద్రతను స్వాధీనం చేసుకుని కాఠ్మాండు వీధుల్లో సైనిక గస్తీలు పెంచింది.
ఈ ఉద్యమం కేవలం సోషల్ మీడియా నిషేధానికి వ్యతిరేకంగా మాత్రమే కాక, అవినీతికి వ్యతిరేకంగా వ్యవస్థ మార్పు కోసం జరుగుతున్న పోరాటంగా పరిణమించింది. ముఖ్యంగా యువతలో రాజకీయ నాయకత్వం అవినీతి పరమైందన్న భావన బలపడింది. పారదర్శకత లేకపోవడం, ఎన్నికల ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందన్న ఆరోపణలు పెరిగాయి. అందువల్లే ఈ ఉద్యమాన్ని 2006లో జరిగిన "జన ఆందోళన్"తో పోలుస్తున్నారు. ఆ సమయంలో రాజు గ్యానేంద్ర పాలనను ప్రజలు కూలదోయగా, ఇప్పుడు అదే తరం మరోసారి మార్పు కోసం వీధుల్లోకి రావడం చరిత్రాత్మకంగా భావించబడుతోంది.
అంతర్జాతీయ వేదికలపై కూడా నేపాల్ పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారతదేశం ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ శాంతియుత పరిష్కారం కోరింది. చైనా సరిహద్దు భద్రత కోసం నేపాల్‌లో స్థిరత్వం అవసరమని స్పష్టం చేసింది. అమెరికా, యూరోపియన్ యూనియన్ నిరసనకారుల స్వేచ్ఛను గౌరవించాలని, బలప్రయోగం ఆపాలని హెచ్చరించాయి. ఐక్యరాజ్యసమితి అవసరమైతే మానవహక్కుల కమిషన్ ద్వారా విచారణ జరిపేందుకు సిద్ధమని ప్రకటించింది. సార్క్ దేశాలు ఈ సంక్షోభం ప్రాంతీయ శాంతి భద్రతపై ప్రభావం చూపకుండా చర్చలు జరపాలని సూచించాయి. భవిష్యత్తులో నేపాల్ ముందున్న సవాళ్లు విస్తారమైనవే. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేసి పారదర్శక ఎన్నికలు జరపడం అత్యవసరం. నిరసనల్లో జరిగిన ప్రాణనష్టం, పోలీసు దౌర్జన్యాలపై న్యాయపరమైన విచారణ తప్పనిసరి. యువత అభిప్రాయాలను గౌరవిస్తూ వారిని పాలనా ప్రక్రియలో భాగస్వామ్యం చేయడం అవసరం. ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడం, ప్రజల నమ్మకాన్ని తిరిగి సాధించడం కీలకం. ఈ క్రమంలో పొరుగు దేశాలు, అంతర్జాతీయ సమాజం సహకరించాల్సిన అవసరం ఉంది. ఈ సంక్షోభం నేపాల్‌లో తరాల మార్పుకు సంకేతం. ఇది కేవలం ఒక ప్రభుత్వ పతనం కాదుబీ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవాలనే, అవినీతిని నిర్మూలించాలనే, యువతకు కొత్త భవిష్యత్తును అందించాలనే సామాజిక ఆకాంక్షను ప్రతిబింబిస్తోంది. సైన్యం తాత్కాలిక భద్రతా బాధ్యతలు చేపట్టినా ప్రజాస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణే ఈ ఉద్యమానికి తుదిలక్ష్యం. అంతర్జాతీయ సహకారం, ముఖ్యంగా భారతదేశం మద్దతుతో నేపాల్ మరోసారి స్థిరమైన ప్రజాస్వామ్యాన్ని సాధించాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

# మోదీ హయాంలో మన విదేశాంగ విధానంలో లోసుగులు



నరేంద్ర మోదీ 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, భారత విదేశాంగ విధానాన్ని ఒక కొత్త దిశలో నడిపించాలని ప్రకటించారు. "నెయిబర్ హుడ్ ఫస్ట్" నుంచి "యాక్ట్ ఈస్ట్" వరకు, విశ్వగురుగా భారతదేశాన్ని చూపించాలని ఆయన ఆకాంక్ష. కానీ, గత 11 సంవత్సరాలలో ఈ విధానం ఎన్నో లోపాలను, వైఫల్యాలను చవిచూసింది. నిపుణులు, రాజకీయ విశ్లేషకులు ఈ విధానాన్ని విమర్శిస్తూ, అది దేశ భద్రతకు, అంతర్జాతీయ సంబంధాలకు హాని కలిగించిందని చెబుతున్నారు. ముఖ్యంగా, పొరుగు దేశాలతో సంబంధాలు, చైనా-పాకిస్థాన్‌లతో వివాదాలు, ప్రపంచ శక్తులతో సమన్వయం వంటి అంశాలలో ఎన్నో తప్పులు జరిగాయి. ముందుగా, పొరుగు దేశాల విధానాన్ని పరిశీలిస్తే, మోదీ ప్రభుత్వం "నెయిబర్‌హుడ్ ఫస్ట్" అని ప్రకటించినా, అది వాస్తవంలో వైఫల్యాన్నే చవిచూసింది. నేపాల్‌లో రాజ్యాంగ సవరణల విషయంలో భారత్ జోక్యం చేసుకోవటం వల్ల ఆ దేశంతో మన సంబంధాలు దెబ్బతిన్నాయి. "కార్నెగీ ఎండావ్‌మెంట్" విశ్లేషకులు ఈ జోక్యాన్ని విమర్శిస్తూ, అది నేపాల్‌లో భారత వ్యతిరేక భావనలను పెంచి పోషించిందని చెప్పారు.
బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవటం కూడా భారత దేశానికి పెద్ద దెబ్బ. హసీనా భారత దేశానికి మిత్రురాలు కావటం వల్ల గతంలో కంటే సంబంధాలు మెరుగుపడ్డాయి కానీ, ఆమె పతనం తర్వాత ఆమెకు భారత్ లో తలదాల్చుకొనే వసతులు, రక్షణ కల్పించటం, బంగ్లాదేశ్ ప్రజల్లో తాత్కాలిక ప్రభుత్వం లోనూ భారత వ్యతిరేకత మరింత పెరిగింది. "ది ఫెడరల్ " విశ్లేషణలో ఈ సంఘటనను మోదీ విధానం యొక్క ఊహించని ఫలితంగా పేర్కొన్నారు. మాల్దీవులు, శ్రీలంక వంటి దేశాలలో భారత్ ప్రభావం చైనా ఆధిపత్యానికి తలవంచాల్సి వచ్చింది. "కార్నెగీ నిపుణులు" భారత్‌కు ఆర్థిక సామర్థ్యం లేకపోవటం వల్ల పొరుగు దేశాలను తనవైపు మళ్లించలేకపోయిందని విమర్శించారు.
చైనాతో సంబంధాలు మోదీ విధానం యొక్క పెద్ద వైఫల్యం. 2020 గాల్వాన్ సంఘటన తర్వాత సరిహద్దు వివాదాలు పరిష్కారం కాలేదు. "ఓఆర్ఎఫ్ విశ్లేషకులు" రక్షణ బడ్జెట్ తక్కువగా ఉండటం వల్ల చైనాను ఎదుర్కోవటం కష్టమని, జనరల్ వి.పి. మాలిక్ వంటి నిపుణులు హెచ్చరించారని చెప్పారు. మోదీ ప్రభుత్వం చైనా దూకుడును తక్కువగా అంచనా వేసింది, ఫలితంగా భారత్ భూభాగాలు కోల్పోయింది. "ఇండియా టుమారోలో " రాహుల్ గాంధీ ఈ విధానాన్ని "పెద్ద తప్పు" అని విమర్శించారు, ఇండియా అనుసరించిన విధానాల వల్లనే పాకిస్థాన్-చైనాలను దగ్గర చేసిందని చెప్పారు.
పాకిస్థాన్‌తో సంబంధాలు మరింత దిగజారాయి. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవటంలో మోదీ విధానం పూర్తిగా విఫలమైంది. 2025లో జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైంది కానీ, అమెరికా మధ్యవర్తిత్వంతో సీజ్‌ఫైర్ జరిగింది. "ఫెయిర్ ఆబ్జర్వర్" విశ్లేషకులు దీన్ని మోదీ విధానం యొక్క ఘోర పరాజయంగా చూపారు. ట్రంప్ మధ్యవర్తిత్వం ప్రకటనలు భారత్‌ను ప్రపంచ వ్యాప్తంగా అవమాన పరిచిందని చెప్పారు.కాంగ్రెస్ నాయకుడు "పృథ్వీరాజ్ చవాన్" ట్రంప్-పాక్ ఆర్మీ చీఫ్ సమావేశాన్ని మోదీ విధానం వైఫల్యంగా ఘాటుగా విమర్శించారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రెండో సారి అధికారంలోకి వచ్చాక అమెరికా తో సంబంధాలు కూడా గతంలో ఎన్నడూ లేనంతగా దెబ్బతిన్నాయి. సిఖ్ నాయకుల హత్యా కుట్ర ఆరోపణలు, మాస్కో పర్యటన సమయంలో ఉక్రెయిన్ దాడులు వంటివి వివాదాలు సృష్టించాయి. "ది ఫెడరల్" లో ఈ సంఘటనలను మోదీ విధానం ప్రశ్నార్థకమని విశ్లేషకులు చెప్పారు. ట్రంప్ అధ్యక్షత్వంలో 50 శాతం టారిఫ్‌లు విధించటం మోదీ డిప్లమసీ వైఫల్యం. కాంగ్రెస్ అధ్యక్షుడు "మల్లికార్జున్ ఖర్గే" దీన్ని మోదీ విధానం పరాజయంగా విమర్శించారు. "ఓఆర్ఎఫ్" లో సిపిఎ, ఎన్ఆర్సి వంటి దేశీయ విధానాలు అమెరికాతో, భారత్ సంబంధాలను బాగా దెబ్బతీశాయని చెప్పారు.
రష్యాతో భారత సంబంధాలు కూడా గతంలో కంటే భిన్నంగా మారాయి. ఉక్రెయిన్ యుద్ధంలో మోదీ తటస్థత వల్ల రష్యా కూడా తన వైఖరిని స్థానాన్ని మార్చుకుంది. రష్యా-పాకిస్థాన్ మధ్య %వి%2.8 బిలియన్ ఒప్పందం భారత్‌కు పెద్ద దెబ్బ. కాంగ్రెస్ నాయకురాలు "షమా మహమ్మద్" దీన్ని మోదీ ప్రభుత్వ వైఫల్యంగా, జైశంకర్ రాజీనామా చేయాలని కూడా డిమాండ్ చేశారు. "ఇండియా టుమారో " లో ముస్లిం దేశాలతో భారత్ సంబంధాలు బాగా దెబ్బతిన్నాయని, అమెరికా ప్రాపకం కోసం ఇజ్రాయెల్ కు భారత్ అన్ కండీషనల్ మద్దతు ఇవ్వటం వల్ల సాంప్రదాయకంగా అరబ్ దేశాలు వంటి మిత్ర దేశాలు కూడా భారత్ కు దూరమయ్యాయని భారత "అలీన విధానాని" కి స్వస్తి చెప్పాలని "రాహుల్ గాంధీ" విమర్శించారు.
ప్రపంచ వేదికలపై భారత్ స్థానం ఇప్పటికీ మెరుగుపడలేదు. యూఎన్ సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం, ఎన్.ఎస్.జీ. సభ్యత్వం వంటివి ఏవీ భారత్ సాధించ లేకపోయింది. "ఫెయిర్ ఆబ్జర్వర్" లో ఈ వైఫల్యాలను మోదీ విధానం యొక్క పరిమితులుగా చూపారు.
దేశీయ రాజకీయాలు విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేయటం కూడా మరో పెద్ద లోపం. సిఏఏ వంటి చట్టాలు బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ సంబంధాలను మరింత లోతుగా దెబ్బతీశాయి." ఓఆర్ఎఫ్ నిపుణులు" దీన్ని స్వయంకృతాపరాధంగా వర్ణించారు. మొత్తంగా, మోదీ విదేశాంగ విధానం వ్యక్తిగత డిప్లమసీపై ఆధారపడి, సంస్థాగత బలాన్ని నిర్లక్ష్యం చేసింది. "స్వాతి చతుర్వేది" వంటి జర్నలిస్టులు "హగ్స్, ఫ్రెండ్‌షిప్" క్లెయిమ్స్ విదేశాంగ విధానానికి నిర్వచనం కాదని విమర్శించారు. భవిష్యత్తులో భారత్ తన విదేశాంగ విధానాన్ని ప్రపంచ పరిస్థితులకు, పోకడలకు అనుగుణంగా మార్చుకుని, సమ్మిళితత్వం, బలమైన ఆర్థిక సంబంధాలు, రక్షణ సామర్థ్యం ద్వారా పెంచుకోవాలి. లేకుంటే, ఈ లోపాలు దేశాన్ని సువిశాల ప్రపంచ ప్రాంగణంలో మరింత ఒంటరిని చేస్తాయి.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# వికారాబాద్ జిల్లాలో భారీగా బియ్యం కుంభకోణం

- డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్‌పై కేసు
- 40 మంది మిల్లర్లకు నోటీసులు జారీ చేసిన అధికారులు
- నిద్ర మత్తులో సివిల్ సప్లై అధికారులు
- మూడేళ్లుగా కుంభకోణాన్ని తొక్కిపెట్టిన అధికారులు
- కుంభకోణంలో సూత్రధారులు పాత్రధారులు మిల్లర్లు అధికారులే
- సీఎం ఇలాఖ లో దర్జాగా అవినీతి

**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** తీగ లాగితే డొంకంతా కదిలింది. జిల్లాలో భారీ బియ్యం స్కాం బయటపడింది. ఈ స్కాం వెనక అధికారులు మిల్లర్ల పాత్ర ఉన్నట్లు తెలుస్తుంది. మూడేళ్లుగా ఈ స్కాంను అధికారులు తొక్కి పెట్టారు. ఒక ప్రజాప్రతినిధి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ స్కాం బట్టబయలు అయింది. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లాలో భారీగా సబ్సిడీ బియ్యం కుంభకోణం జరిగింది. మిల్లర్లతో అధికారులు మిలాఖత్ అయ్యి బియ్యం కుంభకోణం సాగించినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే యాలాల మండలం చెన్నారం గ్రామంలో ఉన్న కృష్ణ సాయి రైస్ మిల్ ఇండస్ట్రీలో జరిగిన బియ్యం కుంభకోణం కేసులో లీజుదారు సంతోష్ కుమార్ తో పాటు మరో వ్యక్తి వెంకటేష్ పై యాలాల పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ పై కేసు నమోదు అయింది. కానీ పోలీసులు డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ పై కేసు విషయాన్ని గోప్యంగా ఉంచారు.




కృష్ణ సాయి రైస్ మిల్ ఇండస్ట్రీ స్వయానా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ దే. కాగా ఈ రైస్ మిల్ లో దాదాపు6.38 కోట్ల పైబడి బియ్యం కుంభకోణం జరిగింది. ఇదిలా ఉంటే జిల్లా వ్యాప్తంగా 40 మిల్లర్లలో దాదాపు 20 కోట్లకు పైబడి బియ్యం కుంభకోణం జరిగినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై సివిల్ సప్లై జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ ను ప్రశ్నించగా 40 మంది మిల్లర్ల కు నోటీసులు జారీ చేసినట్లు తెలియజేశారు. వడ్లను మిల్లర్లకు తరలించిన తర్వాత బియ్యం ప్రభుత్వ గోడౌన్లకు సరఫరా జరగలేదని చెప్పారు. ఈ బియ్యం విలువ దాదాపు 20 కోట్లకు పైబడి ఉంటుందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. రైస్ మిల్లో గోడౌన్‌లో నిల్వ ఉంచే పరిమితి చూడకుండానే అధికారులు ఇష్టారాజ్యంగా వడ్లను మిల్లర్లకు అప్పగించారు. దీంతో ఇదే అదునుగా భావించిన మిల్లర్లు బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకున్నారు. ఈ విషయమై నోటీసులు ఇవ్వడం మినహా అధికారులు పోలీసులకు ఇంతవరకు ఫిర్యాదు చేయలేదు. డిసిసిబి వైట్ చైర్మన్ రవి గౌడ్ ఫిర్యాదుతో ఈ యాలాల పోలీసులు ఒక కేసు నమోదు చేయడం తప్ప ఇప్పటివరకు మరో మిల్లర్ పై కేసు నమోదు కాలేదు. కొన్ని కోట్ల రూపాయలు విలువ చేసే బియ్యాన్ని మిల్లర్లు మింగేశారు. కానీ వారి నుంచి బియ్యం సేకరణ కానీ నగదు రికవరీ చేయడం కానీ అధికారులకు సాధ్యం కాకపోవచ్చునని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడే అవకాశం ఉంది. 2022-23 నుంచి2025 వరకు మిల్లర్లు సివిల్ సప్లై గోడౌన్లకు బియ్యాన్ని పంపలేదు. కానీ అధికారులు మాత్రం అప్పటి నుంచి ఇప్పటివరకు సీజన్‌ల ప్రకారం వడ్లను బియ్యం ఆడించడానికి మిల్లర్లకు పంపుతున్నారు. వడ్లను మిల్లర్లకు తరలింపు. తిరిగి బియ్యాన్ని సివిల్ సప్లై గోడౌన్ లో బియ్యం నిల్వ చేయడంపై ప్రతి నెల జిల్లా కలెక్టర్ స్థాయి అధికారులు సమీక్ష నిర్వహిస్తారు. ఎందుకంటే ఆ బియ్యాన్ని రేషన్ కార్డు కలిగిన ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తారు. మూడేళ్లుగా బియ్యం కుంభకోణం కలెక్టర్ దృష్టికి రాకపోవడం కోసం మెరుపు.. మిల్లర్ల దగ్గర అధికారులు భారీగా ముడుపులు తీసుకున్నందునే మిల్లర్ల పై చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మూడేళ్లుగా ఈ తంతు సాగుతున్న ఇప్పటివరకు సమగ్రస్థాయిలో అధికారులు బియ్యం నిల్వ ల పై ఒక అంచనకు రాలేకపోయారు. సీఎం సొంత జిల్లాలో ఒక్కొక్కటిగా అవినీతి కుంభకోణాల కేసులు బయటకు రావడంతో సర్వత్ర చర్చ జరుగుతుంది. ఈ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరుగుతున్నందున మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## ట్రిబుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతుల గురించి ఆలోచించండి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** ట్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను కోరారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ప్రావిణ్యకు కొండాపూర్ రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. కొండాపూర్ మండలంలోని గిర్మాపూర్, అలియాబాద్, మారేపల్లి, మాచేపల్లి, గంగారం శివన్న గూడెం, రాంపూర్ తండా గ్రామ పరిధిలో పెద రైతులు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. పట్టా భూముల మిదుగా ట్రిబుల్ ఆర్ రోడ్డు వెళ్లడంతో రైతులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులను సంతృప్తి చేసే విదంగా ట్రిబుల్ ఆర్ విధానాలు ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. కొండాపూర్ మండల పరిధిలో ట్రిబుల్ ఆర్ లో కోల్పోతున్న భూములను అలైన్మెంట్ చేంజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాణిక్ ప్రభు ,రుక్మోదీన్, గోవర్ధన్ రెడ్డి, వినోద్, రాజు, ఆంజనేయులు, ప్రేమ నందం, సత్య నందం ప్రకాష్, అంజి రెడ్డి, జయేందర్ , నర్సింలు, మహేష్, పరమేశ్వర తదితరులు ఉన్నారు.

## ప్రణాళికతో విధులు నిర్వహించాలి

- వార్డులో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- సమస్యల పరిష్కారానికి వార్డులలో అధికారులు అందుబాటులో ఉండాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ప్రణాళికతో విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ యాదగిరి అధ్యక్షతన మున్సిపల్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు..ఈ సమీక్ష సమావేశంలో అధికారులతో ఎమ్మెల్యే ముఖాముఖీగా మాట్లాడుతూ వార్డుల్లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సరఫరా, వీధి ద్వీపాలు, చెత్త సేకరణ, డ్రైనేజీ వ్యవస్థపై ఆరా తీశారు.అవసరాలను దృష్టిలో ఉంచుకొని చెత్త సేకరణ కొరకై వాహనాలను అవసరమైన మరమత్తులు చేయాలని కమీషనర్ కు సూచించారు.సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుండి వస్తున్న ఆదరణ, పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ప్రతి వార్డు ఆఫీసర్ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు వార్డు ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలపై పూర్తి అవగాహనతో ఉండాలని వార్డు ఆఫీసర్ లకు సూచించారు.వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, కాంట్రాక్టర్లు పూర్తి సమన్వయంతో పని చేసి అభివృద్ధి పనుల్లో పురోగతి సాధించాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత సృష్టించింది కాంగ్రెస్ పార్టీ నాయకులే..

**మర్పల్లి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** వికారాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పై మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత సృష్టించిందే కాంగ్రెస్ పార్టీ నాయకులని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారెంటీలను మరిచి పాలన చేస్తుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గఫార్, బి. అశోక్ లు అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం మర్పల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి మాత్రమే గ్రామాలలో కనిపిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు అవుతున్న అభివృద్ధి మాత్రం శూన్యమని వారన్నారు. రాష్ట్రంలో అధికారం చేపడితే 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక వాటిని అమలు చేయడం చేతకావడం లేదన్నారు. ఒంటరి మహిళలకు, వృద్ధాప్య పింఛన్బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన 2 వేల రూపాయలు బదులు 4000 ఇస్తామని, వికలాంగులకు 4 వేలు పింఛన్ 6 వేలు పెంచి అందిస్తామని 20 నెలలు గడుస్తున్న ఇవ్వడం లేదన్నారు. మండల ఎంపీపీగా రాజకీయ ప్రస్థానం చేసి




ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్గా ఉండడం మన మండలానికి గర్వకారణమని వారిని మేము కూడా గౌరవిస్తామన్నారు. స్పీకర్ హెూదాలో ఉండి నియోజకవర్గానికి ప్రత్యేక నిధులతో అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా రాష్ట్ర ప్రజలకు అందించిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు కాంగ్రెస్ నాయకులకు పొందలేవా అని వారు ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ కెసిఆర్ కిట్, అమ్మ ఒడి, ఆరోగ్యలక్ష్మి, షాది ముబారక్, షీ టీమ్స్, రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు పెన్షన్లు, సంక్షేమ హాస్టల్లో, సన్న బియ్యం అన్నం, నూతన గురుకులాలు, బాలికలకు ఆరోగ్య కిట్లు, చేనేత లక్ష్మి, రుణమాఫీ, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, కంటి వెలుగు, హరితహారం, టీ హబ్, వీ హబ్, నూతన పారిశ్రామిక విధానం ఇలా చెప్పుకుంటూ పోతే గంటలు గంటల సమయం పడుతుందని వారన్నారు. గ్రామాలలో యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరి రైతులకు యూరియా సకాలంలో సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని సంక్షేమ పథకాల అమలు చేసిన కేసీఆర్ ను, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ పై మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దూషించి మాట్లాడడం సరైనది కాదని, సిద్ధాంతపరమైన బహిరంగ చర్చలకు తాము సిద్ధమని వారన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించిన ప్రభుత్వం భారతదేశంలో ఏదైనా రాష్ట్రం ఉందంటే తెలంగాణ రాష్ట్రమే. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ ఘనత దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, మర్పల్లి మండల యూత్ అధ్యక్షులు బోయిని మధుకర్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, అశోక్, వికాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాల విద్యార్థుల సంక్షేమం కోసం కృషి

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**శామీర్‌పేట్, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** తెలంగాణలో వేద బ్రహ్మణుల సంక్షేమమే ద్యేయం గా తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి, సిద్ది పేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.శుక్రవారం రోజు శృంగేరి ఉభయ జగద్గురువుల ఆశీర్వాదంతో తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ తరపున తూంకుంటలోని రామభద్ర క్షేత్రంలో 9వ చతుర్వేద సదస్సు రామభద్ర క్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సభలో వేద, శాస్త్ర, స్మార్త పరీక్షలలో సుమారు 500 మంది వేద విద్యార్థులు పలు రాష్ట్రాల నుండి విచ్చేసి పరీక్షలకు హాజరయ్యారు. తెలంగాణలో వేద పరిరక్షణ నిమిత్తం ఈ సభలను నిర్వహించి నట్లు అధ్యక్షులు రాధాకృష్ణ శర్మ, కార్యదర్శి రాఘవ శర్మ, కోశాధికారి రాచర్ల రవిచంద్ర శర్మలు తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వేద విద్యార్థు లకు పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరికీ సకలశ్రేయస్సులు అనుగ్రహించే ఆ పరమాత్మ నుండి ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణ వేదము ఉద్భవించినవన్నారు. అపౌరుషేయమైన వేదము, ఇహపరలోక సుఖ ప్రాప్తి కరమగు సనాతన ధర్మం కు, విజ్ఞానంకు మూలాధారమని తెలిపారు. అట్టి వేదవిహితమైన దేవతారాధన, సజ్జన సాహచర్యం,



సదాచారకర్మానుష్ఠానం వలన అందరికీ సకల శుభాలు, శ్రేయస్సులు కలుగుతాయన్నారు. వేదా ధ్యయనం చేసిన వేదపండితులను సన్మానించే అధ్యయనం చేసే వేద విద్యార్థులను పరీక్షించేందు కు తెలంగాణా వేదశాస్త్ర ప్రవర్ధక సభా వారిచే చతుర్వేద సదస్సు చతుర్వేద పరీక్షలు, ఖంధ పరీక్షలు, శాస్త్ర పరీక్షలు, స్మార్త పరీక్షలు, సహస్ర మోదక గణపతి హవనం, గాయత్రి హవనం నిర్వహించేందుకు కల్పించడం జరిగిందన్నారు.

తూంకుంటలోని రామభద్ర క్షేత్రంలో తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ 9వ చతుర్వేద సదస్సుకు మాజి మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టాలను అంద జేశారు.

## ప్రయివేట్ ఆసుపత్రులపై బ్లాక్‌మెయిల్ పర్వం

- జిల్లా కలెక్టర్ ఎస్పీకి ఫిర్యాదు
- పేపర్ చందాల పేరుతో డిమాండ్లు
- డబ్బులు ఇవ్వకపోతే కదులుతున్న కథనాలు
- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ వెల్లడి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** జిల్లాలోని ప్రయివేట్ ఆసుపత్రులను టార్గెట్ చేస్తూ కొందరు వితండవాదులు బ్లాక్ మెయిల్ పర్వాన్ని నడుపుతున్నారని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జున్ ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేట పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఓ పత్రికకు చెందిన వ్యక్తులు ఇటీవల నారాయణపేటకు వచ్చి, డిఎంహెచ్ఓ అనుమతితో వచ్చామని చెప్తుతూ ఆసుపత్రులను సందర్శిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రి సిబ్బందితో మాటలు కలిపి, వారితో సమాచారాన్ని సేకరిస్తున్నారు.ఏ విద్యార్హతలతో పనిచేస్తున్నారో, ఎన్ని మంది సిబ్బంది ఉన్నారో వంటి వివరాలను సేకరిస్తున్నారని వివరించారు. అనంతరం ఆయా ఆసుపత్రుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా కార్యకలాపాలు జరుగుతున్నాయని అంటూ, తమ పత్రికకు చందాల పేరుతో రూ.50వేల నుంచి రూ.70వేల వరకు డబ్బులు ఇవ్వాలని డాక్టర్లను



బెదిరిస్తున్నారన్నారు. ఇలాంటి డిమాండ్లను తిరస్కరించిన ఆసుపత్రులపై అప్పటి నుంచీ ప్రతి రోజు ఆ పత్రికలో నెగెటివ్ వార్తలు ప్రచురిస్తుండటంతో డాక్టర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారని మల్లికార్జున్ వెల్లడించారు. ఇటువంటి చర్యలు పత్రికా విలువలకు తిలోదకాలు పోసే విధంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న మహబూబ్ నగర్‌కు చెందిన వారిపై జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ జయచంద్రమోహన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు డా.కార్తీక్ గందే, డా. గీతా, డా. విశ్వనాథ్, డా. రంజిత్, డా. ప్రసాద్ శెట్టి,పద్మకళ, డా. మధుసూదన్ రెడ్డి, డా.గగన్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ అనుమతులు వేగంగా మంజూరు చేయాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** టౌన్ ప్లానింగ్ అధికారులు మరింత మెరుగ్గా పని చేస్తూ భవన నిర్మాణ అనుమతులు వేగంగా మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ అన్నారు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్‌తో కలిసి టౌన్ ప్లానింగ్ విభాగం కార్యకలాపాలను జోనల్‌లు, సర్కిల్‌ల వారిగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ శుక్రవారం సమీక్షించారు. భవన అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు, కోర్టు కేసులు, ప్రజా ఫిర్యాదులు, లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. శిథిలాస్థలో ఉన్న ఇళ్లను గుర్తించాలని, ప్రమాదం సంభవించకముందే చర్యలు చేపట్టాలన్నారు. అనుమతులు లేకుండా సెల్లార్ తవ్వకాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగం బాగుందని, పారదర్శకతతో మరింత బాగా పని చేసి, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. సమావేశంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, అదనపు సీసీపీలు, ఏసీపీలు హాజరయ్యారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- కోటి మందిని కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం
- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వీ హబ్ ఆధ్వర్యంలో జిల్లా స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు “ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం” పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో రుణాలు అందించడం జరుగుతుందని, మహిళలు పొందుతున్న రుణాలచే ఆర్థికంగా ఎదిగేందుకుగాను, కుటుంబాల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సదుద్దేశంతో వెబ్ హబ్ ద్వారా వ్యాపారాలు




చేసుకునే విధంగా శిక్షణతో పాటుగా మెలకువలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాల ద్వారా ఉత్పత్తి రంగంలో రాణించి, తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనిఆదాయాన్ని సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారాలు చేసుకుంటూ ముందుకు వెళ్తూ గౌరవంగా బతికేలా తమ చొరవ చూపాలని ఆయన సూచించారు. డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా సంవత్సరానికి 610 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు.వరల్డ్ బ్యాంక్ కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ శిక్షణ ద్వారా మహిళలలు వ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయపరంగా ఎదిగేందుకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు.వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ... టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఊహ, పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్, వీ హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, అడిషనల్ డిఆర్డిఓ నర్సింలు, మెప్మ పీడి రవి కుమార్, డిపిఎం కొమరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
13 సెప్టెంబర్ 2025

# గిరిజన సంక్షేమ పాఠశాలల పరిశీలన

- సుడిగాలి పర్యటనలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు కళాశాలలో గుణాత్మక విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన మెనూ అందించడం జరుగుతుందని, గ్యాస్ లీకేజీ ప్రమాదాలు జరగకుండా ప్రజలందరికీ అవగాహన అవసరమని, కౌడిపల్లి మండలంలో ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ కౌడిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ముందుగా మండలంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. విద్యార్థుల మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువులు పరిశీలిస్తూ కాలం చెల్లిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించ రాదని మ్యాన్ ఫ్యాక్చర్ డేట్ తప్పనిసరిగా చూసుకోవాలని అప్పటిలోగా వాటిని వినియోగించాలన్నారు. అనంతరం స్కూల్ బిల్డింగ్ నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ



జిల్లాలో వాతావరణ ప్రతికూల ప్రభావంతో నిన్నటి నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న పురాతన ఆశ్రమ పాఠశాలల భవనాలు వర్షాల కారణంగా పడిపోయే ప్రమాదం ఉందని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అటువంటి వాటిని ముందుగానే గుర్తించి తగు చర్యలు తీసుకోవడం నిమిత్తం క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ పంచాయతీరాజ్ టీజీ డబ్ల్యూ ఐడిసి శాఖల సమన్వయంతో నివేదికలు తయారుచేసి అందజేస్తారన్నారు. శిథిలావస్థకు చేరుకుని పడిపోయే దశలో ఉన్న వాటిని వెంటనే పడగొట్టించి, చిన్నచిన్న బిల్డింగ్స్‌లను మరమ్మత్తులు చేసి పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. పురాతన బిల్డింగులలో చదువుతున్న విద్యార్థులను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. కౌడిపల్లి లో ఆశ్రమ పాఠశాల బిల్డింగ్ పురాతన కట్టడాన్ని గుర్తించడం జరిగిందని సాధ్యమైనంత తొందరలో పడగొట్టించడం జరుగుతుందన్నారు. సంక్షేమ పాఠశాల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు రుచి-సుచితో కూడిన నాణ్యమైన మెనూ వేడివేడి ఆహార పదార్థాలు అందించడం జరుగుతుందన్నారు. మండల ప్రత్యేక అధికారుల ద్వారా అన్ని సంక్షేమ పాఠశాలలను ఆకస్మిక సందర్శన నిర్వహించి పాఠశాలల సమర్థ నిర్వహణకు ఉపాధ్యాయుల సమన్వయంతో తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజ్, హాస్టల్ వార్డెన్ జయరాజ్, సంబంధిత ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం మహిళా రైతుల ఘర్షణ



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** చిన్న శంకరంపేట సహకార సంఘం సొసైటీకి లారీలో యూరియా రావడంతో అప్పటికే క్యూలైన్లో నిల్చున్న మహిళలు, పురుషులు, ఒక్కసారి గందరగోళంగా టోకెన్ల కోసం ఒకరి మీద ఒకరు పడ్డారు. ఘర్షణ వాతావరణం ఏర్పడింది. మహిళా రైతులు యూరియా కోసం రైతులు బారులు తీరడంతో మహిళలు పురుషులకు వేరువేరుగా క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అయితే మహిళల సంఖ్య తక్కువగా ఉండడంతో ఒక బస్తా తీసుకున్న మహిళ రై తే మరోసారి లైన్లో నిలబడి మరో బస్తా తీసుకుంటుంది. అక్కడ లైన్లో ఉన్న మహిళా రైతుకు మధ్య వాగ్వాదం ఏర్పడింది. చోటుచేసుకుంది వారం రోజుల నుంచి మండలానికి సరిపోయి యూరియా రాకపోవడంతో ఇక్కడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ



**తూప్రాన్, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు మనోహరాబాద్ మండల కేంద్రంలో ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా మనోహరాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించినారు మసీదు నుండి రోడ్డు వరకు పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షులు ఎండి జావేద్ పాషా కమిటీ అధ్యక్షులు అజీజ్ ఖాన్ కమిటీ సభ్యులు సమద్ నయీమ్ రజాక్ రఫీక్ షర్ఫుద్దీన్ మహమ్మద్ బేగ్ సంయుద్దీన్ గౌస్ ఫహీం ఉస్మాన్ గులాం జిలాని మోయిజ్ అప్సర్ ఇర్షాద్ అజ్జు లయకు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** విద్యార్థుల భద్రతకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాలని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం, లింగంపల్లిలోని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ గురుకుల పాఠశాల, కళాశాలలో పాత డార్మిటరీ బ్లాక్ కూలిన భవన ప్రాంగణంలో కొనసాగుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ కలిసి పాఠశాలను సందర్శించారు. కూలిన భవన ప్రాంగణంలో కొనసాగుతున్న చర్యల వివరాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎస్‌డిఆర్ఎఫ్ బృందం చేపట్టిన సహాయక కార్యక్రమాలపై సమీక్ష జరిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శిథిలాలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవనం నిర్మాణ ప్రతిపాదనలు



సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ (ఈఈ ఎవైడకో) అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రత కోసం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్, గురుకుల పాఠశాల ప్రిన్ పాల్‌లకు ఆదేశించారు. విద్యార్థుల తాత్కాలిక వసతికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అందుబాటులో ఉన్న తరగతి గదులు, హాస్టల్ గదుల్లో వసతి ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈడి ఎస్సి కార్పొరేషన్ రామాచారి, జహీరాబాద్ ఆర్‌డిఓ దేవుజా, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, గురుకుల పాఠశాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను మర్చిపోవద్దు

- కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** తెలంగాణ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జెడ్పీ పాఠశాల చిన్నశంకరంపేటలో తెలుగు టి ఎల్ ఎం మేళా సాంస్కృతిక కార్యక్రమాల తోపాటు కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీప్లారాథోడ్ మాట్లాడుతూ, తెలంగాణ తెలుగు భాషను,యాసను మర్చిపోవద్దని సూచించారు. తెలంగాణ మాతృభాష ను ప్రతి ఒక్కరూ గుర్తేగాలని సూచించారు. తెలుగు పండితులు, లకావత్ కిషన్, వసుంధర దేవి, మంజులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి, మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



**ఉర్కొండ, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. మండలంలోని రేవల్లి, తిమ్మన్నపల్లి గ్రామాల్లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించటం జరిగింది. వివిధ దశల్లో వున్న పనుల దగ్గరకు వెళ్లి త్వరగా పూర్తి చేసుకున్నట్లయితే ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కూడా త్వరగా అందుతుందని, ఇండ్లు మంజూరు అయిన ప్రతి లబ్ధిదారులు పనులను వేగవంతం చేయాలని సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భనలో పంచాయతీ కార్యదర్శులు సురేష్ కుమార్, సరిత ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత
- సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చర్యలు చేపట్టండి

**జడ్చర్ల, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత తెలిపారు. శుక్రవారం డ్రైడే సందర్భంగా 16వ వార్డులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చైర్ పర్సన్ పుష్పలత కమిషనర్ లక్ష్మారెడ్డి తో కలిసి పరిశీలించారు. మున్సిపాలిటీ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే 7వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పుష్పలత మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున ఇంట్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి నిల్వలో దోమల లార్వా అభివృద్ధి చెంది వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చర్యలు చేపట్టండి..

వర్షాకాలం నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో పెరిగిపోతున్న సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు మున్సిపల్, వైద్య సిబ్బంది



ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలను పరిశీలనలే కాకుండా వాటి అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలో దోమల బెడద తీవ్రమైందని, దోమల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంట్లో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా సీజనల్ వ్యాధులకు గురవుతున్నారని, అందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని అవగాహనతో పాటు వ్యాధుల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా మున్సిపల్ అధికారులు దోమల నివారణకు చర్యలు చేపట్టి మున్సిపాలిటీలో ఫాగింగ్ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## టాస్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సిస్టం ద్వారా విద్యను అభ్యసించాలి

- పూర్తి నిరక్ష్యరాసుల ఉల్లాస్ పథకంలో చేరాలి



**చిలప్‌చేడ్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** మండలంలోని శిలంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు గ్రామైక్య సంఘం సమావేశం ఏర్పాటు చేసుకొవడం జరిగిందని ఏపీఎం గౌరీ శంకర్ అన్నారు. ఈ సందర్భంగా సభ్య సంఘాల లీడర్లతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో టాస్- తెలంగాణ ఓపెన్ స్కూల్ సిస్టం ద్వారా పదవ తరగతి పూర్తి చేయలేని వారు అలాగే ఇంటర్మీడియట్ పూర్తి చేయలేని మహిళలు పురుషులు అందరినీ ఈ పథకం ద్వారా 15 వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించడం జరిగింది. అదేవిధంగా పూర్తిగా నిరక్షరాశులయిన వారు ఉల్లాస్ పథకం లో వాలంటరీ టీచర్ ద్వారా 200 గంటలకు ఉచిత శిక్షణ పొంది అక్షరాస్యు లు కావాలని సూచించడం జరిగింది. గ్రామంలోని మహిళలు అందరూ పోషకాహారం పొందడంలో భాగంగా నాటు కోళ్ల పంపిణీ పథకం ద్వారా ప్రతి సభ్యురాలు 20 కోడి పిల్లలు తీసుకొని పెంచి వాటి ద్వారా ప్రతిరోజు పోషకాహారం పొందాలని సూచించడం జరిగింది. అంతేకాకుండా గ్రామంలోనీ సంఘాల్లోంచి తొలగించబడిన వృద్ధ మహిళలందరినీ వృద్ధ సంఘాలుగా చేస్తూ, 15 నుండి 18 ఏళ్ల లోపు ఉన్న బాలికలచే కిషోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం గౌరీ శంకర్, సీసీ వెంకటలక్ష్మి, సిఏ మాధవి, వివో లీడర్లు అంగన్వాడీ టీచర్ సభ్య సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన

- స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నరేష్

**మల్దకల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ఖాన్ అకాడమీ సౌజన్యంతో ఈ విద్యా సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ తరగతుల బోధన ద్వారా ప్రభుత్వ బడులలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్య పొందే అవకాశాలను వినియోగించుకోవాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. శుక్రవారం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోగద్వాల్,మల్దకల్ మండలల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల సమావేశంలో ఖాన్ అకాడమీ కంటెంట్ ఉపయోగించే విధానంపై ఉపాధ్యాయులకు ప్రత్యక్షంగా అనుభవ పూర్వక శిక్షణను రిసోర్స్ పర్సన్ లు భాస్కర్ పాపన్న, అక్షితుడు, ప్రదీప్ కుమార్ లు ఇచ్చారు. గణిత, సైన్స్ విషయాలలో ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్ట్ లో నెలకు కనీసం 2 గంటలు డిజిటల్ తరగతుల ద్వారా ఐఎఫ్ పి ప్యానెల్ బోర్డులు కంప్యూటర్‌లను ఉపయోగించి నాలుగు అంశాలలో నేర్చుకొనే అవకాశాన్ని కల్పించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు భౌతిక శాస్త్రంలో ఏ యే స్థాయిలలో ఉన్నారో సమీక్షించి, చర్చించి మెరుగైన స్థాయిలు పొందడానికి చేపట్టవలసిన కార్యక్రమాల గురించి ప్రణాళిక చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రాధిక, విజయలక్ష్మి, నరసింహా రెడ్డి, ప్రతాప్



రెడ్డి, క్రాంతికుమార్, రవి కిరణ్ పాల్గొన్నారు.

## స్కూల్ ఆటో బోల్తా



**గట్టు, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** సల్కాపురం గ్రామానికి చెందిన బోయ మౌలాలి అతనికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగపిల్లాడు కలరు. తన రెండవ కూతురు శివాని, వయసు 7 సంవత్సరాలు, ఆరగిద్ద గ్రామంలో జ్ఞాన సరస్వతి అప్పర్ ప్రైమరీ స్కూల్లో రెండవ తరగతి చదువుతున్నది. ఈమెతోపాటు వీరి గ్రామంలో మరికొందరు స్కూల్లో చదువుతున్నారు. వీరిని ప్రతిరో ఏపీ21టీవీ0226 టాటా స్కూలు ఆటోలో వీరేష్ అనే వ్యక్తి డ్రైవర్ గా ప్రతిరోజు ఉదయం 8 గంటలకు అట్టి ఆటోలో ఎక్కించుకొని వెళ్లి తిరిగి సాయంత్రం 4:30 గంటలకు సల్కాపురంలో డ్రాప్ చేసి పోతాడు. ఎప్పటిలాగే ఈరోజు కూడా ఉదయం స్కూల్ విద్యార్థులను ఆటోలో ఎక్కించుకొని ఆరగిద్ద కు వెళ్తుండగా మార్గమధ్యలో గట్టు బజారి వరి చేను దగ్గర ఈ రోజు ఉదయం అందాజా 8:30 గంటలకు అట్టి ఆటో డ్రైవర్ వీరేష్ అట్టి ఆటోని అతివేగంగా జాగ్రత్తగా నడపడం వలన ఆటో బోల్తా పడింది. వీరిలో బోయ మౌలాలి కూతురు శివాని, మరికొందరికి గాయాలు అయినాయి అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

# సీతారాం ఏచూరి ఆశయాలు కొనసాగించాలి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి

**కొమురవెల్లి, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** సీపీఎం అఖిలభారత మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఏచూరి ప్రధమ వర్ధంతి సందర్భంగా ఈరోజు సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ దేశ రాజకీయ రంగంలో ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తున్నదని భారత రాజ్యాంగ మౌలిక విలువలైన ప్రజాస్వామ్యం లౌకికవాదం ఫెడరలిజం సామాజిక న్యాయం



సమానత్వం సోషలిజంపై ఆర్ఎస్ఎస్ బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై తీవ్రమైన దాడి చేస్తున్న తరుణంలో దాన్ని ఎదిరించి పోరాడే శక్తులను ఐక్యపరిచి ముందుకు తీసుకు పోవడంలో సీతారాం ఏచూరి కృషి అసమానమైనదని ఇప్పుడు ఆయన మన మధ్య లేకపోయినా మరింత పటిష్టంగా ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని వారన్నారు .ప్రపంచంలో కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుందని భవిష్యత్ మొత్తం మనదేనని పేర్కొన్నారు. దేశంలో విపరీతంగా పెరిగిపోతున్న కుల, మత రాజకీయాలపై పోరాడాల్సిన అవసరముందన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు . కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్య లు బద్దిపడగ కృష్ణారెడ్డి పుల్లంపల్లి సాయిలు బక్కెల్లి బాలకిషన్ కర్రోళ్ల ఎల్లయ్య ఆరుట్ల రవీందర్ ప్రశాంత్ బాబు సార్ల యాదయ్య తాడూరి భరత్ కుమార్ శ్రవణాచారి కమలవ్వ సిద్ధవ్వ వజ్రవ్వ కిష్టవ లక్ష్మి ఎండి గోరిమియా లింగంపల్లి మల్లయ్య ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం మహాధర్నా

- రైతులకు యూరియా అందించాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి,సెప్టెంబర్ 12(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రైతులకు సకాలంలో యూరియా అందించాలని మాజీమంత్రి,పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.రాయపర్తి మండలంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై యూరియా కోసం రైతులు నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మద్దతు తెలుపగా ఆయనను అరెస్టు చేయడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో,పోలీసులకు రైతులకు మధ్య తోపులాటలో,దయాకర్ రావు అరెస్టుకు అడ్డు తిరిగిన రైతులు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా అందించకుండా మోసం చేస్తుందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఏ ఇబ్బందీ లేదని అన్నారు.కేసీఆర్ ముందు చూపుతో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచేవారిని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం కనిసం రైతులను పట్టించుకోకుండా ఉందని అన్నారు.కాలువలో నీరు కూడా రావడం లేదని,కరెంట్ కూడా సమయానికి రావడం లేదని అన్నారు.ఇప్పటికి అయిన రైతులకు యూరియా అందించకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,కర్ర రవీందర్ రెడ్డి,పరుపాటి రవీందర్ రెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,దేవస్థానం మాజీ డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య,సాయి గౌడ్,మండల పార్టీ ముఖ్య నాయకులు లేతాకులా రంగారెడ్డి,చిన్నల రాజబాబు,బొడ్డు రంగయ్య,ఐత కుమార్,పోగులకొండ వేణు,సంకినేని ఎల్లస్వామి,చందు సతీష్,ఉబ్బని సింహాద్రి,మైస వెంకటేశం,పెద్దగోని జీవన్,చందు లక్ష్మన్,అఖిల్,ఉబ్బని మధు,ఐత జంపి,ఎండీ యకూబ్,ఆందోళనలో వేలాదిగా పాల్గొన్న రైతులు,బీఆర్ఎస్ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యకు పెద్దపీట

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- మహాముత్తారం మండలంలో 2.30 కోట్లతో నిర్మించిన కేజీవిబి జూనియర్ కళాశాల భవనానికి శంకుస్థాపన



**మహా ముత్తారం సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 70 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారుల, 72 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి భవనాలు, 7 గ్రామ.పంచాయతీల్లో 1 కోటి 40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కోట రాజా బాపు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని నిర్మల, సమ్మయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యకు పెద్ద పీట వేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు.టీచర్ల నియామకం చేపట్టాం జరిగిందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న పదోన్నతులు కల్పించమని అన్నారు. కాస్మొటిక్ ఛార్జీలు, డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన విద్య ,భోజనం అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులు బాగా చదివి తమ కాళ్ళ పై తాము నిలబడాలని ప్రభుత్వం ఎంతో సంకల్పంతో కృషి చేస్తున్నామని అన్నారు. తాను ఇంగ్లీష్ మీడియంలో చదివానని, తనలాగే ఇక్కడి విద్యార్థులు కూడా ఇంగ్లీష్‌లోనే చదవాలని, బాలికల విద్యకు ఇబ్బంది కలగకూడదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంథని ప్రాంతానికి పెద్దఎత్తున కెజిబివి పాఠశాలలు, మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారం ప్రతి రోజు ఏదో ఒక పుస్తకం ఖచ్చితంగా చదవాలని, చదివిన చదువు తప్పక ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలో ఒక్కరు చదువుకున్న వారు మాత్రమే కాకుండా మొత్తం గ్రామమే బాగుపడుతుందని తెలిపారు. పదో తరగతి పరీక్షలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తే పై చదువులకు ఆసక్తి చూపుతారని అన్నారు. కెజిబివిలో 10 వతరగతి విద్యార్థులకు టి ఫైబర్ ద్వారా ఏ.ఐ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగి మీ గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలి.మీ గ్రామానికి ,మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువులను గౌరవించి మంచి చదివితే మంచి ఆలోచనతో మీ భవిష్యత్తును మీరే తీర్చిదిద్దుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సబ్ కలెక్టర్ మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణాలల్లో నాణ్యత పాటించాలి

గ్రామపంచాయతీ మరియు అంగన్వాడీ భవనాల నిర్మాణంలో ఎలాంటి అవకతవకాలు లేకుండా నాణ్యతగా పాటించాలని పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం మహా ముత్తారం మండలం బోర్లగూడెంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్ వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.




# సొంతింటి కలపై నిర్వహించిన అభిప్రాయ సేకరణ ఓట్ల లెక్కింపు

**శ్రీరాంపూర్ (జనంసాక్షి) :** సింగరేణి కార్మికుల సొంత ఇంటికలపై సెప్టెంబర్ 11,12వ తేదీలో ఏరియా గనుల దగ్గర సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటీయూ) సంఘం నిర్వహించిన కార్మికుల అభిప్రాయ సేకరణ ఓట్లను శుక్రవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్-నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల సొంతింటి కల కోసం గత మూడు సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ పోరాటం చేస్తున్నదని,అన్ని ఏరియాలా జిఎంల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు.కార్మికులందరినీ ఏకం చేయడం కోసం సెప్టెంబర్ 11,12 తేదీలలో ఓటింగ్ ద్వారా అభిప్రాయం తెలపాలని బ్యాలెట్ బాక్స్ లను ఏర్పాటు చేయడమైనదని,కార్మికులందరూ యూనియన్లకు అతీతంగా ఓటింగ్ ద్వారా తమ అభిప్రాయలను తెలిపారని పేర్కొన్నారు.బ్యాలెట్ బాక్స్ లను తెరిచి ఓట్లను లెక్కించగా 4543 మంది సొంతిల్లు కావాలని,31 మంది క్వార్టర్ కావాలని ఓట్లు వేయడం జరిగిందన్నారు.కొన్ని కార్మిక సంఘాలు ఆటంకాలు కలిగించినప్పటికి అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.దాదాపు 75శాతం కార్మికులు ఓటింగ్ లో పాల్గొని విజయవంతం చేశారని,ఓటింగ్లో పాల్గొన్న కార్మికులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్మికులు ఇచ్చిన స్ఫూర్తితో భవిష్యత్తులో సొంతిల్లు సాధించే వరకు సిఐటియు పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ గుల్ల బాలాజీ,బ్రాంచ్ నాయకులు వెంగళ శ్రీనివాస్,తోడే సుధాకర్,పెరుక సదానందం,శ్రీధర్,సాయిల్ల శ్రీనివాస్,ఇత్తినేని వెంకటేష్,కేసిపెద్ది శ్రీనివాస్,కిషన్ రెడ్డి,శ్రీపతి బానేష్,నవీన్,వెంకట్ రెడ్డి,డివైఎఫ్ఐ నాయకులు మీడివెల్లి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర సందర్భంగా నష్టపోతున్న రైతులు

- ప్రతి ఎకరానికి 50వేల రూపాయలు అందించాలి
- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జీ బడే నాగజ్యోతి




**ములుగు ప్రతినిధి/మేడారం, సెప్టెంబర్ 12(జనంసాక్షి) :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారక్క మహా జాతర ప్రతీ రెండేళ్ళకొకసారి మేడారం మహా జాతర సందర్భంగా పంట నష్టపోతున్న భూములకు యాభై(50) వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.

మేడారం జాతర పంట నష్టపరిహార సాధన సమితి ఆధ్వర్యంలో ఆలం కృష్ణార్జున్ అధ్యక్షతన జరిగిన రైతుల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిలుగా, బిఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతీ, బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, సిపిఎం రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మ వెంకటరెడ్డి, ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ హాజరు అయ్యారు.

సందర్భంగా బడే నాగజ్యోతి గారు మాట్లాడుతూ, మేడారం జాతర సందర్భంగా రెండవ పంట నష్టపోతున్న మేడారం, ఊరట్టం, నార్లాపూర్, వెంగళపూర్ రైతులు మేడారం జాతర పంట నష్ట పరిహార సాధన సమితి అనే సంస్థను ఏర్పాటు చేసుకొని పంట నష్టపోతున్న ప్రతీ ఎకరానికి 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలి అని చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. పంట నష్టపరిహారానికి సంబంధించిన ప్రభుత్వ జిఓ ఇచ్చేంత వరకు రైతులు ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే మేడారం ప్రాంత రైతుల ప్రధాన సమస్య అయినటువంటి కరకట్టను ఎత్తు పెంచాలని, తూముల వాగు పై కరకట్ట నిర్మించాలని డిమాండ్ చేశారు. రైతులు పంట నష్టపరిహారం సాధించే వరకు రైతుల వెన్నంటే ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు: గొంది శ్రీధర్, చిడం బాబురావు, గడ్డం అరుణ, సిద్ధబోయిన శివరాజ్, కమిటి ఉపాధ్యాక్షులు జంగా హనుమంత రెడ్డి, భుక్య శ్రీను, అల్లెం కిరణ్, గొంది రమేష్, మొక్క నరేందర్, ప్రధాన కార్యదర్శులు చర్ప చంద్రశేఖర్, ముర్తేష్, సతీష్, సంకె ప్రణయ్, బీజేపీ నాయకులు బజార్ శ్యామ్ ప్రసాద్, గూగులోత్ స్వరూప, పళ్ళ బుచ్చయ్య, జవహర్, కృష్ణాకర్ రావు, తాళ్ళపల్లి లక్ష్మణ్ గౌడ్, మాదిరి శ్రీకాంత్, సిపిఎం జిల్లా నాయకులు ఆలేం అశోక్, మహిళా అధ్యక్షురాలు సరోజన, ప్రధాన కార్యదర్శి కొప్పుల బతుకమ్మ పాటు 500 మంది రైతులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో నకిలీ సిగరేట్ల దందా..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నకిలీ సిగరేట్ల దందా గుట్టుగా సాగుతుంది. కొంతమంది వ్యక్తులు నకిలీ సిగరేట్లను తయారు చేసి అడ్డదారుల్లో వ్యాపారం చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. దీనిపై కన్నేసిన పోలీసులు నకిలీ సిగరేట్లు విక్రయిస్తున్న వ్యక్తులను చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. భూపాలపల్లిలో నకిలీ సిగరెట్ల విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు మాటువేసి అమ్ముతున్న వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద గల గోల్డ్ ఫ్లేక్ కింగ్స్, లైట్స్ కింగ్స్ బ్రాండ్లకు చెందిన ఒక లక్ష 57 వేల ఇరవై రూపాయల విలువ గల నకిలీ సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ సిగరెట్ల విక్రయాలకు పాల్పడిన భూపాలపల్లికి చెందిన కొమురవెల్లి దినేష్, గోదావరిఖనికి చెందిన వేణుప్రసాద్ లను పట్టుకుని అరెస్టు చేసినట్లు సీఐ డి.నరేష్ కుమార్ తెలిపారు. దీనిపై పూర్తి విచారణ జరిపి, నకిలీ సిగరెట్ల తయారీలో భాగమైన మరికొంత మంది వ్యక్తులను కూడా పట్టుకుని తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఐ తెలిపారు.



# ఈవీఎంల గోదామును తనిఖీ చేసిన కలెక్టర్..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని వివి ప్యాట్, ఈవీఎంల గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరచిన వివి ప్యాట్ యంత్రాలు, ఈవీఎంల భద్రత, సాంకేతిక పరమైన అంశాలను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ, సీల్ వేసిన తాళాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాముల వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, పర్యవేక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు సెలవు ప్రకటించిన కలెక్టర్



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** గురువారం జిల్లా కేంద్రంలో కురిసిన భారీ వర్షం కారణంగా కలెక్టరేట్ కార్యాలయంలోని ఏ సెక్షన్ లోగల బాల్కనీ పైకప్పు పూర్తిగా కూలిపోయిన సంగతి తెలిసిందే. దీంతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు శుక్రవారం సెలవు ప్రకటించారు. కలెక్టరేట్ ప్రధాన గేట్ లోపలికి ఉద్యోగులు ఎవ్వరూ వెళ్లకుండా తాళం వేసి ఉంచారు. దీంతో ఉద్యోగులు ఇంటికే పరిమితం అయ్యారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

- 2 రోజుల్లో 1000 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ
- సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** రైతులు యూరియా ఎరువుల కోసం ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మరో 2 రోజుల్లో సిర్పూర్ నియోజవర్గానికి 1000 మెట్రి టన్నుల యూరియా వస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. శుక్రవారం మంచిర్యాల్ జిల్లా కేంద్రంలో గల రైల్వే స్టేషన్లో యూరియా వ్యాగిన్లు వచ్చిన సందర్భంగా మార్క్ ఫెడ్ ఉన్నత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. మంచిర్యాల నుంచి 300 మెట్రిక్ టన్నులు యూరియా సిర్పూర్ నియోజవర్గానికి ఇచ్చేందుకు అధికారులు ఒప్పుకున్నట్లు తెలిపారు. అలాగే ఆదిలాబాద్ నుండి మరో 700 మెట్రిక్ టన్నుల యూరియా ఇచ్చేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ గోపి ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. సిర్పూర్ నియోజకవర్గం లో రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల సమస్యపై జిల్లా కలెక్టర్ వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తో మాట్లాడి ఒప్పించినట్లు ఎమ్మెల్యే వివరించారు. గతంలో సిర్పూర్ నియోజకవర్గానికి యూరియా బస్తాలు వచ్చినప్పటికీ కొంతమంది అధికారుల, దళారుల వల్ల బ్లాక్ మార్కెట్కు యూరియా తరలిపోయి, అసలైన రైతులకు దక్కకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిర్పూర్ నియోజకవర్గం లోని కొత్తపేట సహకార సంఘం (కాగజ్నగర్), జంబుగా రైతు వేదిక, సిర్పూర్, బెజ్జూర్, దేహగాం సహకార సంఘాలతో పాటు గురుడు పేట రైతు వేదిక, బాలాజీ అనుకోడ రైతు వేదిక, గిరవెల్లి రైతు వేదిక, లోన వెల్లి రైతు వేదికలు తదితర సహకార సంఘాలు, రైతు వేదికల ద్వారా రైతులకు రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే హరీష్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు వెంట బిజెపి నాయకులు చప్పిడి సంజీవ్, ఎల్కారి బావాజీ, పర్ష బందు, రవితేజ గౌడ్, హరీష్ గౌడ్ ఉన్నారు.

# గంజాయ్ మహమ్మారిని జిల్లా నుంచి తరిమేస్తాం

- 627 గంజాయి మొక్కల స్వాధీనం
- బహిరంగ మార్కెట్లో విలువ 62.7 లక్షల పైనే..
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లాలో గంజాయి మహమ్మారిని కనుమరుగు చేస్తామని అదేవిధంగా జిల్లాలో గంజాయి పండించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. శుక్రవారం మధ్యాహ్నం గుడి హత్నూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం స్థానిక గుడిహత్నూర్ మండలం తోషం గ్రామ శివారులో తోషం గ్రామంలో కొంత మంది నిందితులు తమ పంటచేళ్లలో 627 2-3 ఫీట్ ల ఎత్తులో ఉన్న గంజాయి మొక్కలను పండిస్తుండగా సిసిఎస్ మరియు ఇచ్చోడ సర్కిల్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో గంజాయి పండించడం జరిగిందని, వీరిపై గంజాయి చట్టం ఎన్ డి పి ఎస్ ప్రకారం గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పెడచెవిన పెడుతూ ఇలాంటి గంజాయి మొక్కల పెంపకం చేస్తున్న వారిపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. వీరికి ప్రభుత్వం పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో మొదటి నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని మిగిలిన ఇద్దరిని పట్టుకోవడంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి అన్వేషించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి యువత భవిష్యత్తును, జీవితాలను నాశనం చేస్తుందని, గంజాయి వల్ల కలుగు అనర్థాలు ఎన్నో ఉన్నాయని, గంజాయ్ సేవించడం, వర్తకం చేయడం, రవాణా చేయడం, పండించడం లాంటివి చేయకూడదని, ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు. పట్టుకున్న గంజాయి మొక్కల విలువ దాదాపు బహిరంగ మార్కెట్లో 62 లక్షల 70 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఒక్కొక్క మొక్క పదివేల చొప్పున బహిరంగ మార్కెట్లో ధర పలుకుతుందని, గంజాయి పండించడం పట్ల, మాదకద్రవ్యాల పట్ల జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తతతో ఉంటూ గంజాయిని జిల్లా నుండి తరిమి వేయడం లక్ష్యంగా విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. గంజాయి పై ఎలాంటి సమాచారం ఉన్న 8712659973 నంబర్ కి వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని సమాచారం జిల్లా ఎస్పీ గారికి నేరుగా అందించబడుతుందని తెలిపారు. గంజాయి పై సమాచారం అందించిన వారికి ప్రత్యేకంగా రివార్డులను అందజేయడం జరుగుతుందని సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఇప్పటివరకు ఈ సంవత్సరం జిల్లాలో 120 గంజాయి కేసులు నమోదు కాగా అందులో 40 కిలోల వరకు ఎండు గంజాయి, 600 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నట్లు, ఈ కేసులలో 240 మంది వరకు నిందితులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపిఎస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, ఇచ్చోడా సీఐ బండారి రాజు, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించేలా కార్యాచరణ రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో కనీసం 70 శాతం మార్కులు వచ్చే విధంగా టీచర్లు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూల్స్, వెల్ఫేర్ కళాశాలలు,కేజీబివిల ప్రిన్సిపాల్స్‌తో ఇంటర్మీడియట్ మొదటి, రెండు సంవత్సరాల అకాడమిక్ సంబంధించి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలల మీద నమ్మకంతో విద్యార్థులు వస్తున్నారని, వారికి అర్థమయ్యేలా బోధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకునేలా అందరం కలిసి వారిని తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల హాజరుశాతం చాలా తక్కువగా ఉంటుందని ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు టీచర్ వారితో మాట్లాడాలని వారి పిల్లలు ప్రతి రోజు కళాశాలకు వచ్చేలా చూడాలని 1,2వ టెస్టులకు సంబంధించి ఫలితాలు తెలియజేయాలని పేర్కొన్నారు. ఇంటి వద్ద కూడా చదివిపించాలని తల్లిదండ్రులకు సూచించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు కష్టపడితే ఏదైనా సాధిస్తారు కాబట్టి వారికి చదువుకుంటే కలిగే ప్రయోజనాలు,కెరియర్ పై మోటివేషనల్ క్లాస్‌లు తీసుకోని ప్రోత్సహించాలని సూచించారు. ఖాన్ అకాడమి, ఫిజిక్స్ వాలా లాంటి వాటిని విద్యార్థులు ఉపయోగించి పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా చూడాలని తెలిపారు.ప్రతి సోమవారం, మంగళవారం స్టాఫ్ అటెండెన్స్ 100 శాతం హాజరవ్వాలని, అత్యవసరం ఉంటే తప్ప సెలవు మంజూరు చేయకూడదని ఆదేశించారు.వచ్చే సోమవారం ప్రిన్సిపాల్స్,స్టాఫ్ తో సమావేశం నిర్వహించి ఇటీవల విద్యార్థులకి నిర్వహించిన 1,2వ టెస్ట్ లకు సంబంధించి ఫలితాలపై సమీక్ష చేయాలన్నారు.తదుపరి వార్షిక పరీక్షల నాటికి ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్టులో కనీసం 70 శాతం మార్కులు తెచ్చుకునేందుకు కార్యాచరణ లిఖిత పూర్వకంగా సంబంధిత సబ్జెక్ట్ టీచర్ నుండి నివేదిక తీసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 22న అట్టి నివేదికలపై సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా ఇంటర్ విద్యా అధికారి భాను నాయక్, జీసీడిఓ పూలన్, డిసీఓలు పద్మ, లక్ష్మి, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు



**నల్గొండ బ్యూరో, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం (15.9.2025) కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో జిల్లా అధికారులతో నిర్వహిస్తున్న సమీక్ష సందర్భంగా ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రజలు ఎవరూ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వలకు చిక్కిన పైతాన్

- సురక్షితంగా పైథాన్‌ను అడవిలో వదిలిపెట్టిన ఫారెస్ట్ అధికారులు



**పినపాక, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** చెరువు అలుగు వద్ద ఏర్పాటుచేసిన వలకు పొడవైన పైతాన్ చిక్కింది. ప్రత్యక్ష సాక్షులు, ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పినపాక చెరువు అలుగు వద్ద చెరువులో పోసిన చేప పిల్లలు బయటకు వెళ్లకుండా ఆ చెరువుకు సంబంధించిన వ్యక్తులు వలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆవలలో పొడవైన పైతాన్ చిక్కింది.

## యూరియా సకాలంలో అందించాలి



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** యూరియా సకాలంలో రైతులకు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అన్నారు.యూరియా అందించాలని కోరుతూ మండల వ్యవసాయ అధికారి ఉమా నగేష్ కు రైతు సంఘం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ...రాష్ట్రంలో యూరియా కొరత ఉండటం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు 9.2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేయాల్సి ఉండగా, ఇప్పటివరకు ఆరు లక్షల టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేసిందని తెలిపారు. సెప్టెంబర్ 30 వ తేదీ లోపు ఖరీఫ్ సీజన్ పూర్తవుతుందని,ఉన్న 18 రోజుల్లోనే ఇంకా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు తోట పెద్ద వెంకటరెడ్డి, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,దొడ్డ వెంకటప్పయ్య,మద్ది వెంకటరెడ్డి,చావా నాగేశ్వరరావు,మధు రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**దేవరకొండ, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** శివన్న గూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం పునరావాస కాలనీలో పనులు నాణ్యతతో చేపట్టాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చెప్పారు. అంతేకాక నిర్దేశించిన సమయంలో గా పనులు పూర్తి చేయాలన్నారు. శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి చింతపల్లిలో ఏర్పాటు చేస్తున్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో 11 కోట్ల 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైన్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్య పరిష్కారం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాగా శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ముంపు గ్రామాలలో నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకపల్లి, వెంకపల్లి తండాలు ఉన్నాయి. సుమారు 289 మంది నిర్వాసితులకు ప్లాట్లతో పాటు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి ఇవ్వాల్సి ఉంది. ఇందులో భాగంగా చింతపల్లి వద్ద 154 సర్వే నెంబర్‌లో సుమారు 28.22 ఎకరాల్లో పునరావా సకాలనీని నిర్మించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ముందుగా 257 మందికి మొదటి విడతన ప్లాట్లు కేటాయించగా, మరో 37 మందికిప్లాట్లు కేటాయించాల్సి ఉంది. పునరావాస పనులలో భాగంగా విద్యుత్తు ,తాగునీరు, ట్యాంకుల నిర్మాణం, హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ సెంటర్లు, బోర్ వేల్స్ ఏర్పాటు, ఇరిగేషన్ శాఖ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ డ్రైన్ల నిర్మాణం, అంతర్గత రహదారులు, అంగన్వాడి కేంద్రం,చౌక ధర దుకాణాల షాపులు, సిసి రోడ్ల నిర్మాణం వంటివి చేపట్టనున్నారు. మొదటి విడతన అంతర్గత రహదారులు, సైడ్ డ్రైన్లు,సిసి రోడ్ల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే, కలెక్టర్లు శంకుస్థాపన చేశారు.

## డెంగ్యూతో ఫార్మా డి విద్యార్థి మృతి



**కల్లూరు, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** ఖమ్మం జిల్లా కల్లూరుమండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామనికి చెందిన విద్యార్థి దుగ్గిరాల దీపిక ( 22) డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ గురువారం రాత్రి ఖమ్మం ఆస్పత్రిలో మృతి చెందింది. దుగ్గిరాల లక్ష్మీనారాయణ, విజయలక్ష్మి, దంపతుల కుమార్తె దీపిక వరంగల్ నందు ఫార్మా డీ చివరి సంవత్సరం చదువుతున్నది, జ్వరం రావడంతో వరంగల్ లో టెస్ట్ చేయగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయింది. అక్కడినుండి చంద్రుపట్ల రాగానే ఖమ్మం మమత ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఫార్మా విద్యార్థులు అధ్యాపకులు శుక్రవారం చంద్రు పట్ల గ్రామానికి వచ్చి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## ప్రజల జీవితాలతో ఆటలాడొద్దు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడొద్దని, ఆసుపత్రుల వ్యర్థాలను నిబంధనలకు అనుగుణంగా సరైన విధానంలో డిస్పోస్ చేయని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామ శివారులో శ్రీ మెడికేర్ సర్వీసెస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ వేస్టేజీని నిర్వీర్యం చేసే ప్లాంట్ ను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ప్రతి రోజు ఎన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల నుండి వ్యర్ధాలను సేకరిస్తున్నారు, వాటిని ఎలా నిర్వీర్యం చేస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు.

## కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు



**ఖమ్మం, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** రాజీవ్ స్వగృహకి సంబంధించి ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీ బిడ్ లో గెలిచిన సందర్భంగా ఈరోజు గౌరవ ఖమ్మం జిల్లా కలెక్టర్ గారిని ఉద్యోగ సంఘాల నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాజీవ్ స్వగృహ ప్లాట్స్ దక్కించుకోవడానికి ఉద్యోగ సంఘాలు చేసిన ప్రయత్నాన్ని అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లా ఉద్యోగులు ఐక్యతతో ముందుకు సాగుతూ టెండర్ ను దక్కించుకొని విజయాన్ని అందుకున్న మీరు ఈ ప్రాజెక్టును విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శవంతంగా నిలవాలని కోరారు. ఫ్లాట్స్ అందరూ వినియోగించే విధంగా వారికి దాని యొక్క ప్రాధాన్యతను వివరించినందుకు ముఖ్యంగా ఫ్లాట్స్‌కి సంబంధించిన విధి విధానాలు తెలియజేసినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టిఎన్జీఓస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు,కార్యదర్శి కొనిదెన శ్రీనివాసరావు, టిజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూరంపల్లి రాంబాబు, బి .శారద శ్రీమతి. వై. మంజుల శ్రీమతి బి నాగేంద్ర కుమారి టిఎన్జీఓస్ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ ,వెంకన్న, దుర్గా ప్రసాద్, హరికృష్ణ కోణార్, ప్రభాకరా చారి రుక్మారావు,రమేష్, దిలీప్,సాయి, ఆస్లామ్, శంకర్,మంగ పాల్గొన్నారు.

## దమ్మపేటలో గంజాయి కలకలం

- గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ ఐదుగురు వ్యక్తులు
- పరారీలో మరొక ముగ్గురు వ్యక్తులు
- పట్టుబడిన వారిలో ఎన్డిఆర్ ఫ్ కానిస్టేబుల్
- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి సతీష్ కుమార్



**దమ్మపేట, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** దమ్మపేట మండల కేంద్రంలోని పట్వారి గూడెం గ్రామ శివారులో అశ్వరావుపేట సీఐ నాగరాజు సూచనల మేరకు దమ్మపేట ఎస్సై కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బందితో పట్వారి గూడెం గ్రామ శివారు నా వాహన తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో పాల్వంచ నుంచి దమ్మపేట వైపు వస్తున్న వాహనం అనుమానాస్పద రీతిలో పోలీసులను తప్పించుకొని వెళ్లే క్రమంలో పోలీసులు చాకచక్యంగా వాహనాన్ని వెంబడించి కొద్ది దూరంలో నిలిపి వాహనాన్ని సోదా చెయ్యగా వాహనంలో పెద్ద మొత్తంలో గంజాయి ప్యాకెట్లు లభ్యమైనాయి. సుమారుగా 43 లక్షలు విలువగల 86 గంజాయి ప్యాకెట్లు స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు.గంజాయి ముఠా తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు.ఈ తనిఖీలలో దమ్మపేట పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,కానిస్టేబుల్ లక్ష్మణ్, రమేష్, వీరు, రాజేష్ పాల్గొన్నారు.

## ఐక్యమత్యంగా ఉంటూ ముందుకు వెళ్లాలి



**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ఐక్యమత్యంగా ఉంటూ అందరూ కలిసి ముందుకు వెళ్లాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సూర్యాపేట బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి సూర్యాపేట బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. అంతకు ముందు సూర్యాపేట బులియన్ అసోసియేషన్ అధ్యక్షులుగా అంతటి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మన్నెం సింహాద్రి యాదవ్, కోశాధికారిగా బుర్లె మధుసూదన్, గౌరవ అధ్యక్షులుగా గుణగంటి రాములు, అంతటి రాములు, ముఖ్య సలహాదారులుగా అంతటి కృష్ణ, బోనగిరి పవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా గుండా ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తుంది



**ఆర్మూర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన ప్రగతిని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలు,లబ్ధిపై ప్రజలకు వివరించడంలో జవాబుదారీగా పనిచేస్తుందని పశు సంవర్ధక, క్రీడ, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆర్మూర్ పట్టణంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సి కన్వెన్షన్ హాల్ లో మీడియా సమావేశం నిర్వహించి శుక్రవారం మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు కామారెడ్డిలో నిర్వహించే బీసీ డిక్లరేషన్ సభ వాయిదా పడిందని, వాతావరణ మార్పులను బట్టి 16, 17, 18 తేదీలలో బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్రలోని విషయాలే కాంగ్రెస్ మేనిఫెస్టోగా రూపొందిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బల్మూరి వెంకట్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లారెడ్డి రాంరెడ్డి,రమేష్ యాదవ్,రాజీవ్ రెడ్డి, తహర్ బిన్ అహ్మద్, మారా చంద్రమోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి



**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ఆర్మడ్ రిజర్వ్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న కె.వీరబాబు, కె.మహేష్, బి.జానయ్య హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు.శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం జిల్లా ఎస్పీ నరసింహ ప్రమోషన్ పొందిన ముగ్గురికి ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు రవీందర్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరసింహచారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, ఆర్ఎస్ఐలు సురేష్,అశోక్, అశోక్, అన్వర్, సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రజెండా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే సురవరంకు ఇచ్చే నిజమైన నివాళి

- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**భువనగిరి, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** ఎర్రజెండా ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ పార్లమెంటు సభ్యులు అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ జరిగింది. జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఎంపి, ఎమ్మెల్యేలు బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాలకు ఎరుపంటే భయం పట్టుకుందని అన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమాల పుట్టినిల్లు కమ్యూనిస్టు పార్టీ కి జాతీయ ప్రధాన కార్యదర్శిగా సారథ్యం వహించిన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొని ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయుడుగా ఉంటారని అన్నారు. దేశంలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించిన పోరాట యోధుడిగా, విశాలాంధ్ర విజ్ఞాన సమితికి అధ్యక్షుడిగా, పార్లమెంటు సభ్యులుగా ప్రజల కొరకు తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడు అని కొనియాడారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యేల్ మాట్లాడుతూ ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు ఎర్రజెండాను ఏమి చేయలేరని అన్నారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత పార్లమెంటు తరఫున యూఎన్ ఓ సమావేశాలకు సువరం సుధాకర్ రెడ్డి హాజరవ్వడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ జనార్ధన్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు తదితరులు ప్రసంగించారు.

## బాలలకు చట్టాలు, బాధ్యతలు, ప్రవర్తనపై అవగాహన



**ఆత్మకూరు (ఎస్), సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ఆత్మకూరు ఎస్‌లోని జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాల రక్ష భవన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం “బాలలకు చట్టాలు బాధ్యతలు, వారి ప్రవర్తన” అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారి షేక్ మీరా మాట్లాడుతూ విద్యార్థి దశలో ఆలోచన విధానం మార్పు రావాలని, ప్రతి ఒక్కరూ లక్ష్యంతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చే విధంగా చదువుకుని సమాజానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలని విద్యార్థులను కోరారు. పిల్లల అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ, పిల్లలకు స్నేహితుడిలా సహాయం చేసే చైల్డ్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నంబర్ గురించి వివరించారు. బాల్యవివాహాలు, బాల కార్మికత్వం, బాలికలపై వేధింపులు మరియు ఇతర సమస్యలు ఉంటే వెంటనే 1098కు కాల్ చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థి దశలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తుకు పునాదుల్లా ఉంటాయని, మంచి స్నేహాలు పెంచుకోవాలని, చెడు స్నేహాలను దూరంగా ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయుల పట్ల గౌరవం, తల్లిదండ్రుల పట్ల విధేయత చూపాలని, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జె. వెంకటేశ్వర్లు, అధ్యాపక బృందం, బాల రక్ష భవన్ అధికారులు షేక్ మీరా, శ్రీ లక్ష్మి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## పీయూసీ లేకుంటే.. పెట్రోల్ లేదు!

• కొత్త రూల్‌కు శ్రీకారం.

**ముంబై,జనంసాక్షి:** ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 'నో హెల్మెట్, నో ఫ్యూయెల్' విధానాన్ని గత నెలలో అమలు చేసింది. ఇప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వం 'నో పీయూసీ, నో ఫ్యూయెల్' విధానానికి శ్రీకారం చుట్టింది. పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుంటే.. వాహనాలకు ఇంధనం నింపకూడదని కఠిన ఆంక్షలు పెట్టింది. భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణాన్ని అందించడానికి, ప్రస్తుత తరం కొన్ని నియమాలను పాటించాల్సిన అవసరం ఉంది. కాలుష్యాన్ని నియంత్రించే ప్రయత్నాలను బలహీనపరిచే అక్రమ పీయూసీ సర్టిఫికెట్లను ఆపాల్సిన అవసరాన్ని గురించి మహారాష్ట్ర రవాణా మంత్రి 'ప్రతాప్ సర్నాయక్' తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ఈ కొత్త విధానం ప్రకారం.. ప్రతి వెహికల్ రిజిస్ట్రేషన్ నెంబర్‌ను పెట్రోల్ పంపులలోని సీసీటీవీ కెమెరాల ద్వారా స్కాన్ చేసి, దాని పీయూసీ సర్టిఫికేట్ చెల్లుబాటును ధృవీకరిస్తారు. చెల్లుబాటు అయ్యే సర్టిఫికేట్ లేకుండా దొరికిన వాహనాలకు ఇంధనం నింపరు. అంతే కాకుండా ఈ పీయూసీ సర్టిఫికేట్‌లను అక్కడిక్కడే జారీ చేయ డానికి కూడా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. అక్రమ సర్టిఫికెట్ జారీ చేసే ముఠాలను లక్ష్యంగా చేసుకుని రవాణా శాఖ ఈ ప్రచారం ప్రారంభిం చింది. భారతదేశంలో కొత్త కారు లేదా బైక్ యజమానులకు కొనుగోలు తేదీ నుంచి కనీసం ఒక సంవత్సరం పాటు పీయూసీ సర్టిఫికేట్ అవసరం లేదు. అంతే కాకుండా బీఎస్3 వాహనాలకు ఆరు నెలల పాటు చెల్లుబాటు అయ్యే పీయూసీ సర్టిఫికేట్ లభిస్తుంది. బీఎస్4, బీఎస్6 మోడళ్లకు పూర్తి సంవత్సరం పాటు చెల్లుబాటు అయ్యే సర్టిఫికేట్ జారీ చేస్తారు.

# మహానగరం మనదే..

**దేశంలో విస్తీర్ణం పరంగా హైదరాబాద్‌దే పైచేయి..**

• గ్రేటర్ విస్తీర్ణం 7,257 చదరపు కిలోమీటర్లు
• మూడు దశాబ్దాలలో 95 శాతం పెరిగిన పట్టణీకరణ
• ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్ రంగాలే పట్టణీకరణకు కారణం

**హైదరాబాద్,జనంసాక్షి:** నిజాం కాలంలో 1591లో పురుడు పోసుకున్న హైదరాబాద్ నగరం అభివృద్ధి ప్రస్థానం నేడు శరవేగంగా సాగుతోంది. తాజాగా ఫ్యూచర్ సిటీ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. 1998లో ఐటీ రాకతో హైదరాబాద్ వేగం మరింత పుంజుకుంది. అప్పటివరకు హైదరాబాద్, సికింద్రాబాద్‌లకే పరిమితమైన అభివృద్ధి సైబరాబాద్‌కు విస్తరించింది. అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్‌రోడ్డు, మెట్రోల ఏర్పాటుతో నగర రూపురేఖలే మారిపోయాయి. అంతర్జాతీయ మౌలిక వసతులు, నైపుణ్య కార్మికుల లభ్యత, తక్కువ జీవన వ్యయం, కాస్మోపాలిటన్ కల్చర్, ప్రోత్సాహకర ప్రభుత్వ విధానాలతో ప్రపంచ దిగ్గజసంస్థలు నగరంలో కొలువుదీరాయి. అయితే గ్రేటర్‌పై ఒత్తిడి పెరగడంతో దానికి అనుబంధంగా నాలుగో నగరం అనివార్యమైపోయింది. ప్రధాన నగరంలో రద్దీని తగ్గించడంతోపాటు భవిష్యత్తు అవసరాల కోసం ఫ్యూచర్ సిటీ ఏర్పాటు తప్పనిసరైంది. ప్రపంచంలో కోటి జనాభా ఉన్న 37 మెగా నగరాల్లో ఆరు ఇండియాలోనే ఉన్నాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా నగరాలు కేవలం జనాభా సెంటర్లు మాత్రమే కాదు. ప్రధాన ఆర్థిక, ఉద్యోగ కేంద్రాలు కూడా. 146 కోట్ల జనాభా ఉన్న మనదేశంలో దాదాపు 37 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. 2050



నాటికి ఇది 53 శాతానికి, 87.6 కోట్ల జనాభాకు చేరుతుందని అంచనా. మన మెట్రో నగరాలు ప్రపంచ నగరాలతో పోటీ పడుతున్నాయి. విధానపరమైన మార్పులు, స్థిరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రపంచీకరణ, శ్రామిక జనాభా పెరుగుదల వంటివి నగరాల అభివృద్ధి, విస్తరణకు ప్రధాన కారణాలు. ప్రపంచవ్యాప్తంగా నగరాలు ఆర్థిక వృద్ధికి ఇంజిన్లు అని చెప్పవచ్చు. ప్రపంచ జీడీపీలో 80 శాతం కంటే ఎక్కువ వాటా నగరాలదే. ఉత్పాదకత, ఆవిష్కరణ, ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక అభివృద్ధిని సాధించడంలో నగరాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. దేశంలోని 8 ప్రధాన నగరాలు 4,308 చ.కి.మీ. మేర విస్తరించి ఉన్నాయి. 1995 నుంచి 2025 మధ్య కాలంలో ఈ నగరాలు ఏకంగా 2,136 చ.కి.మీ. విస్తరించాయి. గత మూడు దశాబ్దాల్లో విస్తీర్ణాలు 98 శాతం పెరిగాయి. ఇందులో అత్యధిక విస్తీర్ణం హైదరాబాద్‌దే. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ 7,257 చదరపు కిలోమీటర్లు మేర విస్తరించి ఉంది. 1990 చివర్లో హైదరాబాద్‌లో ఫార్మాతోపాటు ఐటీ, ఐటీఈఎస్ రంగం జోరందుకుంది. దీంతో 2000 సంవత్సరాంతంలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ అప్‌గ్రేడ్ అయ్యాయి. 2008లో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో ప్రపంచ ప్రయాణికులు, కార్గో సేవలతో వృద్ధి రెండింతలైంది. అదే సమయంలో ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనతో నగరం పశ్చిమ ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న ఐటీ కారిడార్‌ను విమానాశ్రయానికి అనుసంధానించింది. దీంతో హైదరాబాద్ ముఖచిత్రమే మారిపోయింది. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, నైపుణ్య కార్మికులకు నగరం వేదికైంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అమలు చేసిన వ్యాపార అనుకూల విధానాలతో ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా హైదరాబాద్ స్థానం మరింత బలోపేతమైంది. ఔటర్,

## విన్‌ఫాస్ట్ ఇండియా నుంచి వీఎఫ్6, వీఎఫ్7 ప్రీమియం ఎలక్ట్రిక్ వాహనాలు


• హైదరాబాద్‌లో మొదటి ఎలక్ట్రిక్ షోరూమ్‌లు ప్రారంభం
• 468 - 520 కిలోమీటర్ల రేంజ్, పదేళ్ళ బ్యాటరీ వారంటీతో..




హైదరాబాద్(జనంసాక్షి): విన్‌ఫాస్ట్ ఇండియా మొదటి ఎలక్ట్రిక్ షోరూమ్‌లను నానేష్ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ప్రారంభించారు. ప్రీమియమ్ ఎలక్ట్రిక్ ఎస్ యూ వీలు వీఎఫ్6, వీఎఫ్7ను పరిచయం చేసింది. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విన్‌ఫాస్ట్ ఇండియా డిప్యూటీ సీఈఓ అరుణోదయ్ దాస్ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధ డిజైన్ స్టూడియోలైన పినిన్‌ఫరినా, టొరినో డిజైన్ రూపొం దించిన ప్రీమియమ్ ఎలక్ట్రిక్ ఎస్ యూ వీలు వీఎఫ్6, వీఎఫ్7ను పరిచయం చేశామన్నారు. వీటిని ఒక్కసారి ఛార్జ్ చేస్తే 468 నుంచి 520 కిలోమీటర్ల డ్రైవింగ్ రేంజ్ వస్తాయన్నారు. పదేళ్ల బ్యాటరీ వారంటీ కలదన్నారు. పానో రమిక్ సన్‌రూఫ్, లెవల్-2 అడాస్, 360ళీ కెమెరా, ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, లగ్జరీ ఇంటీరి యర్లు వంటి ప్రీమియం ఫీచర్లు అసాధారణ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తాయన్నారు. అదనంగా వీఎఫ్7 మోడల్ ఎఫ్ డబ్ల్యు డీ, ఏ డబ్ల్యు డీ వేరియంట్లలో లభిస్తున్నా యన్నారు. అధిక సామర్థ్యం, శక్తివంతమైన పని తీరు కోసం ఎంచుకునే సౌలభ్యం ఉందన్నారు. వీఎఫ్6 ఎక్స్-షోరూమ్ ధర రూ.16.49 లక్షల నుంచి, వీఎఫ్7 ఎక్స్-షోరూమ్ ధర రూ.20.89 లక్షల నుంచి ప్రారంభం అవుతున్నాయన్నారు. భారత మార్కెట్‌లో మరింతగా బలపడేందుకు దేశవ్యాప్తంగా ఛార్జింగ్, ఆఫ్టర్-




సేల్స్ సేవల కోసం రోడ్‌గ్రిడ్, మైటీవీఎస్, గ్లోబల్ అష్యూర్ వంటి సంస్థలతో స్ట్రాటజిక్ భాగస్వామ్యాలను ఏర్పరచుకున్నామని తెలిపారు. బ్యాటరీ రీసైక్లింగ్, సర్క్యులర్ వాల్యూ చైన్ అభివృద్ధి ద్వారా పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు కట్టుబడి ఉన్నట్లు బ్యాట్‌ఎక్స్ ఎనర్జీస్ తో భాగస్వామ్యం చేసుకున్నామన్నారు. 2025 చివరి నాటికి 27 నగరాల్లో 35 డీలర్‌షిప్‌లు, 26 వర్క్‌షాప్‌లతో విస్తరించనున్నామని తెలిపారు. తద్వారా కస్టమర్లకు చాలా సులభంగా సేవలు అందించనున్నామని చెప్పారు. తమిళనాడులోని తూత్తుకుడిలో నిర్మాణానికి




సిద్ధంగా ఉన్న కొత్త తయారీ కేంద్రం ప్రారంభంలో ఏటా 50,000 వాహనాల సామర్థ్యంతో భారత్‌లో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, బ్యాటరీ ఉత్పత్తితో పాటు ఈవీ అభివృద్ధిలో తన దీర్ఘకాల పెట్టుబడిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. భారత ఈవీ మార్కెట్ ఒక ఉత్తేజకరమైన మలుపులో ఉందన్నారు. ఎక్కువ మోడల్స్ మార్కెట్‌లోకి వస్తున్నాయన్నారు. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతున్నందున ప్రస్తుతం 2.5 నుంచి 4 శాతం మధ్య ఉన్న నాలుగు చక్రాల ఈవీల వినియోగం గణనీయంగా పెరుగుతుందన్నారు. పర్యావరణ అనుకూల పరిష్కారాలతో ఈ మార్పును ముందుకు నడిపేందుకు విన్‌ఫాస్ట్ కట్టుబడి ఉందన్నారు. సరికొత్త ఆవిష్కరణలు, పోటీ ధరలు, విజన్తో భారతదేశాన్ని చక్కటి ఆటోమోటివ్ భవిష్యత్తు వైపు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.37 | ₹ 5.39 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 1,02,000 (22 క్యారెట్లు) | ₹ 1,11,280 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 1,42,000

# ఐటీఆర్ గడువు పొడగించేనా?

• **వెల్లువెత్తుతున్న విజ్ఞప్తులు**

**ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు గడువు దగ్గరపడుతున్న నేపథ్యంలో, పన్ను నిపుణులు, పన్ను చెల్లింపుదారుల నుంచి గడువు పొడిగింపుపై డిమాండ్లు పెరుగుతున్నాయి.తాజాగా, బీజేపీకి చెందిన ఇద్దరు పార్లమెంటు సభ్యులు భర్తృహరి మహతాబ్ (కటక్), పీపీ చౌదరి (పాలీ) కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాసి గడువును పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఐటీఆర్ దాఖలుకు గడువు సెప్టెంబర్ 15న ముగియనుంది.**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఐటీఆర్-5, ఆడిట్ సంబంధిత ఫారాలతో సహా ఐటీఆర్ ఫారాలను విడుదల చేయడంలో జాప్యం జరిగింది. జూలై, ఆగస్టు నెలల్లో ఐటీఆర్ ఫారాలు అందుబాటులోకి వచ్చాయి.ఐటీఆర్ పోర్టల్లో ధ్రువీకరణ లోపాలు, అప్‌లోడ్ నెమ్మదించడం, ఫారం 26ఏఎస్, ఏఐఎస్, టీఐఎస్‌లో అసమతుల్యత వంటి సాంకేతిక లోపాలు.ఒడిశాలో వరదలతో సహా ప్రకృతి వైపరీత్యాలు, విద్యుత్తు, ఇంటర్నెట్ సదుపాయానికి



అంతరాయం కలిగించాయి. దీంతో సకాలంలో ఐటీఆర్ దాఖలు చేయడం కష్టతరం చేసింది.మరోవైపు పండుగ సీజన్ పరిమితులు.గణేష్ పూజ, దుర్గా పూజ, దసరా వంటి ప్రధాన సెలవుదినాలు సిబ్బంది లభ్యతను పరిమితం చేశాయి.ఐసీఏఐ కొత్త ఫార్మాట్ల కారణంగా ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌ల తయారీకి అదనపు సమయం అవసరమవుతోంది.

ఏకకాలంలో ఏకకాలంలో జీఎస్టీ ఫైలింగ్స్, ఐటీఆర్ ఫైలింగ్ పన్ను నిపుణుల పనిభారాన్ని పెంచుతోంది.

**ప్రతిపాదిత పొడిగింపులు**

ఐటీఆర్ (నాన్-ఆడిట్) దాఖలుకు గడువు సెప్టెంబర్ 15 వరకు ఉండగా సెప్టెంబర్ 30 వరకు పొడిగించాలని కోరుతున్నారు. ట్యాక్స్ ఆడిట్ రిపోర్ట్ గడువు సెప్టెంబర్ 30 ఉండగా అక్టోబర్ 31 వరకు, టీఏఆర్ తో ఐటీఆర్ ఫైలింగ్‌కు అక్టోబర్ 31 చివరి తేదీ కాగా నవంబర్ 30 పొడిగించాలని విజప్తి చేస్తున్నారు. ఇక ఆలస్యంగా ఐటీఆర్ దాఖలు గడువును కూడా డిసెంబర్ 31 నుంచి 2026 ఫిబ్రవరి 28 వరకు పొడిగించాలని అభ్యర్థనలు వచ్చాయి.

**విస్తృత మద్దతు**

కర్ణాటక స్టేట్ చార్టర్డ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ అడ్వకేట్స్ టాక్స్ బార్ అసోసియేషన్ ఐసీఏఐకి సంబంధించిన సెంట్రల్ ఇండియా రీజినల్ కౌన్సిల్ వంటి పన్ను నిపుణుల సంఘాలు కూడా గడువు పొడిగింపును కోరుతున్నాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ విజ్ఞప్తులను పరిశీలిస్తున్న నేపథ్యంలో, లక్షలాది మంది పన్ను చెల్లింపుదారులు, నిపుణులు అధికారిక నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సో నారోకి జైలు శిక్ష



**బ్రెజిలియా,జనంసాక్షి:** బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సో నారోకి జైలు శిక్ష పడింది. బ్రెజిల్ కోర్టు.. 27 ఏళ్ల జైలు శిక్ష విధించింది. సైనిక కుట్ర కేసులో బోల్సో నారోకి జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది.ఐదుగురు న్యాయమూర్తుల ప్యానెల్ ఈ శిక్షను ఖరారు చేసింది. 2022 ఎన్నికలలో తన ప్రత్యర్థి, వామపక్ష నాయకుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా చేతిలో ఓడిపోయిన తర్వాత కూడా అధికారాన్ని చేజిక్కించుకోవాలని కుట్ర పన్నినట్లు తేలడంతో కోర్టు శిక్ష విధించింది. కోర్టు తీర్పుపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బోల్సో నారోకు ట్రంప్ మద్దతు ప్రకటించారు.2022లో బ్రెజిల్‌లో జరిగిన ఎన్నికల్లో ఓటమి చెందిన బోల్సోనారోపై.. ఆ సమయంలో దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దురాక్రమణకు దిగిన బోల్సోనారో మద్దతుదారులు రాజధానిలోని అత్యంత కీలకమైన భవనాలపై దాడికి తెగించారు. దేశాధ్యక్షుడి అధికారిక నివాసం, కాంగ్రెస్, సుప్రీంకోర్టు ముందున్న బారికేడ్లను బద్దలుకొట్టి, భవనాల గోడలెక్కి అద్దాలు, కిటికీలు ధ్వంసం చేశారు. ఈయనతో పాటు పాటు మరో 33 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. దీనిపై సుప్రీంకోర్టు ప్యానెల్‌లో విచారణ జరిపింది. కుట్ర నిజమని తేలడంతో బ్రెజిల్ శిక్ష ఖరారు చేసింది.

## తల నరికి.. కాలితో తన్ని.. చెత్త కుప్పలో పడేసి!

ఓ మోటల్‌లో ఆమె, నిందితుడు యోర్దనిస్ కోబాస్ మార్టినెజ్ పని చేస్తున్నారు. ఓ గదిని శుభ్రం చేస్తున్న టైంలో మోటల్ మేనేజర్ చంద్రమౌళి బాబ్ నాగమ ల్లయ్య(50), కోబాస్ వద్దకు వచ్చి విరిగిపోయిన వాషింగ్ మెషీన్ వాడొద్దంటూ చెప్పాడు. అయితే..ఆ విషయాన్ని నేరుగా కోబాస్‌కు చెప్పలేకపోయాడు. భాష కాస్త ఇబ్బంది కావడంతో ఆ మహిళకు చెప్పి.. కోబాస్‌కు చెప్పమని సూచించాడు. అయితే ఈ గందరగోళంతో కోబాస్ రగిలిపోయాడు. నేరుగా తన గదికి వెళ్లి.. బ్యాగు లో ఉన్న కత్తితో వచ్చాడు.ఆ కత్తితో నాగమల్లయ్యపై దాడికి ప్రయత్నించాడు. దీంతో నాగమల్లయ్య ప్రాణాల కోసం పరుగులు తీశాడు. ఈలోపు మల్లయ్య భార్య, కొడుకు రక్షించాలని చూసినా.. వారిని కోబాస్ పక్కకు తోసేశాడు. ఆ మో టల్ ఫ్రంట్ ఆఫీస్‌లో నాగమల్లయ్యపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో నాగమల్లయ్య తల తెగిపడింది.అనంతరం ఆ తలను కాలితో తన్న డంతో అది బయటకు దొర్లుకుం టూ వెళ్లిపోయింది. ఆపై ఆ తలను చేత పట్టుకుని దగ్గ ర్లోని ఓ డస్ట్‌బిన్‌లో పడేశాడు. చేతిలో కత్తితో ఉన్న కోబా స్‌ను చూసి బయట ఉన్నవాళ్లు భయంతో దూరం జరిగా రు.ఈ ఘటనలో.. హత్యానేరం కింద కోబాస్(37)ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దారుణ ఘటనపై భారత రాయబార కార్యా లయం స్పందించింది. ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చే స్తూ.. బాధిత కుటుంబానికి సంతాపం ప్రకటించింది. నిందితుడు ప్రస్తుతం డల్లాస్ పోలీసుల కస్టడీలో ఉన్నట్లు తెలిపింది. బాధిత కుటుంబా నికి అవసరమైన సాయం అందించేదుకు సిద్ధమని ప్రకటించింది. నాగమల్లయ్య స్వస్థలం, కుటంబ నేప థ్యం తదితర వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు.. అక్కడి మీడియా ఈ ఘటనను హైలైట్ చేయకపోవ డంపై సోషల్ మీడియాలో విమర్శలు వినవస్తున్నాయి.

**నేపాల్‌లో హొటల్‌కు నిప్పు..**



## భవనంపై నుంచి దూకేసిన భారతీయ జంట

ఖాట్మండు: నేపాల్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు హింసాత్మకంగా మారి అదుపు తప్పాయి. ఆగ్రహంతో రగిలిపోయిన యువత ఏకంగా ప్రధానమంత్రి కేపీ ఓలీ అధికారిక నివాసానికే నిప్పు పెట్టిన సంగతి తెలిసిందే.ఆ దేశాన్ని చుట్టుముట్టిన నిరసనల క్రమంలో మరో విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల సమయంలో రాజధాని ఖాట్మండులోని ఓ హొటల్‌కు నిరసనకారులు నిప్పుపెట్టారు. దీంతో ఓ భారతీయ జంట.. మంటల నుంచి తప్పించుకునేందుకు నాలుగో అంతస్తు విండో నుంచి దూకారు. ఈ ఘటనలో భార్య మృతి చెందగా, భర్తకు తీవ్ర గాయాలయ్యా యి.మృతి చెందిన మహిళను డెహ్రాడూన్ చెందిన 55 ఏళ్ల రాజేష్ దేవి గోలాగా గుర్తించారు. పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించడానికి ఆమె తన భర్త రామ్‌వీర్ సింగ్ గోలాతో కలిసి ఖాట్మండుకు వెళ్లారు. రామ్‌వీర్ వృత్తిరీత్యా ట్రాన్స్‌పోర్టర్. గురువారం ఈ దంపతులు హిల్టన్ హొటల్‌లో బస చేశారు. నిరసనకారులు ఆ భవనానికి నిప్పంటించడంతో తప్పించుకునే క్రమంలో భవనం నుంచి దూకారు. మరోవైపు నేపాల్‌లో చిక్కుకుపోయిన భారతీయుల తిరుగు ప్రయాణపర్వం మొదలైంది. పలు మార్గాల్లో పలు రాష్ట్రాల ప్రజలు వెనుతిరిగి వస్తున్నా రు.కాగా, నేపాల్‌లో ఓవైపు ఉద్యమం, మరోవైపు ప్రభుత్వం కుప్పకూలడంతో శాంతిభద్రతలు కట్టుతప్పి ఖైదీలు చెలరేగిపోయారు. దేశవ్యాప్తంగా దాదాపు 25 కారాగారాల నుంచి 15 వేల మంది ఖైదీలు జైలు గదులు బద్దలుకొట్టిమరీ బయటపడ్డారు. నేరస్తుల పరారీతో అప్రమత్తమైన సైన్యం పలుచోట్ల ఖైదీలను వెంటబడిమరీ పట్టుకుంది. కొన్ని చోట్ల జైలు సిబ్బందిపై ఖైదీలు ఎదురుతిరిగారు. మాధేశ్ ప్రావిన్సులోని రామెఛాప్ జిల్లా కారాగార కేంద్రంలో గురువారం ఉదయం ఒక్కసారిగా ఖైదీలు జైలుసిబ్బందితో ఘర్షణకు దిగారు.జైలు గోడను బద్దలుకొట్టేందుకు ఖైదీలు గ్యాస్ సిలిండర్‌ను పేల్చేశారు. దీంతో ఘర్షణ మొదలైంది. పారిపోయేందుకు ప్రయత్నించిన వారిని నిలువరించేందుకు సిబ్బంది కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు ఖైదీలు మరణించారు. పలువురు గాయప డ్డారు. దీంతో సోమవారం మొదలైన హింసాత్మక ఘటనల్లో ఇప్పటిదాకా సంభవించిన మరణాల సంఖ్య గురువారానికి 34కు పెరిగింది. 1,338 మందికి పైగా గాయాలపాలయ్యారు.కల్లోల నేపాల్ నుంచి బయటపడే దురుద్దేశంతో ఇప్పటికే జైళ్ల నుంచి పారిపోయిన ఖైదీలు కొందరు ఏకంగా దేశందాటి పారిపోయేం దుకు విఫలయత్నంచేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బయిర్‌గనియా చెక్‌పోస్ట్ సమీప ప్రాంతం గుండా భారత్‌లోకి చొరబడేందుకు యత్నించిన 13 మంది నేపాల్ ఖైదీలను భారత బలగాలైన సశస్త్ర సీమా బల్(ఎస్ఎస్‌బీ) విజయవంతంగా అడ్డుకుంది. సరిహద్దు సమీపంలోని రౌతహాత్ జిల్లా కారాగార కేంద్రం నుంచి ఈ ఖైదీలు పారిపోయారని ఎస్ఎస్‌బీ గుర్తించింది.నిబంధనల ప్రకారం వారందరినీ నేపాల్ పోలీసులకు ఎస్ఎస్‌బీ సైనికులు అప్పగించారు. ఇప్పటిదాకా జైళ్ల నుంచి పారిపోయి సరిహద్దుదాకా చేరుకున్న దాదాపు 60 మంది నేపాలీ ఖైదీలు, ఒక బంగ్లాదేశ్ జాతీయుడిని అదుపులోకి తీసుకుని నేపాల్ పోలీసులకు అప్పగించామని ఎస్ఎస్‌బీ అధికారి వెల్లడించారు.

# ఆయన్ని పట్టించుకోకండి..

ట్రంప్-మోదీ మధ్యే గొడవలు పెట్టబోయాడు

**జనంసాక్షి:** టారిఫ్ వార్‌తో మొదలైన అమెరికా-భారత్ ఉద్రిక్తతలు.. ట్రంప్-మోదీ పరస్పర సోషల్ మీడియా స్నేహపూర్వక సందేశాలతో కాస్త చల్లారినట్లే కనిపిస్తోంది. ఈ తరుణంలో అమెరికా జాతీయ భద్రతా మాజీ సలహాదారు జాన్ బోల్టన్ కీలక వ్యాఖ్యలు చేశారు.వ్యక్తిగత.. సోషల్ మీడియా విమర్శలు పక్కనపెట్టి వాస్తవిక వ్యూహాత్మక చర్చలు జరగాలని ఇరు దేశాలకు సూచించారాయన. అంతేకాదు.. ట్రంప్ వాణిజ్యసలహాదారు పీటర్ నవారో వల్లే భారత్, అమెరికా మధ్య సంబంధాలు చెడిపోయే పరిస్థితులు నెలకొన్నాయని బోల్టన్ అంటున్నారు. తాజాగా భారత్‌కు చెందిన ఓ జాతీయ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన సంచలన విషయాలే వెల్లడించారు.పీటర్ నవారో అనే వ్యక్తి ట్రంప్ ప్రభుత్వంలో వాణిజ్య సలహాదారుగా ఉన్నారు. ఆయన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోదీ మధ్య గొడవను ప్రేరేపించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. నవారో అనే వ్యక్తి ఎలాంటి వారంటే.. ఒక గదిలో ఆయన్ని మాత్రమే ఉంచండి. ఓ గంట తర్వాత వచ్చి చూడండి. ఆయనతో ఆయనే గొడవ పడుతుంటాడు.. అలాంటి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తికి అంతగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదన్నది నా అభిప్రాయం. అయితే..భారత్‌పై నవారో చేస్తున్న ఆరోపణలు తీవ్రతతో కూడుకున్నవే అయినప్పటికీ.. ప్రాధాన్యత లేని అంశంగా ఇరు దేశాలు భావించాలి. అసలు వాణిజ్య చర్చలు ప్రామాణిక ప్రతినిధుల మధ్య జరగాలి. అలాగే.. భారత్ సోషల్ మీడియా తరఫున బెదిరింపులు, గందరగోళం లాంటివి లేకుండా ఉంటే మరీ మంచిది. అప్పుడే.. రెండు దేశాల మధ్య సానుకూల వాతావరణంలో ఒప్పందానికి అవకాశం ఉంటుంది.అలాగని ఈ సమస్యలు తేలికగా.. త్వరగా పరిష్కారమవుతాయన్నది నేను అనుకోవడం లేదు. కానీ రెండు పక్షాల్లోనూ మంచి నమ్మకం ఉంటుందని.. అదే మార్గం ద్వారా పరిష్కారం సాధ్యమవుతుంది అని భావిస్తున్నాను. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంతర్జాతీయ సంబంధాలను తన వ్యక్తిగత సంబంధాలతో పోల్చుకుంటారు. ఉదాహరణకు.. ట్రంప్ మోదీ మధ్య మంచి సంబంధం ఉంటే.. ఆయన దృష్టిలో భారత్-అమెరికా మధ్య సత్సంబంధాలు ఉన్నట్లే అని బోల్టన్ చెప్పారు. కాబట్టి ఇరు దేశాధినేతల మధ్య ప్రజాస్వామ్యానికి హాని కలిగించే గొడవలు కాకుండా.. నిజమైన వ్యూహాత్మక చర్చలు జరగాలని బోల్టన్ ఆశించారు.ఇదిలా ఉంటే.. భారత ఉత్పత్తుల దిగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ టారిఫ్‌లను కొందరు అమెరికా విశ్లేషకులు తప్పుపట్టగా.. పీటర్ నవారో, బెసెంట్ వంటి వారు మాత్రం భారత్‌ను ఉద్దేశిస్తూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని నవారో ఇటీవల చేసిన వ్యాఖ్యలను భారత్ ఖండించింది. ఆయన మాటలు తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.అయినప్పటికీ రష్యాతో భారత్ కొనసాగిస్తున్న విధానాలపై ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో పదే పదే నోరుపారేసుకుంటున్నారు. భారత్‌ను టారిఫ్ మహారాజా అని పిలుస్తూ.. రష్యా చమురు కొనుగోలుపై బ్లడ్ మనీ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది : రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంద ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడలో 5 వార్డు మహాలక్ష్మి విధి,నాంపల్లి, బొజ్జపల్లిలో పలు కుల సంఘ, మహిళ సంఘా భవనాల నిర్మాణనికి స్పెషల్ డేవలెప్మెంట్ ఫండ్స్ నుండి మంజూరు కాబడిన ప్రొసీడింగ్ పత్రాలను ప్రభుత్వ విప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతూ ముందుకు పోతున్నమన్నారు.ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామన్నారు. వేములవాడ లోని స్వజ్జల ధార మంచినీటి బావి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిలో హిందూ స్మశాన వాటిక నిర్మాణం చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరడంతో మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి స్థల సేకరణ చేపడితే మరో స్మశాన వాటిక ఏర్పాటు చేద్దామని తెలిపారు.

**ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ.**

ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ అన్నారు. బొజ్జపల్లి బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఈ తెప్ప నిర్మాణం ముఖ్యమైన భాగంగా మారనుందన్నారు. స్థానిక ప్రజల,మహిళలల ఆవశ్యకతలను దృష్టిలో ఉంచుకొని బతుకమ్మ తెప్ప నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్,పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్, కాంగ్రెస్ నాయకులు కూరగాయల కొమురయ్య, తోట రాజు, కోలకాని రాజు,చిలుక రమేష్, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్,కొక్కుల రాజు,పీర్ మహ్మద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



పేషంట్ , వారి తల్లిదండ్రులతో డాక్టర్లు



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న రెనే హాస్పిటల్ చైర్మన్ డా. బంగారి స్వామి

# చిట్టి గుండెకు “రెనే” గట్టి అండ

- కరీంనగర్ ఆసుపత్రిలో అధునాతనమైన శస్త్ర చికిత్స
- అక్టోబర్ నుంచి రోబోటిక్ టెక్నాలజీ ద్వారా కీలుమార్పిడి
- రెనే గ్రూపు ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** కేవలం మెట్రోపాలిటన్ పట్టణాలకు మాత్రమే పరిమితమైన (మిక్స్) మినిమల్లీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ శుక్రవారం రోజు స్థానిక రెనే హాస్పిటల్ లో సీనియర్ రోబోటిక్, మిక్స్ కార్డియోథొరసిక్ సర్జన్ డా.రవికుమార్ విజయవంతంగా పూర్తిచేశారు. డా.రవికుమార్ మాట్లాడుతూ.. అతి చిన్న కోత ద్వారా గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయడం దీని ప్రత్యేకత అన్నారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకి చెందిన అజయ్ కుమార్ అనే 15 సంవత్సరాల బాలుడు పుట్టుకతోనే గుండెలో రంధ్రం కలిగి ఉండడం వల్ల గత 15 సంవత్సరాలుగా ఆయాసం రావడం, ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ రావడం, గుండెదడ, బరువైన పనులు చేయలేకపోవడం ఇలాంటి సమస్యల తో బాధపడ్డాడు. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ గుండె ఆపరేషన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా చేశారు. ఈ ఆపరేషన్ జరిగిన కేవలం మూడు రోజుల్లోనే పేషెంట్ తన బాధ నుండి పూర్తిగా కోలుకొని గతంలో ఉన్న సమస్యలన్నీ తీరిపోవడంతో ఆ కుటుంబం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్స్ అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి మాట్లాడుతూ.. కరీంనగర్ స్థాయిలోనే ఇంత అధునాతనమైన శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని, ఇలాంటి అధునాతనమైన ఆపరేషన్ చేయాలంటే అత్యధిక సదుపాయాలతో కూడిన హాస్పిటల్ తో పాటు ఎంతో అనుభవం కలిగిన రోబోటిక్ , మిక్స్ కార్డియోథొరసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్ లాంటి వైద్యులు ఉండడం అనేది అవసరం అన్నారు. నేడు వైద్యం అనేది ఎఐ టెక్నాలజీ ద్వారా ఎంతో పురోగతి సాధించడం జరుగుతోందని, ఎక్కడో విదేశాల్లో ఉండి కేవలం టెక్నాలజీ ద్వారా ఈ దేశంలో ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఆపరేషన్లు మన ప్రాతంలో చేయాలనే ఒక విజన్ తో రెనే హాస్పిటల్ ముందుకు వెళ్తూ, సామాన్యులకు కూడా అధునాతన వైద్యం అందించాలని మా హాస్పిటల్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తెలంగాణలో మొట్టమొదటిసారిగా (హైదరాబాద్ మినహా) రోబోటిక్ టెక్నాలజీ ద్వారా కీలుమార్పిడి శస్త్రచికిత్స విధానాన్ని వచ్చే అక్టోబర్ చివరి వారంలో కరీంనగర్ రెనే హాస్పిటల్ లో ప్రారంభించనున్నట్లు, దీనికోసం గత రెండు నెలలుగా శిక్షణ పొందుతున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో వచ్చే ప్రతి అధునాతనమైన వైద్య విధానాన్ని తీసుకువచ్చేందుకు మేము ఎప్పుడూ ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.దినకర్ తాటిమట్ల, పిల్లల గుండె వైద్య నిపుణులు డా.రాజా విజయేందర్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌సి డియక్స్ నుంచి పసుపును తొలగించాలి

**జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిని కోరిన పసుపు వ్యాపారులు**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12,(జనం సాక్షి) :** ఎన్ సి డిఎక్స్ ఆన్లైన్ ట్రేడింగ్ పసుపు పంట క్రయా విక్రయాలను తొలగించాలని కోరుతు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ని శుక్రవారం నిజామాబాద్ కార్యలయం లో హింగోలి, నాందేడ్, నిజామాబాద్, మెట్‌పల్లి పసుపు వ్యాపారులు కలిసి ఆన్లైన్ ట్రేడింగ్ తదితర అంశాలపై జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డికి విన్నవించారు. పసుపు విక్రయాలు ఎన్‌సిడి యక్స్ చెప్పట్టడంతో రైతులకు, వ్యాపారులకు ధరలు రావడంలేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోలవని కోరారు. అంతకు ముందు చైర్మన్ గంగా రెడ్డిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చ అందించారు.

ఈ కార్యక్రమంలో పసుపు వ్యాపారులు జె పీ లడ్డా, జింతు, సందేపేజైన్, సుధాకర్,ఆరె రమేష్, బైరి జగన్, రాజోజు బ్రహ్మయ్య, నిజామాబాద్ ట్రేడర్ గంప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా కాన్సుల్ జనరల్ గౌరవార్థం విందు



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** స్నేహం, సాంస్కృతిక సామరస్యం, దౌత్య సాన్నిహిత్యాన్ని ప్రతిబింబించేలా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో అమెరికా కాన్సుల్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన లారా విలియమ్స్ కు విందు ఇచ్చారు. ఈ విందు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, తెలంగాణ, భారతదేశం సంబంధాలు మరింత బలపరచడం, ఆర్థిక సహకారం, సాంస్కృతిక మార్పిడి, అభివృద్ధి వంటి కీలక రంగాల్లో చర్చలకు వేదికగా నిలిచింది. ఈ విందులో సంప్రదాయ మొఘలాయి వంటకాలు, మధ్య ఆసియాకు చెందిన ప్రత్యేక వంటకాలతో సమతుల్యంగా మెనూ రూపొందించారు. ఇది హైదరాబాద్ అంతర్జాతీయంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా తన స్థానాన్ని ప్రతిబింబించింది. భిన్న సంస్కృతులు, సమాజాలు, దౌత్య, వ్యాపార ప్రపంచానికి చెందిన నెట్‌వర్క్‌లను ఒకచోట చేర్చే నగరంగా తన ప్రత్యేకతను తెలియజేసింది. ఈ విందు ద్వారా కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సులేట్ దీర్ఘకాలిక భాగస్వామ్యాలు ప్రోత్సహించేందుకు, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు దేశాల మధ్య సహకారం, సాంస్కృతిక అవగాహనకు వంతెనలా నిలిచేందుకు తన నిబద్ధతను మరింత బలపరిచింది. ఈ విందుకు ప్రముఖులు, సీనియర్ దౌత్యవేత్తలు, ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. ప్రముఖులలో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్, తుర్కియో రిపబ్లిక్‌కు కాన్సుల్ జనరల్ ఓర్హాన్ యాల్మాన్ ఓకాన్, భారతదేశంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కాన్సుల్ జనరల్ ఆరెఫ్ అలీ అలీ అల్ తబూర్ అచేర్బగమి, బెంగళూరులోని ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్, యూరప్, విదేశీ వ్యవహారాల కోసం ఫ్రెంచ్ మంత్రిత్వ శాఖ స్టేట్ అడ్మినిస్ట్రేటర్ మార్క్ లామీ, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి, సింగరేణి కోలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బాలరాం, ఐఎఫ్ఎస్ భారత ప్రభుత్వం విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# డిఫాల్ట్ మిల్లర్లపై... రెవెన్యూ రికవరీ యాక్ట్

**నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) అందించ డంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై నిబంధనల మేరకు రెవెన్యూ రికవరీ యాక్టును అమలుపర్చా లని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తహసీల్దార్లను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి శుక్రవారం సాయంత్రం కలెక్టర్ జిల్లాలోని మండల తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. డిఫాల్ట్ మిల్లర్లపై ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, వారి నుండి రావాల్సిన మొత్తం ఎంత, ఇప్పటి వరకు ఎంత రికవరీ చేశారు తదితర వివరాలను ఒక్కో డిఫాల్ట్ రైస్ మిల్ వారీగా సంబంధిత మండల తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. డిఫాల్ట్ రైస్ మిల్లులతో పాటు, మిల్లర్లకు చెందిన ఆస్తులను బ్లాక్ చేయించాలని, అవసరమైతే ఆస్తులను వేలం వేసి సీఎంఆర్ నిధులను రాబట్టే దిశగా చర్యకు తీసుకోవాలని కలెక్టర్ ఖరాఖండిగా తేల్చి చెప్పారు. సీ.ఎం.ఆర్ నిధులు పూర్తి స్థాయిలో రికవరీ కావాల్సిందేనని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇకనుండి తాను సీఎంఆర్ రికవరీపై ప్రతీ వారం సమీక్ష జరుపుతానని, ఎప్పటికప్పుడు ప్రగతి కనిపించాలని అన్నారు. ఈ సందర్భంగా భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం, సభ్యుల పేర్లను చేర్చాలని కోరుతూ వచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలిస్తూ, అర్హులైన వారికి ఆమోదం తెలుపాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పక్కాగా విచారణ చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, కలెక్టరేట్ డీ–సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# యాకుత్‌పురా ఘటనపై హైడ్రా సీరియస్

- డీఆర్ఎఫ్ సిబ్బందికి డిమోషన్
- మెట్ టీమ్ సభ్యుల తొలగింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 12 (జనం సాక్షి) :** పాతబస్తీలోని యాకుత్‌పురా డివిజన్ మౌలాకా చిల్లాలోని మ్యాన్ హోల్లో చిన్నారి పడిపోయిన ఘటనను హైడ్రా సీరియస్‌గా పరిగణించింది. దీనిపై హైడ్రా క్షుణ్ణంగా విచారించింది. బుధవారం సిల్ట్‌ను తొలగించడానికి తెరచిన మ్యాన్ హోల్ మూయకపోవడంతో గురువారం ఉదయం పాఠశాలకు వెళ్తున్న చిన్నారి అందులో పడిపోయిన విషయం విధితమే. ఈ ఘటనలో డీఆర్ఎఫ్ సూపర్‌వైజర్లు ఇద్దరు, మెట్ (మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్స్) సిబ్బంది ఇద్దరి నిర్లక్ష్యం వల్లే జరిగిందని నిర్ధారించుకుంది. డీఆర్ఎఫ్ సూపర్‌వైజర్లు ఇద్దరికీ డిమోషన్ యిచ్చింది. మెట్ సిబ్బందికి చెందిన ఇద్దరినీ తొలగించమని మెట్ టీమ్ కాంట్రాక్టర్ ను ఆదేశించింది.

**భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా..**

పాతబస్తీలోని మ్యాన్ హోల్ తెరచిన తర్వాత మూయకుండా వదిలేయడం పట్ల హైడ్రా బాధ్యత వహిస్తున్నట్టు కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రకటించారు. ఈ ఘటను తీవ్రంగా పరిగణించారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటుకు ఆస్కారం లేకుండా శుక్రవారం అధికారులందరినీ సమావేశపరిచి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. యిదే సమయంలో అధికారులందరినీ అప్రమత్తం చేశారు. నగరంలో అన్ని క్యాచ్‌పిట్లపైనా మ్యాన్ హోల్ మూతలుండేలా చూడాలన్నారు. ఒకవేళ ఎక్కడైనా లేకుంటే.. సంబంధిత శాఖలైన జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులతో సంప్రదించి వాటిపై మూతలు వేసేలా చర్యలు తీసుకోమని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు జరిగితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఒకవేళ ఎక్కడైనా పొరపాటున మ్యాన్ హోల్ మూత తెరచి ఉంటే.. ఆ సమాచారాన్ని 9000113667 నంబరుకు ఫోను ద్వారా తెలియజేయాలని నగర ప్రజలను కోరారు.

# గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

**గామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీఠ : చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**మొయినాబాద్, జనంసాక్షి:** గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నక్కలపల్లి, చాకలిగూడ గ్రామాలలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నంతో కలిసి ఎంపీ పనులను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాలలో రోడ్లు బాగున్నప్పుడే పరిసరాల పరిశుభ్రత ఏర్పాడుతుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చనివెల్లి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు నీలకంఠం, బాకారం శ్రీనివాస్ గౌడ్, బంటు జ్ఞానేశ్వర్, భీమేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ... భవితకు నిచ్చన

**పేద మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమం ప్రారంభించిన హెల్త్ ఫౌండేషన్ చైర్మన్.డా.బి.ఎన్ రావు.**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా డా. బిఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మహిళల కోసం ఉచితంగా కుట్టు శిక్షణ కార్యక్రమం కరీంనగర్ పట్టణంలో రెండవ బ్యాచ్ శుక్రవారం రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.నరేందర్ రావు మాట్లాడుతూ... కరీంనగర్ లో పలువురు నిరుపేద 18 మంది మహిళలును ఎంపికచేశామని వీరికి నెల రోజుల పాటు ఉచితగా కుట్టు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. ఈ శిక్షణ ప్రోగ్రాం ప్రారంభ వేడుకలో ఫౌండేషన్ చైర్మన్ డా.బిఎన్ రావు తోపాటు డా.ఎం.డి.అలీం, డా.రామ్ కిరణ్ పొలాస, నాక్ అసిస్టంట్ డైరెక్టర్ జి.రమేష్, నాక్ సిబ్బంది పాల్గొన్నారు. ట్రైనింగ్ పూర్తిచేసిన అభ్యర్థులకు ప్రామాణిక శిక్షణ సర్టిఫికేట్ లు పంపిణీ చేయబడతాయని, ప్రస్తుతం నాక్ ద్వారా బి.యన్‌రావు ఫౌండేషన్ సౌజన్యంతో మాల్యాల, హుజురాబాద్, సిరిసిల్ల, కరీంనగర్ పట్టణాలలో 18 మంది చొప్పున శిక్షణ పొందుతున్నారని పేద, నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలనే లక్ష్యంలో బాగంగా ఈ శిక్షణ పేద కుటుంబాలకు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో మరిన్ని శిక్షణా కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు.

# యూరియా కోసం లైన్.. పోలీస్ బందోబస్తు మధ్య పంపిణీ

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సొసైటీకి గురువారం యూరియా బస్తాలు వచ్చాయి. ఈ విషయం తెలుసుకున్న రైతులు శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి సొసైటీ వద్ద పట్టా పాస్ బుక్కులు, ఆధార్ కార్డులను లైన్‌లో పెట్టి ఎదురు చూశారు. కేవలం 222 యూరియా బస్తాలు మాత్రమే రావడంతో పోలీసుల బందోబస్తు నడుమ సిబ్బంది రైతులకు యూరియా పంపిణీ చేశారు. పంటలకు సరిపడా యూరియా అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



- మార్పు అంటే ఇదేనా..? రైతులను పట్టించుకోని ప్రజా ప్రతినిధులు
- నెల రోజుల నుండి పడిగాడుపులు కాస్తున్న ఒక్క యూరియా బస్తా దొరకని వైనం

# రైతులను వెంటాడుతున్న యూరియా కష్టాలు

## దుకాణాల ముందు భగ్గుమన్న రైతులు

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 12(జనంసాక్షి) :** శుక్రవారం, యూరియా గోదాం వద్ద రైతులు పడిగాడుపులు కాస్తూ తమ ఆర్థనాదాలు వినిపించిన యూరియా దొరకని దుర్మార్గమైన పరిస్థితి. రైతులు అందరూ ఉదయం 6 గంటలకే యూరియా గోదాం వద్ద క్యూ లైన్ లో గంటల తరబడి నిలబడ్డారు. మూడు గంటలైనా ఒక్క యూరియా బస్తా కూడా దొరకపోవడంతో రైతులంతా కలిసి ఆందోళనకు దిగడంతో ఉన్నటువంటి తక్కువ స్టాకును పంచడానికి ప్రయత్నం చేయడంతో రైతులు గగ్గోలు పెట్టారు. ఇదేం పద్ధతి ఒక్క యూరియా బస్తా ఇవ్వడానికి ఇంత తిప్పలపడాలా! ఈ దుర్మార్గపు పాలన పరిస్థితి ఎప్పుడైనా ఉందా అంటూ నిలదీశారు. రైతులను రారాజులను చేస్తామంటూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన విధంగా గుణపాఠం చెప్పుతామని రైతులు హెచ్చరించారు. గత పది సంవత్సరాల కాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడలేదని, యూరియాతోపాటు విత్తనాలు ఇతరాత్ర మందులు అన్ని రైతులు ఎన్ని తీసుకుంటే అన్ని ఇచ్చేవారని, కానీ ఈ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కనీసం యూరియా బస్తాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఉంటే వీరు రైతులను రారాజులుగా ఏమి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 10 సంవత్సరాలలో రైతులు ఆనందోత్సవాల మధ్య బ్రతికారని,కానీ నేడు రైతాంగం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందంట అంటున్నారు. ప్రభుత్వాలు యూరియా కోసం ఎందుకు చర్యలు చేపట్టడం లేదంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విమర్శలు గుప్పించారు. ఒక్క యూరియా బస్తా ఇవ్వని ప్రభుత్వం రైతులకు ఏమి న్యాయం చేస్తుందని వారు నిలదీశారు. యూరియా బస్తాల కోసం రైతులు పడిగాడ్పులు కాశారు. అయినా ఒక్క బస్తా ఇవ్వడంతో సంతృప్తి చెందక ఆందోళన చెందుతూ ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా గోదాంవద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొనడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి రైతులను శాంతింపజేసిన వారి ఆందోళన విరమించలేదు. ఎస్సై శ్రావణ్ కుమార్ రైతులకు నచ్చజెప్పి యూరియా ఇప్పించేందుకు ప్రయత్నం చేశారు.యూరియా స్టాక్ లేకపోవడంతోకొంతమంది రైతులు తమకు కావాల్సిన యూరియా కోసం పడిగాడుపులు కాస్తూ గోదాం వద్దే కూర్చున్నారు.మహిళలు మహిళా వృద్ధురాలు క్యూలైన్లో నిలబడి వారం రోజుల నుండి ఇదే తతంగం నడుస్తోందని ఒక యూరియా బస్తా కూడా ఇవ్వడం లేధని ఆవేదన వెల్లదీశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా

# పునరావాస కాలనీలో పనులు నాణ్యతతో చేపట్టాలి

- నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి చేయాలి
- దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్



**మర్రిగూడ, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం పునరావాస కాలనీలో నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి చింతపల్లిలో ఏర్పాటు చేస్తున్న ఈ కాలనీలో రూ. 11.35 కోట్లతో సైడ్ డ్రైన్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ, ఎన్నో కష్టాలకోర్చి ఈ కాలనీని ఏర్పాటు చేస్తున్నామని, విద్యుత్, తాగునీరు, రహదారులు వంటి అన్ని సౌకర్యాలను సకాలంలో కల్పించాలని తెలిపారు. ట్రాన్స్‌కో అధికారులకు ఇప్పటికే రూ. 69 లక్షలు డిపాజిట్ చేసినందున విద్యుత్ పనులను త్వరగా ప్రారంభించాలని, మిషన్ భగీరథ పనుల అంచనాలను వేగంగా పూర్తి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నర్సిరెడ్డిగూడెం పునరావాస కాలనీ సమస్య పరిష్కారం కావడం సంతోషకరమని, నిర్వాసితులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వీధి దీపాలు, గ్రామ పంచాయతీ ద్వారా బిల్లుల చెల్లింపు, నాణ్యతతో సివిల్ పనులు, సకాలంలో పనుల పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు 257 మంది నిర్వాసితులకు ప్లాట్లు కేటాయించగా, మిగిలిన 32 మందికి త్వరలో ప్లాట్లు పారదర్శకంగా లక్కీ డ్రా ద్వారా కేటాయిస్తామని తెలిపారు. శివన్నగూడెం రిజర్వాయర్ ముంపు గ్రామాలైన నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకెపల్లి, వెంకెపల్లి తండాల నుండి సుమారు 289 మంది నిర్వాసితులకు ప్లాట్లతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. చింతపల్లి వద్ద 28.22 ఎకరాల్లో ఈ కాలనీ నిర్మాణం జరుగుతోంది. విద్యుత్, తాగునీరు, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ సెంటర్, బోర్‌వెల్స్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, అంతర్గత రహదారులు, అంగన్‌వాడీ కేంద్రం, చౌక ధర దుకాణాలు వంటి పనులు చేపడుతున్నారు. మొదటి విడతలో సైడ్ డ్రైన్లు, సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ ఆర్‌డిఓ రమణారెడ్డి పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ ఎస్సెట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఆవిష్కరణ

## ఎస్సెట్ మేనేజ్మెంట్‌లో పారదర్శకత

- జవాబుదారీతనం పెంచేలా వ్యవస్థ
- ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ వస్తువుల సత్వర జారీకి అవకాశం




**హైదరాబాద్, సెప్టెంబర్ (జనంసాక్షి):**
ఇకనుంచి అధికారులు, ఉద్యోగులకు ఇచ్చే ఎలక్ట్రానిక్ వస్తువుల సమగ్ర జాబితాను జీహెచ్ఎంసీ డిజిటలైజ్ చేయనుంది. ఇందుకోసం టీజీ ఆన్లైన్ సహకారంతో ఎస్సెట్ మేనేజ్మెంట్ సిస్టమ్ కొత్తగా రూపకల్పన చేసి జీహెచ్ఎంసీ ఆవిష్కరించింది. ఈ విధానంలో వస్తువుల పర్యవేక్షణ, నిర్వహణ మెరుగుపడనుంది. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం మాన్యువల్ వివరాలు నమోదు చేసి, కంప్యూటరీకరణ చేస్తుండగా ఇక నుంచి వస్తువులకు సంబంధించి ఇండెంట్ నుంచి ఆమోదం, జారీ వరకు అంతా వెబ్సైట్ లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంది. సాధారణంగా సంస్థలోని అన్ని సెక్షన్లకు అవస రాన్ని బట్టి కంప్యూటర్ ప్రాసెసింగ్ యూనిట్(సీపీయూ), మానిటర్, కేబుళ్లు, మౌస్లు, ప్రింటర్లు, జిరాక్స్ యంత్రాలు వంటివి ఐటీ విభాగం సమకూరుస్తోంది. హోదాను బట్టి కొందరు అధికారులకు ల్యాప్ టాప్ లు , మొబైల్ ఫోన్ లు , ట్యాబ్ లు ఇస్తారు. పలువురు అధికారులు, కొన్ని విభాగాలు ఆయా వస్తువులు తరచూ తీసుకుంటున్నట్టు గుర్తించారు. అంతకుముందు ఎప్పుడు వస్తువులు ఇచ్చామన్న వివరాలు ఇచ్చామన్న పూర్తిస్థాయి సమాచారం ఐటీ విభాగం వద్ద లేకపోవడం వల్లే కొంతమేర దుర్వినియోగం జరుగుతుందన్న అంచనాకు వచ్చారు. ఈ పద్ధతికి చెక్ పెట్టేలా డిజిటలైజేషన్ నిర్ణయం తీసుకున్నట్టు జీహెచ్ఎంసీ తెలిపింది.

ఫలితంగా

ఎస్సెట్ ( వస్తువుల) మేనేజ్మెంట్ లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగనుంది. ఉద్యోగులకు కేటాయించిన వస్తువు ఎవరి వద్ద ఉందో సులభంగా ట్రాకింగ్ చేయవచ్చు. వస్తువుల బదిలీ, తిరిగి తీసుకోవడం సులభతరం కానుంది. అదే విధంగా ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ వస్తువుల సత్వర జారీకి వీలు కలుగుతుంది. సాంకేతిక దన్నుగా తెచ్చిన ఈ కొత్త వ్యవస్థ పట్ల జిహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డిజిటలైజేషన్‌తో వస్తువుల సమాచారం చిటికెలో....

మాన్యువల్ విధానంలో ఉద్యోగులకు ఇచ్చిన వస్తువుల వివరాలను తెలుసుకోవాలంటే అనేక రిజిస్టర్లను తిరిగేయాల్సి వచ్చేది. చాలా సమయం పట్టేది. ఏ వస్తువు ఎవరి దగ్గర ఉందో తెలుసుకోవడం కష్టంగా ఉండేది. ఈ విధానంలో వస్తువుల డిజిటలైజేషన్ తో ఒక్క క్లిక్ దూరంలో సమాచారం లభిస్తుంది. ఏ విభాగం,అధికారి ఏ వస్తువు కోసం ప్రతిపాదన పెట్టారు..? ఎప్పుడు సరఫరా చేశాం..? తదితర వివరాలు ఇక నుంచి వెబ్సైట్ లో నమోదు కానున్నాయి. ఫలాన వస్తువు కావాలన్న విజ్ఞప్తి నుంచి దానిని పరిశీలించి ఐటీ విభాగం అధికారులు ఆమోదం, సరఫరా వరకు అన్ని వివరాలు వెబ్సైట్ లో ఉంటాయి. సంబంధిత విభాగం, అధికారులకు సరఫరా చేసే ముందు ప్రతి వస్తువుపై బార్ కోడ్ అంటిస్తారు. దానిని స్కానింగ్ చేస్తే వివరాలు వెబ్సైట్ లో ఎంటర్ కానున్నాయి. దీంతో ఎవరు ఎప్పుడు ఏ వస్తువు తీసుకున్నారన్నది సులువుగా తెలుస్తుంది.

## ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య

### దర్యాప్తు చేస్తున్న కుషాయిగూడ పోలీసులు



**కాప్రా సెప్టెంబర్ 12 (జనం సాక్షి) :** ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటు చేసుకుంది. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం కత్తులతో దారుణంగా హత్య చేశారు. కుషాయిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మీర్పేట్ హెచ్.బి కాలనీ డివిజన్ మంగాపురం కాలనీకి చెందిన శ్రీకాంత్ రెడ్డి ఫైనాన్స్ రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ధనరాజ్ అనే వ్యక్తి శ్రీకాంత్ రెడ్డి పై కత్తులతో అతి దారుణంగా హత్య చేశాడు. శ్రీకాంత్ రెడ్డి సొంత జిల్లా కరీంనగర్ తండ్రి లింగారెడ్డి, భార్య ఇద్దరు పిల్లలతో మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ మంగాపురం కాలనీలో నివాసం స్థిరపడి ఫైనాన్స్ రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ హత్యకు పాత కక్షలు కారణం ఉండొచ్చని పోలీసులు తెలుపుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీకాంత్ రెడ్డిపై నమ్మిన సహచరులే కత్తులతో దాడి తో శ్రీకాంత్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, క్లూస్ టీమ్ ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుడిని పట్టుకునే దిశగా దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభకు సన్నాహాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (జనం సాక్షి):** ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ అమలు సందర్భంగా బహిరంగ సభను వర్షం కారణంగా రెండు మూడు రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మాచారెడ్డి, పాల్వంచ, మండల కేంద్రాల్లో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి స్వయంగా కామారెడ్డిని కొడంగల్‌తో సమానంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నామని, బీసీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ తమ నివాసంలోనే రూపొందిందని, కామారెడ్డిలోనే ప్రకటించి, అమలు విజయోత్సవ సభను కూడా ఇక్కడే నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సభను కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేసి, బీజేపీ ప్రభుత్వానికి సమాధానం చెప్పాలని, సరైన నాయకుడిని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. గతంలో సరైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని వ్యాఖ్యానించారు.

తెలంగాణ రాష్ట్రం వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొంది, పార్లమెంట్‌లో ఆమోదం కోసం ఢిల్లీలో ధర్నా చేసినట్లు షబ్బీర్ తెలిపారు. బీజేపీ అసలు రంగును బయటపెట్టామని, అణగారిన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తోందని, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరుపేదల ఓటు హక్కును తొలగిస్తూ, దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెడుతోందని విమర్శించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగుతున్నామన్నారు. బీసీ బిల్లు తీర్మానం చేసినట్లు, సభను లక్షలాది మందితో విజయవంతం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్‌ను నీతి, నిజాయితీతో అమలు చేస్తున్నామని, కేంద్రంలో బీజేపీ ఈ బిల్లును అడ్డుకుంటూ రాజకీయం చేస్తోందని విమర్శించారు. కులగణనలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనలేదని, సోషల్ జస్టిస్ కోసం బీసీలకు పదవులు కల్పించామని తెలిపారు. కేటీఆర్ సోషల్ మీడియా ద్వారా అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నాడని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, పేదలకు ఇళ్లు, రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా స్వావలంబన చేసేందుకు క్యాంటీన్లు, ఉచిత బస్సు సౌకర్యం, పెట్రోల్ బంకులు వంటి పథకాలు తీసుకొచ్చిందని, పేదలకు ఇళ్లు, ఉచిత కరెంట్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, రైతులకు 9,000 కోట్లతో రైతు భరోసా, 50,000 ఉద్యోగాలు అందించామని సీతక్క తెలిపారు. యూరియా కొరత లేకుండా రైతులకు సరఫరా చేస్తున్నామని, కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దేవుడు గుడిలో, భక్తి గుండెల్లో ఉండాలని, కులం పేరుతో రాజకీయాలు చేసే వారు ప్రజల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమెరికా బిడ్డల ఆదరణ మరువలేను : వద్దిరాజు



**ఖమ్మం, సెప్టెంబర్, 12:** ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని తొలిసారిగా ఖమ్మం విచ్చేసిన రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం నగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించుకున్నారు. స్థానిక బుర్హాన్ పురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మున్నూరు కాపు ప్రముఖులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పలు రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు ప్రముఖుల సమక్షంలో ఆయనను భారీ గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. ఇటీవల తన అమెరికా పర్యటనలో అక్కడి మున్నూరు కాపు బిడ్డలు చూపిన ఆదరణ, ఆప్యాయత ఎన్నటికీ మరువలేనని అన్నారు. కొద్ది రోజుల తన పర్యటనలో అందర్నీ కలవలేకపోయినందుకు బాధపడుతున్నానని అన్నారు. అమెరికాలో స్థిరపడ్డ మున్నూరు కాపులంతా అక్కడ కమ్యూనిటీ అవసరాల కోసం భవనాలు నిర్మించాలని తాను చేసిన సూచనకు గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ తోపాటు అక్కడి కుల బంధువులు అందరూ ఆమోదించారని గుర్తు చేశారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా మున్నూరు కాపులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు ప్రముఖులు మేకల భిక్షమయ్య, పారా నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాస రావు, కనకం జనార్ధన్, కార్పొరేటర్లు తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, మాటేటి రామారావు, కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వెంకట్ ,సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మేకల నాగేందర్, బీఆర్ఎస్ నాయకులు పిన్ని కోటేశ్వరరావు, యాసా రామారావు, గుళ్లపల్లి శేషగిరిరావు, ఎర్రా అప్పారావు, యూత్ నాయకులు తోట రమేష్, వివిధ నియోజకవర్గాల బాధ్యులు, మాధురి మధు, మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ తోడుదొంగలే

- ఎంపీగా గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ కట్టిస్తా అని అన్నా ధర్మపురి అరవింద్ ఎక్కడ?
- షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసింది కాంగ్రెస్ పార్టీ
- రాష్ట్ర కిసాన్ సెల్ జాయిన్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి



మెట్ పల్లి, సెప్టెంబర్ 12,(జనం సాక్షి)
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాలతో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అధ్యక్షతన రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ సత్యంరెడ్డి తన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... నిన్న జరిగిన బీజేపీ మీడియా సమావేశంలో యాదగిరి బాబు మాట్లాడిన మాటలన్నీ వట్టి మాటలేనని, మొదటిసారి ఎంపీగా గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ కట్టిస్తా అని అన్నా ధర్మపురి అరవింద్ ఎక్కడ అని ప్రశ్నించారు.తిరిగి మరో మారు ఎన్నికల స్టంట్‌గా షుగర్ ఫ్యాక్టరీ తెరపైకి తెచ్చి రైతులను మోసం చేసి ఎంపీగా గెలిచిన అరవింద్ షుగర్ ఫ్యాక్టరీ పట్టించుకోలేదని అన్నారు. అప్పటి పాదయాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ వద్ద బస చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసి దానికి ఒక కమిటీని నియమించి ఏకకాలంలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడానికి పది సంవత్సరాలుగా ఉన్న బకాయిలలో 175 కోట్ల బకాయిలు చెల్లించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అసలు షుగర్ ఫ్యాక్టరీ గురించి ఎటువంటి అవగాహన లేకుండా మాట్లాడి జిల్లా అధ్యక్ష పదవికి యాదగిరి బాబును రైతులు, ప్రజల ముందు నవ్వుల పాలు కావద్దని వాకిటి సత్యం రెడ్డి హితవు పలికారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిన విషయం రైతులు మర్చిపోలేదని,రైతులపై టిఆర్ఎస్ ప్రభుత్వం మోపిన కేసులను సైతం రైతులు మర్చిపోలేదన్నారు. అంతేకాకుండా ఖచ్చితంగా నన్ను భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ నియోజకవర్గ ఎంపీగా నన్ను గెలిపిస్తే నేను షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ప్రభుత్వాన్ని ఒప్పించి తెరిపించకపోతే నా సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీని నేనే కట్టిస్తానని ఎంపి అరవింద్ చేసిన వాగ్దానం చేసిన మాట నిజం కాదా అని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పార్టీ,బిజెపి పార్టీ రెండు పార్టీలు ప్రజల్ని మోసం చేస్తేనే గుణపాఠంగా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మాటమీద నిలబడ్డదని దానిని ఓరువలేని తనంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదల్లే కార్యక్రమాల్ని మానుకోవాలని హితువు పలుకారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన,ప్రజల కొరకు పని చేస్తుందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించుకొని రైతుల కళ్ళల్లో ఆనందం చూసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని మీరెన్ని అబద్ధపు మోసపూరిత మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని రైతులెప్పుడూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్,సింగరపు అశోక్, శంకర్, గణేష్, కోరే రాజ్ కుమార్, శ్రీలోక్,రంజిత్, అన్వర్ సమీర్ పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ

- "ఫర్చ్యూన్ రమ" ఆధ్వర్యంలో సింగిల్ పేరెంట్ విద్యార్థులకు కిట్ల పంపిణీ



**మంథని, (జనంసాక్షి) :** మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంథని నియోజకవర్గం లోని సుమారు 50 మందికి పైగా సింగిల్ పేరెంట్ కలిగిన పేద విద్యార్థులకు చారిటీ కార్యక్రమంలో భాగంగా "ఫర్చ్యూన్ రమ" సంస్థ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూపాయలు 15,000 విలువచేసే కిట్లను అందజేశారు. మంథనిలోని మంత్రి కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు చేతులమీదుగా సదరు విద్యార్థులకు ఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్ లో అత్యుత్తమ నాణ్యతతో కూడిన స్కూల్ బ్యాగ్, ట్రావెల్ బ్యాగ్, ఐరన్ బాక్స్, నోట్ బుక్స్, వాటర్ బాటిల్ తదితర విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు ఉన్నాయి. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్ లో ఇటీవల తెలంగాణ ప్రజా ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన ప్రపంచ సుందరి మనుల పోటీల్లో చారిటీ కార్యక్రమంలో భాగంగా "ఫర్చ్యూన్ రమ" సంస్థ తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున అనాధ పిల్లలకు ఈ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తనకు ఉన్న సన్నిహిత్యంతో మారుమూల నియోజకవర్గమైన తమ మంథని నియోజకవర్గంలోని తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు సైతం ఈ కిట్లను అందజేసి వారి విద్య భవిష్యత్తుకు అండగా నిలవాలని కోరడం జరిగిందన్నారు. తమ విన్నపం మేరకు ఆ కార్యక్రమం కొనసాగింపుగా మంథని నియోజకవర్గంలోని సుమారు 50 మందికి పైగా సింగిల్ పేరెంట్ కలిగిన పేద విద్యార్థులకు అందజేసిన నిర్వాహకులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిలను మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మంథని ఆర్డీఓ సురేష్ తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**
మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లోనూ ముమ్మరంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ అమ్మకాలను పరిశీలించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికా రులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ... పోలీసు శాఖ తరఫున విద్యార్థు లకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని, డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిడక్షన్ కిట్లు తెప్పించామని, అవసరానికి అనుగుణంగా మరిన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు

## అల్ఫోర్స్ టైనిటాట్స్ విద్యార్థులు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని, వివిధ రకాల క్రీడల పోటీలలో పాల్గొనేందుకు కావలసినటువంటి ప్రోత్సాహంతో పాటు వనరులను కల్పించాలని తద్వారా వారు విజయం సాధిస్తారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు క్రీడారంగంలో నైపుణ్యం వచ్చే విధంగా శిక్షణ ఇప్పించాలని శిక్షణ అనంతరం వివిధ స్థాయిలలో నిర్వహింపబడినటువంటి వివిధ పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందించాలని, తద్వారా వారికి విజయాన్ని సాధించడం చాలా సులభం అవుతుందని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించినటువంటి ఎస్ జి ఎఫ్ అర్బన్ స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఘన విజయాలు సాధించారని వారు తెలిపారు. సిహెచ్ శ్రేయన్స్ వర్మ 9వ తరగతి, అండర్ 14 విభాగంలో 600 , 400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, పి.ఆరాధ్య 8వ తరగతి, అండర్ 14 బాలికల విభాగంలో, షాట్ పుట్ లో రజత పతకం, ఎస్ వైష్ణిక 10వ తరగతి, అండర్ 17 ట్రిపుల్ జంప్ విభాగంలో రజత పతకం సాధించడమే కాకుండా రాష్ట్రస్థాయి పోటీలకు సైతం ఎంపికైనారని సంతోషం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి రాష్ట్రస్థాయి లోనూ ఈ స్ఫూర్తిని కొనసాగించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యే విధంగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కుట్టు శిక్షణ... భవితకు నిచ్చన

### పేద మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమం ప్రారంభించిన హెల్త్ ఫౌండేషన్ చైర్మన్.డా.బి.ఎన్ రావు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మహిళల కోసం ఉచితంగా కుట్టు శిక్షణ కార్యక్రమం కరీంనగర్ పట్టణంలో రెండవ బ్యాచ్ శుక్రవారం రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.నరేందర్ రావు మాట్లాడుతూ... కరీంనగర్‌లో పలువురు నిరుపేద 18 మంది మహిళలును ఎంపికచేశామని వీరికి నెల రోజుల పాటు ఉచితగా కుట్టు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. ఈ శిక్షణ ప్రోగ్రాం ప్రారంభ వేడుకలో ఫౌండేషన్ చైర్మన్ డా.బి.ఎన్. రావు తోపాటు డా.ఎండి.అలీం, డా.రామ్ కిరణ్ పొలాస, నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేష్ , నాక్ సిబ్బంది పాల్గొన్నారు. ట్రైనింగ్ పూర్తిచేసిన అభ్యర్థులకు ప్రామాణిక శిక్షణ సర్టిఫికేట్ లు పంపిణీ చేయబడతాయని, ప్రస్తుతం నాక్ ద్వారా బి.యన్ రావు ఫౌండేషన్ సౌజన్యంతో మాల్యాల, హుజురాబాద్, సిరిసిల్ల, కరీంనగర్ పట్టణాలలో 18 మంది చొప్పున శిక్షణ పొందుతున్నారని పేద, నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలనే లక్ష్యంలో బాగంగా ఈ శిక్షణ పేద కుటుంబాలకు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో మరిన్ని శిక్షణా కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు.

## ఎంఎంపీటీఎఫ్ అమలుకు సహకారమందిస్తాం

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లాలో వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితి స్థాపకతను మెరుగుపర్చాలనే లక్ష్యంతో యుఎన్ఓ ద్వారా ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న మైగ్రేషన్ మల్టీ పార్ట్ నర్ ఫండ్ (ఎం.ఎం.పీ.టీ.ఎఫ్) కార్యక్రమాన్ని పక్కాగా అమలు పరుస్తూ, నిర్దేశిత లక్ష్యాలు సిద్ధించేలా జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమ అమలు విషయమై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలోని సిరికొండ, ధర్పల్లి మండలాలను ఎంపిక చేయడానికి గల కారణాలు, ఎంఎంపీటీఎఫ్ ను అమలు చేస్తున్న విధానం, యూఎన్ఓ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించే తోడ్పాటు తదితర అంశాలపై చర్చించారు. జిల్లాలో వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితిగతులలో మార్పును తేవాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం ద్వారా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకంగా ఈ ప్రాజెక్టు అమలయ్యేలా చూస్తామని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీపీఓ శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రోహిత్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మధు సూదన్, కార్మిక శాఖ అధికారి యాదయ్య, యూఎన్ఓ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదాయ లక్ష్యాలు అందుకోవాలి

- ఈ దిశగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెరగాలి
- కమర్షియల్ టాక్స్ అధికారుల సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్ (జనంసాక్షి): నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ యంత్రాంగం యావత్తు కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం కమర్షియల్ టాక్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదాయం కోల్పోతున్న ప్రాంతాలను గుర్తించాలని, క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు, వ్యాపార లావాదేవీలను కేంద్ర కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి కమర్షియల్ ట్యాక్స్ శాఖ ప్రగతి పై సమీక్ష నిర్వహిస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు. జీఎస్టీ రేట్ రేషనలైజేషన్ ద్వారా రాష్ట్రము కోల్పోతున్న ఆదాయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఓ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జీఎస్టీ ఎగవేత దారుల పైన కఠినంగా వ్యవహరించాలని, అదేవిధంగా నిఘా వ్యవస్థ నిరంతరం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని, అధికారుల నిర్లక్ష్యం మూలంగా రాష్ట్ర ఆదాయానికి గండి పడే ప్రమాదం ఉందని అన్నారు. ఉన్నత స్థాయి అధికారులు నిత్యం ఏఐ టెక్నాలజీని వినియోగించుకుని పర్యవేక్షణ సాగించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే లావాదేవీలు పన్నుల వసూలులో వస్తున్న సమస్యలను అధిగమిం చడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి కమర్షియల్ ట్యాక్స్ శాఖలోని ఎన్ఫోర్స్మెంట్, ఆడిట్ తదితర విభాగాల్లో సాధించిన ప్రగతిని సమీక్షించారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ శాఖలో అంతర్గతంగా కమిటీలు వేసి అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, కమిషనర్ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్, డిప్యూటీ కమిషనర్లు సౌజన్య, వాసవి, సంయుక్తారాణి, సునీత, గీత తదితరులు పాల్గొన్నారు.

# 16న 'హ్యూమన్ ట్రాఫికంగ్ అండ్ బాండెండ్ లేబర్'పై వర్క్‌షాప్

- తెలంగాణ మీడియా అకాడమీ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ

హైదరాబాద్, సెప్టెంబర్12 (జనంసాక్షి) : తెలంగాణ మీడియా అకాడమీ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా ఈనెల 16న మంగళవారం ఉదయం 10:00 గంటలకు 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై ప్రత్యేక మీడియా వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులకు అవగాహన పెంపొందించేలా, ఈ నేరాల తీవ్రతను అర్థం చేసుకోవడం, బాధితుల పట్ల ప్రదర్శించే వైఖరి లక్ష్యంతో ఏర్పాటు చేసారు. ఈ వర్క్ షాప్‌లో 'హ్యూమన్ ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్' బాధితుల పునరావాసం, న్యాయపరమైన, సమాజపరమైన మద్దతు అంశాలపై నిపుణులు ప్రసంగించ నున్నారు. అలాగే, మీడియా పాత్ర, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ సమగ్ర కథనాలను తయారు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి. సివిల్ సొసైటీ–ప్రతినిధులు, న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ వేదిక జర్నలిస్టులు, ఎడిటోరియల్ టీంలకు అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది. తెలంగాణ మీడియా అకాడమీ ఈ సమస్యపై జర్నలిజానికి అవసరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ వస్తోంది. ఈ రంగంలో దేశవ్యాప్తంగా చేసిన అవిశ్రాంత సేవను మనందరికీ పరిచయం చేస్తూ, న్యాయ వ్యవస్థతో కలిసి పని చేస్తోంది. ఈ వర్క్ షాప్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు 15న మధ్యాహ్నం 1-00 గంట వరకు తమ పేరు, సంస్థ పేరు, హోదా మరియు పని చేస్తున్న ప్రదేశంతోపాటు– తమ మొబైల్ నెంబర్ ను ఈ కార్యాలయ మేనేజర్ సెల్ నెంబర్ 7093600977 కు వాట్సాప్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ముందుగా నమోదు చేసుకున్న మొదటి 70 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ వర్క్ షాప్‌లో పాల్గొనుటకు అనుమతించబడును.

# ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటుకు యోచన

- తెలుగు సినిమా గ్లోబల్ అవుతోందన్న పవన్ కళ్యాణ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) : తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమా అవుతోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, సినీనటుడు పవన్ కల్యాణ్ అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా(ఎన్ఎస్‌డీ) కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్‌డీని చూస్తే మినీ ఇండియాలా దర్శనమిస్తోందని చెప్పారు. తనకు నటన నేర్పిన సత్యానంద్ ఎస్ఎస్‌డీ గురించి గొప్పగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. కళలు లేకపోతే సమాజంలో హింస ప్రబలుతుందని వ్యాఖ్యానించారు. ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. క్యాంపస్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తానని తెలిపారు.

# సింగరేణిలో అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తాం

- కాంగ్రెస్ అధికారంలోకొచ్చాక సింగరేణిలో అవినీతి
- రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోంది
- అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్ ను ముట్టడిస్తాం : కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) : సింగరేణి ఎన్నికల్లో గెలవబోయేది మనమేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం(ఏబీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం) జరిగింది. ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ఈ సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోందని కవిత ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోందని ఆమె జోస్యం చెప్పారు. అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని కవిత హెచ్చరించారు. 'కాంగ్రెస్ అంటేనే కరెప్షన్ పార్టీ... సింగరేణిలో తీవ్రమైన అవినీతికి పాల్పడుతున్నారు. ప్రతి కాంట్రాక్ట్ లో 25 శాతం అవినీతి జరుగుతోంది. 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోంది. ప్రభుత్వం స్పందించకుంటే మేమే సీబీఐకీ, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం. కార్మికుల బాగు కోసం పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. ' అని కవిత అన్నారు. టీబీజీకేఎస్ అనేది మొన్న ఎన్నికల్లో పోటీనే చేయలేదని చెప్పిన కవిత.. గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్లు.. వాపును చూసి బలుపు అనుకుంటున్నారని విమర్శించారు. ' నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచేంత సీన్ లేదు. సింగరేణిలో ఇప్పుడున్న ఎర్రజెండా కాకుండా మరొక జెండా ముందుకు రాబోతోంది. హెచ్ఎంఎస్, జాగృతి సంస్థలు మొత్తం 40వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయి. గతంలో కేసీఆర్ చెప్పారనే టీబీజీకేఎస్ కు ఓటు వేశారు. కేసీఆర్ ఇప్పుడు అధికారంలో లేరు. సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పుడున్న టీబీజీకేఎస్ నాయకులు ఎందుకు పోరాటం చేయటం లేదో కార్మికులకు సమాధానం చెప్పాలి. ప్రతిక్షణం కార్మికుల కోసం ఫీల్డ్ లో ఉండి పనిచేసే వారే కార్మిక సంఘం గెలుస్తారు. టీబీజీకేఎస్ నాయకులు అవినీతి చేయొద్దని గతంలో నేను ఎన్నోసార్లు చెప్పాను. అయినా నాయకులు స్వార్థంతో అవినీతి చేశారు. కార్మిక సంఘాల్లో యువతను ప్రోత్సహించాలని కోరినా పట్టించుకోలేదు. సింగరేణి కార్మికులకు పైసా ఖర్చు లేకుండా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి. దీని మీద టీబీబీఎస్ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.

# ప్రియుడితో కలిసి కన్న కూతురినే చంపిన తల్లి

- కొంతకాలం కింద ప్రియుడుతో కలిసి మిస్సింగ్
- కొత్తకుంట వద్ద పూడ్చివేత
- ఏపీలో దొరికిన జంట
- పోలీసుల విచారణతో వెలుగులోకి



శివ్వంపేట సెప్టెంబర్ 12 (జనంసాక్షి) : ప్రియుడితో కలిసి కన్న కూతురి నే చంపిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శభాష్ పల్లి గ్రామానికి చెందిన మమత కు ఏడు సంవత్సరాల క్రితం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల్ దొడ్లపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ తో వివాహం జరిగింది. మమతకు ఒక బాబు ఒక పాప ఉన్నారు. పాప తనుశ్రీ 2 సంవత్సరాలు, అయితే తల్లి గారి గ్రామమైన శభాష్ పల్లికి మమత వస్తుండేది. ఈ క్రమంలోనే శభాష్ పల్లి చెందిన ఫయాజ్ తో పరిచయం ఏర్పడి అది కాస్త వివాహేతర సంబందానికి దారి తీసింది. గత సంవత్సరం నుంచి వీరు ఇద్దరు అక్రమ సంబంధం ఏర్పరుచుకొని సంవత్సరంలో రెండు సార్లు వేరే ప్రాంతానికి వెళ్ళిపోయారు. గత నాలుగు నెలల క్రితం మమత కుటుంబ సభ్యులు మిస్సింగ్ పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి కేసును చేదించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే వీరిద్దరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నరసరావుపేట వద్ద గురువారం దొరికారు. పోలీసులు వారిని విచారించి మమత కూతురు తనుశ్రీ గురించి అడగగా తామే చంపి శభాష్ పల్లి గ్రామ శివారులోని కొత్త కుంట వద్ద రాళ్ల లో పాతి పెట్టమని చెప్పడంతో శుక్రవారం పోలీసులు, ఫోరేనిక్స్ సిబ్బంది ఘటన స్థలానికి వెళ్లి పాతిపెట్టిన శవాన్ని వెలికి తీసి పంచనామా చేపట్టారు.

# సీఎంతో బీఎన్ఐ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్ (జనంసాక్షి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్(బీఎన్ఐ) హైదరాబాద్ ప్రతినిధులు అనిరుధ్ కొణిజేటి, తదితరులు కలిసారు. ఈ నెల 13 నుంచి 14 వరకు బీఎన్ఐ హైదరాబాద్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో నిర్వహించే ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు.

# సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు

- రీల్స్ తదితర కార్యకలాపాల నిషేధం



న్యూఢిల్లీ, సెప్టెంబర్12 (జనంసాక్షి) : సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో మాత్రమే నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, –ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ.. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని సర్క్యులర్‌లో పేర్కొంది. హై సెక్యూరిటీ జోన్‌లో సిబ్బంది, న్యాయవాదులు లేదా ఇతరులు ఫొటోలు లేదా వీడియోలు తీయకుండా నిరోధించే హక్కు భద్రతా సిబ్బందికి ఉంటుందని జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొంది.

# సాగు విస్తీర్ణంపై దెబ్బకొట్టిన వానలు

యూరియా కష్టాలతో రైతుల కుదేలు



నిజామాబాద్, సెప్టెంబరు 12 (జనంసాక్షి) : నిజామాబాద్ జిల్లాలో ఈ వానకాలంలో అత్యధికంగా వరిసాగు చేశారని అధికారులు తెలిపారు. నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులు ముందే నిండడంతో ఆయకట్టులో పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది. అయతే ఇటీవలి వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు జల్లాయి. అనేక ప్రాంతాల్ల వరినీట మునిగింది. దీనికితోడు యూరియా కొరత కూడా రైతులను వేధిస్తోంది. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు నిండడంతో పంటల సాగు భారీగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా ఈ పంటల విస్తీర్ణం పెరిగింది. ఆరుతడి పంటలకన్నా వరిసాగునే ఎక్కువమంది రైతులు చేశారు. జిల్లాలో పంటల విస్తీర్ణం పెరిగినట్లు ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వ్యవసాయ అధికారుల సర్వే ద్వారా ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో పంటల విస్తీర్ణం భారీగా పెరిగిన రుణాల పంపిణీ మాత్రం అనుకున్నవిధంగా జరగలేదు. ఇప్పటి వరకు 50శాతంలోపే రుణపంపిణీ చేశారు. జిల్లాలో భారీ వర్షాలు పడి పంటల విస్తీర్ణం పెరిగినప్పటికీ రుణ పంపిణీ మాత్రం లక్ష్యాలకు అనుగుణంగా జరగడంలేదు. మే నుంచి సెప్టెంబరు వరకు వానకాలం పంటల రుణాలు ఇవ్వాల్సి ఉన్న ఆగస్టు చివరి నాటికి 50శాతం రుణాలను కూడా పంపిణీ చేయలేదు. జూన్ నుంచి సెప్టెంబరులోపు వందశాతం పంట రుణాలను రైతులకు అందించాలని బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్ణయించారు. దీనికితోడు ఇటీవల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేసిన పంటలు నీట మునిగాయి. ఇప్పటి వరకు ఎన్నిమార్లు సమీక్షించినా వానకాలం పంట రుణాలు మాత్రంలక్ష్యం చేరలేదని అంటున్నారు లక్ష్యంలో 50శాతం మేరకు పంపిణీ చేశారు. ఈ నెలాఖరులో వానకాలం పంట రుణాల పంపిణీ కాలం ముగుస్తోంది. ఇంకా మూడు వారాలే గడువు ఉన్న ఇప్పటి వరకు మాత్రం ఏ బ్యాంకు కూడా లక్ష్యాలను చేరుకోలేదు. సెప్టెంబరు నెలంతా రుణాల పంపిణీ చేసిన 70శాతంలోపే పంట రుణాలు రైతులకు అందే అవకాశం ఉంది. బ్యాంకుల ద్వారా రుణాలు అందకపోవడం వల్ల రైతులు ఇతర మార్గాల్లో పంట రుణాలను తెచ్చుకుని పెట్టుబడి పెడుతున్నారు. ఇకపోతే ఆరుతడి పంటలపై ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా.. రైతులు వరికే మొగ్గు చూపుతున్నారు. వాణిజ్య పంటలు, సేంద్రియ పంటలకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీనికితోడు కోతుల భయంతో ఎక్కువమంది వరినే వేస్తున్నారు. జిల్లాలో అత్యధికంగా ఈ వానకాలంలో వరిసాగువైపు రైతులు మొగ్గుచూపారు. బోధన్ డివిజన్ పరిధిలో జూన్, జూలై నెలలో వరినాట్లు పూర్తిచేశారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆగస్టు నెలలో ఎక్కువగా ఈ పంటను వేశారు. ఆరుతడి పంటలు ముఖ్యంగా మొక్కజొన్న, సోయా ఎక్కువగా సాగుచేశారు. వర్షాలు ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువ మొత్తంలో ఇతర పంటలను సాగుచేయలేదు. వర్షాలు ఉండడం వల్ల ఈ వానకాలంలో వరిసాగు ఎక్కువగా జరిగినట్లు ఏఈవోలు నిర్వహించిన క్రాప్ బుకింగ్ సర్వేలో బయటపడింది. ఈ వానకాలంలో పసుపు సాగు కూడా 22వేల ఎకరాల్లో చేశారని అంటున్నారు. .జిల్లాలో ఈ వానాకాలంలో సాగు బాగా పెరిగిందని జిల్లా వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను శాఖ తరపున చేశామన్నారు. శ్రీరామ్‌సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండడం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. భారీ వర్షాలతో అన్ని చెరువులు జూలై నెలలోనే నిండడంతో సెప్టెంబరు మొదటి వారం వరకు ఆరుతడి పంటలతో పాటు వరిసాగును ఎక్కువమంది రైతులు చేశారు. ఆరుతడి పంటలకు అవకాశం లేకపోవడంతో రైతులు వరిసాగువైపే మొగ్గుచూపారు. ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో వరిసాగు కావడం వల్ల జిల్లా యంత్రాంగానికి సవాల్‌గానే మారనుంది. ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం పెరగడం వల్ల ధాన్యం కొనుగోలు భారీ మొత్తంలో ఏర్పాటు చేస్తే తప్ప కొనే పరిస్థితి లేదు.

# నేపాల్‌లో దారుణ ఘటన

- హోటల్‌కు నిప్పు పెట్టిన దుండగులు
- యూపికి చెందిన మహిళ మృతి



న్యూఢిల్లీ, సెప్టెంబర్12 (జనంసాక్షి) : పొరుగు దేశం నేపాల్ లో జడ్ జనరేషన్– యువత నిర్వహిస్తున్న ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఆర్మీ కంట్రోల్ లోకి తీసుకున్న తర్వాత పరిస్థితులు కాస్త చక్కబడినట్లే కనిపించినా.. అక్కడక్కడ నిరసనకారులు పేట్రేగిపోతున్నారు. నిరసనల్లో భాగంగా ఒక హోటల్ కు నిప్పు పెట్టడంతో.. భారత్ కు చెందిన మహిళ చనిపోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ కు చెందిన రాజేశ్ గోలా అనే 57 ఏళ్ల మహిళ చనిపోయింది. టూర్ కు వెళ్లిన కుటుంబం హయత్ రెజెన్సీలో ఉండగా ఆందోళన కారులు నిప్పు పెట్టారు. హోటల్ మంటల్లో చిక్కుకోవడంతో దూకి పారిపోయే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయినట్లు– ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. మంటలు పూర్తిగా వ్యాపించడంతో భయంతో ఒక్కసారిగా బిల్డింగ్ మీది నించి జంప్ చేసింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమె భర్త రాంవీర్ సింగ్ గోలా ఆమెను ఖాట్మండులోని త్రిభువన్ యూనివర్సిటీ ఆస్పత్రికి తరలించాడు. అప్పటికే ఆమె చనిపోయినట్లు– వైద్యులు ప్రకటించారు.


# విధుల్లో ఉన్న ఫారెస్ట్ అధికారులపై దాడి





మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) : జిల్లాలో తాళ్ల పేట అటవీ రేంజ్ పరిధిలో అటవీ సిబ్బందిపై ఉద్దేశపూర్వకంగానే దాడి జరిగిందని తాళ్ల పేట అటవీ రేంజ్ అధికారి వి. సుష్మ ఒక ప్రకటనలో తెలిపారు. లింగాపూర్ బీట్, తాళ్లపేట రేంజ్ లో దండేపల్లి మండలం దమ్మన్నపేట, మామిడిగూడ6 ప్రాంతాల ఆక్రమణదారులు ప్రణాళికబద్ధంగా అటవీ సిబ్బందిపై దాడి చేసి గాయపరిచారని తెలిపారు. విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (ఎఫ్ ఎస్ వో) బాలకృష్ణ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్ బిఓ) పరమేశ్వర్, బేస్ క్యాంప్ వాచర్ రాజేందర్ లపై కొడవళ్లు, గొడ్డళ్లు, కర్రలతో దాడి చేసి మిర్చి పొడిని అటవీ సిబ్బంది కళ్ళపై బలవంతంగా రుద్దారని తెలిపారు. సిబ్బందిపై దాడి చేసే సమయంలో గుంపుగా వెంబడించారని, స్పష్టంగా ముందస్తు ప్రణాళికతో హింసాత్మక చర్యకు పాల్పడి సిబ్బందికి గాయాలు చేశారని తెలిపారు. ఈ ఘటనలో నిందితులపై దండేపల్లి స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.





# పోక్సో కేసులో బాధిత మహిళలకు జిల్లా భరోసా కేంద్రం చేయూత

- భరోసా కేంద్రం పనితీరును పరిశీలించిన తెలంగాణ (టిటా) ప్రతినిధులు




సంగారెడ్డి, సెప్టెంబర్ 12( జనం సాక్షి) : పోక్సో అత్యాచార కేసులలో భాధిత మహిళలకు జిల్లా భరోసా కేంద్రం చేయూత అందిస్తుందని ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఎస్పీ సర్దార్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉమెన్ సేఫ్టీ వింగ్ అదనపు డిజిపి చారుసిన్హా ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఉమెన్ సేఫ్టీ వింగ్ ప్రత్యేక బృందం పోక్సో అత్యాచార కేసులలో భాదిత పిల్లలు, మహిళలకు వారి తల్లిదండ్రులకు చేయూతను అందించడానికి వారికి వృత్తి విద్యా కోర్సులు, అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఎస్పీ సర్దార్ సింగ్ మాట్లాడుతూ.. భాదితుల నుండి ధరఖాస్తులను స్వీకరించి, వారి విజ్ఞప్తి మేరకు స్కిల్ నైపుణ్యాభివృద్ధి ట్రైనింగ్ ఇప్పించడంతో పాటు విద్యా అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టిటా) ప్రతినిధులకు భరోసా కేంద్రం పనితీరును, భాదిత మహిళలకు అందిస్తున్న మెడికల్, లీగల్ సేవలు, తక్షణ పరిహారం వంటి వివరాలను గురించి భరోసా ప్రోగ్రామ్ మేనేజర్ రేంజి జోసెఫ్ వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టిటా) ప్రతినిధులు, ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఎస్పీ సర్దార్ సింగ్, ముత్యాలు ఇన్స్పెక్టర్, భరోసా ప్రోగ్రామ్ మేనేజర్ రేంజి జోసెఫ్, భరోసా కో–ఆర్డినేటర్ దేవలక్ష్మి సిబ్బంది భాదిత మహిళల కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370